27-4Pg1exHMNWJQERP.qxd:27-4Pg1exHMNWJQERP.qxd 1/1/02 7:30 AM Page 1

ఆదివారం వార్త
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
27-4-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 85 పేజీలు: 16 వెల: 8.00

ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే: పాక్ ప్రధాని షరీఫ్
మానస సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ! 5లో



నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి: డిజిపి హరీష్‌కుమార్ గుప్తా 2లో
ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల
పంచాయితీలకు 70%,మండల పరిషత్తులకు 20% జడ్పీలకు 10% శాతం కేటాయింపు

# పి4తోనే పేదరిక నిర్మూలన



శనివారం బుడగట్లపాలెంలో జరిగిన మత్స్యకారుల సేవ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## త్వరలో ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తాం

### ముఖ్యమంత్రి చంద్రబాబు

**శ్రీకాకుళం ,ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రభుత్వ పాలసీలతో ఆర్థికంగా పైకొచ్చిన వారు సమాజంలోని పేదలకు చేయూతనిచ్చి అన్ని విధాలా వారిని అభివృద్ధి చేసేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. జిల్లాలోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ఆయన శనివారం లాంఛ నంగా ప్రారంభించారు. అనంతరం ప్రజావేదిక సభలో జీరో పావర్టీపీ4 కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే కాకుండా మార్గదర్శుల ద్వారా సాయం అందించి అన్ని విధాలా పైకి తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మార్గదర్శులు దత్తత తీసుకున్న కుటుంబాలకు ఏం చేస్తున్నాయో కూడా సమీక్ష చేస్తామని ఆయన పేర్కొన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నది తన లక్ష్యమని స్పష్టం చేశారు. అన్ని విధాలా ఆర్థికంగా పైకొచ్చిన వారు పేద కుటుంబాలను ఆదుకుంటే సమాజంలో అసమానతలు ఉండవని ఆయన వ్యాఖ్యానించారు. ఇబ్బందులు తెలుసుకుందామనే నేరుగా మీ దగ్గరకి వచ్చా, కార్యక్రమంలో భాగంగా సీ ఎం చంద్రబాబు బుడగట్లపాలెం మత్స్యకారులతో ముఖాముఖి అయ్యారు. మొదట పోలేష్, రామలక్ష్మి దంపతులతో మాట్లాడారు. పోలేష్ మాట్లాడుతూ గ్రామంలో 600 కుటుంబాలు వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, సముద్రంలో అలల ఉధృతి సమయంలో బోట్లు తిరగబడి ప్రమాదాలకు గురవుతున్నామని సీఎంకు వివరించారు. ఫిషింగ్ హార్బర్‌ఏర్పాటు చేస్తే వేటకు సులభం అవ్వడంతో పాటు ప్రమాదాలు కూడా

>>2

# రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 6 పోర్టులను సమీపంలోని జాతీయ రహదారుల(ఎన్‌హెచ్‌'తో అనుసంధానించే రోడ్లను విస్తరించి, అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఎన్‌హెచ్‌ల నుండి ఆయా పోర్టులకు చేరేందుకు ప్రస్తుతమున్న ఆర్ అండ్ బీ రాష్ట్ర రహదారులు(ఎన్‌హెచ్‌లు)విస్తరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. కళింగపట్నం, భావనపాడు, గంగవరం, రవ్వ, నిజాం పట్నం, రామాయపట్నం పోర్టులకు అనుసంధానం చేసే 15 రోడ్లను ఎంపిక చేసింది. వీటిలో కొన్ని 3.75 మీటర్లు,మరికొన్ని 5.5 మీటర్ల వెడల్పుతో ఒకే వరుసలో ఉండగా, ఇంకొన్ని 7 మీటర్ల వెడల్పుతో రెండు వరుసలతో ఉన్నాయి. ఇలాంటి 344.34 కి.మీల మార్గాలను 10 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నారు. ఇందుకు రూ.1096.18 కోట్లు వ్యయం అవుతుందని ఆర్ అండ్ బీ ఇంజనీర్లు అంచనా వేశారు.శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా పరిధిలోని భావనపాడు, కళింగపట్నం, పోర్టులను కోల్‌కత్తా-చెన్నై జాతీయ రహదారి-16కు అనుసంధానించే 6రోడ్ల విస్తరణకు ప్రతిపాదించారు. ఇందులో కళింగ పట్నం-శ్రీకాకుళం-పార్వతీపురం రోడ్డు, గార-చింతాడ రోడ్డు,కళింగపట్నం-పర్లాకిమిడి రోడ్డు, దోల-పోలాకి-నౌపాడరోడ్డు,కోటబొమ్మాళి-సంత బొమ్మాళి రోడ్డు, నౌపడ-వెంకటాపురం రోడ్లు కలిపి మొత్తం118.60 కి.మీలు ఉన్నాయి.

>>2

# రోడ్లపైకి 2వేల విద్యుత్ బస్సులు

## పదినెలల్లోనే వ్యవస్థలను గాడిలో పెట్టిన ప్రభుత్వం

### రాష్ట్ర రవాణా, క్రీడల మంత్రి రాంప్రసాద్ రెడ్డి



క్రీడా వికాస కేంద్రంను ప్రారంభించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్యే స్వామి తదితరులు

**మడకశిర టౌన్ ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్డు మరియు రవాణా, క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లాలో పర్యటన భాగంగా మడకశిర నియోజకవర్గం నందు పలుఅభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు పత్రిక సమావేశంలో మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ:గత ప్రభుత్వంలో సంక్షేమాన్ని కూడా ప్రజలకు అందించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది కూటమి ప్రభుత్వంలో ఆర్టీసీని గాడిలో పెట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నాం గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఏ విధమైన అభివృద్ధి జరగలేదు సంక్షేమమని చెప్పి సంక్షేమం కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలలలోనే అన్ని ప్రభుత్వ శాఖలను గాడిలో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది. నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమే టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా 16500 వేల డీఎస్సీ పోస్టుల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జరిగింది , ఇటీవల పోలీస్ శాఖలో వివిధ పోస్టులు భర్తీ చేయడం జరిగింది, మే నెలరెండవ తారీఖున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నాం కర్నూలులో 2000కోట్లతో కడప ఎస్సి జెడ్ 2000కోట్లతో పనులు చేపడుతున్నాం గోదావరి జలాలతో రాయలసీమ జిల్లాల ను సస్యశ్యామలం చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాడని తెలిపారు. రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఇందులో భాగంగానే మడకశిర లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది రాబోయే నాలుగు సంవత్సరాలలో లోపల నా శాఖపరంగా మడకశిరలో అన్ని అభివృద్ధి పనులు చేపడతాం. అంతకు మునుపు స్థానిక ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:జిల్లాలోనే వెనుకబడిన ప్రాంతమైన మడకశిరనియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.15వేల కోట్లతో అతి పెద్ద సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యేతెలిపారు కూటమి ప్రభుత్వం మడకశిరలో నవ యుగ కంపెనీకి అతి పెద్ద సోలార్ పార్కుకు తొలి విడతగా రూ.7500 కోట్లతో జీవో విడుదల చేసిందన్నారు. అనంతరం మంత్రివర్యులు క్రీడా సముదాయాన్ని పరిశీలించారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బాల్ బ్యాడ్మింటన్ హాలును, టేబుల్ టెన్నిస్ ను. క్యారం బోర్డును మంత్రివర్యులు పరిశీలించారు. అనంతరం కదిరి అనంతపురం వయా ముదిగుబ్బ, బత్తలపల్లి బస్సు సర్వీసులను, కదిరి రాయచోటి వయ గాండ్లపెంట, ఎన్ పి కుంట బస్సు సర్వీసులను మంత్రివర్యులు ప్రారంభించారు, అనంతరం అంబేద్కర్ సర్కిల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, బాబు జగ్జీవన్ రామ్ నూతన విగ్రహాల స్థాపనకు భూమి పూజ కార్యక్రమాల్లో మంత్రివర్యులు పాల్గొన్నారు అనంతరం మడకశిర ఆర్టీసీ డిపో నందు మంత్రివర్యులు చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

**గుంటూరు విద్య,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షకు అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు.మొత్తం 1,56,964మంది విద్యార్థులు ఫీజు చెల్లించి నమోదు అయ్యారు.వీరిలో బాలురు 94,282,బాలికలు 62,682మంది ఉన్నారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు రాష్ట్ర వ్యాప్తంగా 69సమన్వయ కేంద్రాల ఆధ్వర్యంలో 430పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉర్దూ మాధ్యమంలో హాజరయ్యే 55మంది విద్యార్థుల కోసం నంద్యాల గుంటూరు ప్రాంతాల్లో ప్రత్యేక పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దాదాపు 3,000 మంది విద్యార్థులు అప్లికేషన్ చేసుకున్నప్పటికీ, ఫీజుచెల్లించలేదు, వీరికోసం

>>2



శ్రీనివాస రెడ్డి బావమరిది పరమేశ్వర రెడ్డి ఇంటికి విచారణకు వెళ్తున్న సిట్ బృందం

# సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

## పరమేశ్వర్ రెడ్డిని విచారించిన బృందం, రంగన్న భార్యకు నోటీసులు

**పులివెందుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకా నంద రెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారు ఒక్కొక్కరుగా అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై విచారణ చేపట్టడానికి సిట్ రంగంలోకి దిగింది. వివేకా హత్య కేసులో మొత్తం ఆరుగురు సాక్షులు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఇటీవల కీలక సాక్షి అయిన రంగన్న మృతితో ఈ కేసును కూటమి

>>2

# గిన్నిస్‌బుక్‌లోకి కీబోర్డు కళాకారులు



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కీబోర్డుపై స్వరాలు పలికించి అరుదైన గిన్నీస్‌బుక్ రికార్డు సాధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని కాకాని నగర్‌కు చెందిన మాలపాటి విజయ్‌వర్ధన్ సతీమణి కూరపాటి స్రవంతి, వారి పిల్లలు మెస్సీ ఆగస్త్య, మేధా అజాలియా ఈరికార్డు నెలకొల్పారు. సంగీతంపైగల ఆసక్తి వీరిలో ఉన్నట్లు గ్రహించిన విజయ్‌వర్ధన్ హాలెల్ మ్యూజిక్ స్కూలు నిర్వహించే సంగీత శిక్షణల్లో చేర్చారు. అగస్టిన్ దండింగి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈశిక్షణ ద్వారా స్వరాలు, కీబోర్డు వాయిద్యంపై వీరు నైపుణ్యం సాధించారు. డిసెంబర్ 1న (2024)నిర్వహించిన ప్రపం చస్థాయి సంగీత కార్యక్రమంలో 18 దేశాల నుండి మొత్తం 1,090 మంది ఆన్‌లైన్ ద్వారా ఒకే టైమ్‌లో కీబోర్డుపై సరళిస్వరాలు వాయించగా 1,046 మంది అర్హత సాధించారు. గిన్నీస్‌బుక్ అధికారులు దీన్ని గిన్నీస్ వరల్డ్ రికార్డుగా గుర్తించారు. ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు సత్కారం, సర్టిఫికెట్ల బహూకరణ నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం స్థానిక ఎంఎల్‌ఏ, శ్రీరాం రాజగోపాల్-శ్రీదేవి దంపతులు విజేతలను అభినందించి సన్మానించారు.



# మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

**విజయవాడ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీకి అనుబంధ విభాగమైన ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్లు అప్పు తీసుకున్న వైకాపా మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతులు తిరిగి చెల్లించకపోవడంతో వారి ఆస్తుల వేలం దిశగా అడుగులు పడుతున్నాయి. కొంతకాలం పాటు కిస్తీలు సక్రమంగా చెల్లించినప్పటికీ ఐదేళ్ల నుంచి ముఖం చాటేశారు. సంస్థ బెంగళూరు బ్రాంచి ప్రతినిధులు పలుసార్లు నోటీసులు పంపడంతో పాటు సంప్రదింపులు జరిపినప్పటికీ నిష్ఫలమే అయింది. బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠలు 2018లో 15ఏళ్ల కాలవ్యవధిలో తిరిగి చెల్లించేలా రూ.310 కోట్ల రుణం తీసుకున్నారు. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుటెక్ సర్వీసెస్

>>2



# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుడు సజ్జల శ్రీధర్‌రెడ్డిని సిట్ అధికారులు విజయవాడకు తీసుకువచ్చారు. నేడు ఆయన్ను ఏసిబీ కోర్టులో హాజరుపర్చనున్నారు. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితునిగా ఉన్నాడు. కేసులో ఎ-6గా ఉన్న ఆయన్ను సిట్ అధికారులు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్ట్ చేశారు. శనివారం విజయవాడకు తీసుకువచ్చారు. వైఎస్ జగన్ ప్రభుత్వం హయాం నాటి రూ.వేలకోట్ల విలువైన మద్యం కుంభకోణం కేసులో ఏ6గా ఉన్న ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో శుక్రవారం సాయంత్రం ఆయన్ను అదుపులోకి తీసుకుంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారం చేపట్టాక నూతన మద్యం

>>2

చార్ ధామ్ యాత్ర శ్రీ హేమకుండ్ సాహిబ్ యాత్ర
Uttarakhand Simply Heaven!
రిజిస్ట్రేషన్ ఇప్పుడు తెరవబడింది!
ఉత్తరాఖండ్ ప్రభుత్వం సుగం, సుఖమైన మరియు సురక్షితమైన తీర్థయాత్ర అనుభవాన్ని నిర్ధారించడానికి కట్టుబడి ఉంది.
ముఖ్యమైన సూచనలు
ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
రిజిస్ట్రేషన్ జరిగిన తేదీన మాత్రమే దర్శనం.
registrationandtouristcare.uk.gov.inలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంది
ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మిస్ అయ్యిందా...?
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ ఇక్కడ అందుబాటులో ఉంది:
రిషికేశ్ | హరిద్వార్ | వికాస్‌నగర్ (హెర్బర్ట్‌పూర్, నయాగావ్) 28 ఏప్రిల్, 2025 నుండి.
ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ 48 గంటలు అందుబాటులో ఉంటుంది. ధామ్ వద్ద దర్శనానికి ముందు.
25 లేదా అంతకంటే ఎక్కువ మంది గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం...
1364కి కాల్ చేయండి మీ హోటల్ లేదా ఆశ్రమంలో మీ ఆన్-ది-స్పాట్ రిజిస్ట్రేషన్‌ను సులభతరం చేయడానికి మా బృందం వస్తుంది.
యాత్రికుల భద్రత / భద్రతను పరిగణనలోకి తీసుకుని ధామ్ వద్ద ఉన్న యాత్రికుల సంఖ్య ఆధారంగా ఆన్-స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడుతుంది.
uttarakhandtourism.gov.in /UttarakhandTourismOfficialPage /uttarakhand_tourismofficial /UTDBofficial Uttarakhand Tourism
ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ బోర్డ్
పం. దీనదయాళ్ ఉపాధ్యాయ్ యాత్రాన్ భవన్, ఓఎన్‌జిసి హెలిప్యాడ్ దగ్గర, గర్హి కాంట్., డెహ్రాడూన్

27-4pg2exHMNWJQE.qxd:27-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1





శనివారం మత్స్యకారుల మహిళలతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## పి4తో పేదరిక నిర్మూలన

>> తగ్గుతాయని సీఎంకు వివరించారు. గత ప్రభుత్వంలో వలలు, మోటార్లు వంటివేమీ మత్స్యకారులకు అందించలేదని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ మీ సమస్యలు నేరుగా వినేందుకు బుడగట్లపాలెం వచ్చానని, ఏం చేస్తే మీ జీవితాలు బాగుపడతాయో అడిగి తెలుసుకోవడానికే వచ్చానన్నారు. మత్స్యకారుల సేవ పథకంలో భాగంగా రూ.20 వేలు ఆర్థికసాయంగా వేట నిషేధ సమయంలో ఇస్తున్నామని, మీ పిల్లల్ని చదివించుకోవడానికి ఇబ్బంది లేకుండా వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద రూ.15 వేల చొప్పున ప్రతి చదువుకునే బిడ్డకు ఇస్తామన్నారు. త్వరలోనే ఫిషింగ్ హార్బర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి, ఇతర వసతులు కల్పిస్తాం : సీఎం అనంతరం మరో మత్స్యకార బృందం వద్దకు వెళ్లిన సీఎం చంద్రబాబు కారి రాంబాబు, సీతోగ్య, ఎర్రయ్యతో మాట్లాడారు. ఐస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఇతర అవకాశాలు కల్పిస్తే ఎంతమేర ఆదాయం పెరుగుతుందని ఆయన వారిని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చేదాని కంటే అదనంగా 50 శాతం వస్తుందని మత్స్యకారులు బదులిచ్చారు. మత్స్యకారులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని, అందుకే మీకోసం ప్రత్యేకంగా పథకాలు ప్రవేశపెడుతున్నామని సీఎం అన్నారు. అనంతరం ఎండుచేపల వ్యాపారులు లక్ష్మమ్మ, సీతమ్మ, పైడమ్మ వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఏమ్మా బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు.

## రూ.1096 కోట్లతో ఓడరేవులకు లింక్ రోడ్లు

>> విశాఖపట్నంలోని గంగవరం పోర్టును ఎన్‌హెచ్-16తో కనెక్ట్ చేసే 3 రోడ్లను గుర్తించారు. ఎలమంచిలి-గాజువాక రోడ్డు, అనకాపల్లి-పూడిమడక రోడ్డు, పరవాడ-అసకపల్లి రోడ్లను మొత్తం 56.55 కి.మీలు విస్తరిస్తారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రవ్వ పోర్టు నుండి కత్తిపూడి-ఒంగోలు ఎన్‌హెచ్-216కు అనుసంధానం చేసే 3 రోడ్లను ఎంపిక చేశారు. అమలాపురం-చల్లపల్లి రోడ్డు, కాట్రేనికోన-చల్లపల్లి రోడ్డు, అనంతవరం-ఒల్లంకూరు రోడ్లను 42.24 కి.మీల మేర అభివృద్ధి చేయనున్నారు. బాపట్ల జిల్లాలోని నిజాంపట్నం పోర్టుకు వెళ్ళే గుంటూరు-చీరాల రోడ్డు, రేపల్లె-నిజాంపట్నం రోడ్డు, మాచవరం-అలూ ్లరి-నిజాంపట్నం రోడ్లలో 98.90 కి.మీలు విస్తరించనున్నారు. ప్రకాశం జిల్లాలోని రామాయపట్నం పోర్టుకు కనెక్ట్ చేసే కందుకూరు-గుడ్లూరు-తెట్టు రోడ్డును 27.95 కి.మీల మేర 10 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయనున్నారు.

## సాక్షుల మృతిపై రంగంలోకి సిట్

>> ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. వరుసగా సాక్షులు మృతి చెందడం అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇటీవల చనిపోయిన రంగన్న కేసును పోలీసులు తిరగదోడుతున్నారు. రంగన్నకు ముందు వరుసగా సాక్షులైన కె . శ్రీనివాసరెడ్డి 2019 సెప్టెంబర్ మూడవ తేదీన, వైయస్ జగన్ వాహన డ్రైవర్ నారాయణ యాదవ్ 2019 డిసెంబర్ ఆరవ తేదీన, డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఓ ఎస్ భారతి తండ్రి 2020 అక్టోబర్ మూడో తేదీన, గంగాధర్ రెడ్డి 2022 జూన్ నెల, డాక్టర్ అభిషేక రెడ్డి 2025 జనవరి 10వ తేదీన ఐదుగురు సాక్షులు మరణించారు. దీంతో గత కొంతకాలంగా పులివెందులలో సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో సిట్ బృందం విచారణను వేగవంతం చేసింది. పట్టణంలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి బావ మరిది కసునూరు పరమేశ్వర్ రెడ్డి ఇంటికి శనివారం సిట్ బృందము వెళ్లి ప్రత్యేక వాహనంలో విచారణ కోసం లింగాల పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లారు. అక్కడ సుదీర్ఘంగా విచారించి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అలాగే ఈ కేసులో మరో కీలక సాక్షి మృతుడు రంగన్న భార్య సుశీలమ్మను విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీసు ఇచ్చారు. వివేకా కేసులో సాక్షులుగా ఉన్న వారి మృతి వెనక మిస్టరీ ఏంటి అన్న దానిపై సిట్ అధికారులు ఫోకస్ పెట్టినట్టు తెలుస్తుంది. రంగన్న పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా ఈ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకోనునట్లు తెలియ వస్తోంది.

## పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

>> కన్వీనర్ ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ కేంద్రాల్లో ఫీజు చెల్ల్లించి హాల్ టిక్కెట్ పొందే సదుపాయం కల్పించారు. ఈ అవకాశం కేవలం ఫీజు చెల్లించలేకపోయిన విద్యార్థులకే. కొత్తగా అప్లికేషన్ చేసుకునే అవకాశం లేదు. ఆయా విద్యార్థులు 30వ తేదిన సమీప పరీక్షాల కేంద్రంలో ఫోటో ఆధార్‌కార్డు, ఫీజు సాధారణ విద్యార్థులకు రూ.400లు, ఎస్సీఎస్టీ విద్యార్థులకు రూ.100చెల్లించి హాల్ టిక్కెట్ పొందవచ్చు. స్టడీ మెటీరియల్ అండ్ హెల్ప్‌లైన్ వివరాలు పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాలు), మాదిర ప్రశ్నాపత్రాలు, హెల్ప్‌లైన్ కేంద్రాల వివరాలు ఇవీ అన్నీ www.polycetap.nic.in వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు వెల్లడించారు. విద్యార్థులు తమ హాల్ టిక్కెట్లను సకాలంలో పొందుతూ పరీక్షా ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# రూ.1000కోట్ల భూకుంభకోణంపై
# ఇడి సోదాలు

**న్యూఢిల్లీ:** గోవాలో భారీ భూ కుంభకోణం బయటపడింది. సుమారు వెయ్యి కోట్ల విలువైన ల్యాండ్ స్కామ్‌ను గుర్తించారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండురోజులపాటుపలు ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. గురు, శుక్రవారాల్లో తనిఖీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా సోదాలు చేపట్టారు. రోహన్ హర్‌మాల్కర్ ఈ భూ కుంభకోణంలో కీలక సూత్రధారి అని తేలింది. వెయ్యి కోట్ల మేర విలువైన ప్రాపర్టీ డాక్యుమెంట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రోహన్ హర్‌మాల్కర్ 2022 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేవారు. బీజేపీ టికెట్ నిరాకరించడంతో అతను ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచాడు. భూ కుంభకోణం వెనుక అతనే మాస్టర్‌మైండ్ అన్న ఆరోపణలు వస్తున్నాయి. నిజమైన హక్కుదారులకు చెందిన భూమిని అక్రమ రీతిలో, ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రెవన్యూ రికార్డులను కూడా తారుమారు చేసినట్లు రోహన్‌పై కేసు బుక్కైంది. వ్యక్తిగత, ఫ్యామిలీ ఎస్టేట్‌లకు చెందిన భూముల్ని.. అక్రమ రీతిలో అమ్మేసి.. తీవ్రమైన ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నారు. అక్రమ భూ మార్పిడి కేసులను పరిష్కరించేందుకు గోవా సర్కారు 2022 జూన్ 15వ తేదీన సిట్‌ను ఏర్పాటు చేసింది. ఫోర్జరీ డాక్యుమెంట్లతో భూమి ఆక్రమణకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు 100కుపైగా ఉన్న ప్రాపర్టీలకు చెందిన 44 ఎఫ్ఐఆర్‌లను సిట్ విచారించింది. పురావాస్తు శాఖకు చెందిన అధికారుల్ని ఈ కేసులో అరెస్టు చేసింది. ల్యాండ్ గ్రాబింగ్ కేసుల్ని విచారించేందుకు బాంబే హైకోర్టు మాజీ జస్టిస్ వీకే జాదవ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# జమ్ముకాశ్మీర్‌లో ఐదుగురు
# ఉగ్రవాదుల ఇళ్లు కూల్చివేత

### ముష్కరుల ఏరివేతలో భాగంగా భద్రతా దళాలు గాలింపు ముమ్మరం

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రమూకల దాడి తర్వాత ముష్కరుల ఏరివేతకు భద్రతా దళాలు గాలింపుచేపట్టాయి. లష్కరే తోయిబా ఉగ్రముఠాతో సంబంధం ఉన్న ఉగ్రవాదులు అనుమానితులకోసం తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈక్రమంలోనే వారి ఇళ్లను వెతికి వాటిని ధ్వంసంచేస్తున్నాయి. జమ్ముకాష్మీర్ వ్యాప్తంగా శుక్రవారం రాత్రి ఐదుగురు ఉగ్రవాదుల నివాసాలను పేల్చేసాయి. షోపియాన్‌లోని చోటిపోరా గ్రామంలో లష్కరే తోయిబా కమాండర్ షాహిద్ అహ్మదక్ష నివాసాన్ని భద్రతా బలగాలు పేల్చేసాయి. మూడునాలుగేళ్లుగా ఉగ్రసంబంధిత కార్యకలాపాల్లో చురుగ్గా ఉన్నాడని అధికారుల వాదన. కుల్గాంలోని మతాలం ప్రాంతంలో మరో చురుకుగా ఉన్న టెర్రిస్ట్ జాహిద్ అహ్మద్ నివాసాన్ని ధ్వంసంచేసారు. ఇదే జిల్లాలో లష్కరేకు చెందిన మరో ఉగ్రవాది ఇషాన్ అహ్మద్‌షేక్ నివాసం కూడా పేల్చేసారు. 2023 జూన్‌నుంచి ఇతడు దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో ఉన్నాడు. కుల్గాంలోని ముర్రాన్‌ప్రాంతంలో ఉగ్రవాది అహసన్ ఉల్ హక్ ఇంటిని బాంబులతో కూల్చారు. అహసన్ 2018లో పాకిస్థాన్ వెళ్లి ఉగ్రశిక్షనను తీసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత కాశ్మీర్‌లోయలోకి తిరిగొచ్చి ఉగ్రకార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు నిఘా ఏజెన్సీలు తెలిపాయి. పుల్వామాలోని కాచిపోరా ప్రాంతంలో హారిస్ అహ్మద్ అనే ఉగ్రవాదిఇంటిని బాంబులతో కూల్చేసారు. 2023నుంచి లష్కరే తరపున చురుకుగా పనిచేస్తున్నట్లు అధికారులు అంచనా. ఈ ఐదుగురిపైనా ఇప్పటికే పలు కేసులునమోదయ్యాయి. పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరుల్లో ఆదిల్‌హుస్సేన్ థోకర్ మరో ఉగ్రవాది ఆసిఫ్ షేక్ ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వేరువేరు పలేడు ఘటనల్లో ఇవి ధ్వంసం అయ్యాయి. వారి ఇళ్లల్లో అప్పటికే బాంబులు అమర్చి ఉన్నాయని భద్రతా బలగాలను ట్రాప్‌చేయడంకోసమే వాటిని యాక్టివేట్‌చేసారని పోలీసుల అనుమానం. అలాగే కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో కలిసి పనిచేస్తున్న ఇద్దరు అనుచరులను భద్రతా దళాలు శనివారం అరెస్టుచేసాయి. ఖైమోహ్‌ప్రాంతంలో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలను భద్రతా సిబ్బంది వెల్లడించలేదు.

## భారత్‌కు వార్నింగ్ ఇస్తున్న బిలావల్ భుట్టో

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ చైర్మన్ బిలావల్ భుట్టోజర్దారీ ఇండియాకు వార్నింగ్ ఇచ్చారు. పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందాన్ని భారత సర్కారు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని బిలావల్ ప్రస్తావించారు. సింధూ నదీ వ్యవహారంలో భారత ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయానికి గట్టిగా బదులిస్తామని బిలావల్ తెలిపారు. భారత్ తన నిర్ణయాన్ని ఏకపక్షంగా తీసుకున్నట్లు ఆయన ఖండించారు. సింధూ జలాలు మావే అని, అవి ఎప్పటికీ మా నీళ్లే అని, ఆ నదిలో మా నీళ్లు అయినా పారాలి లేక మీ రక్తమైనా పారాలని అని బిలావల్ తన వార్నింగ్‌లో పేర్కొన్నారు. సింధూ నదిపై కొత్తగా కెనాల్స్ నిర్మించే అంశం గురించి ఇటీవల పాకిస్థాన్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. పరస్పర అంగీకారం లేకుండా కెనాల్స్ నిర్మించరాదు అన్న



అభిప్రాయాన్ని అక్కడ స్థానికి ప్రభుత్వాలు నిర్ణయిం చాయి. ఈ నేపథ్యంలో సుకుర్‌లో జరిగిన బహిరంగ సభలో బిలావల్ భుట్టో ప్రసంగించారు. ఈ అంశంలో పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్ నవాజ్ పార్టీల మధ్య అగ్రిమెంట్ కుదిరినట్లు పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల ఆమోదం లేకుండా సింధూ నదిపై కొత్తగా కాలువలు నిర్మించరాదు అని పాక్ ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. సింధూ నదిపై మరోసారి దాడి జరుగుతోందని బిలావల్ ఆరోపించారు. ఈసారి భారత్ ఆ ప్రయత్నానికి ఒడి గట్టిందన్నారు. పెహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి అంశంలో పాకిస్థాన్‌ను తప్పుగా ఆరోపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ దేశం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మోదీ తన వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు పాకిస్థాన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు బిలావల్ పేర్కొన్నారు. దానిలో భాగంగానే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేశారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో నదిని రక్షించుకునేందుకు, ఇండియాపై పోరాటం కొనసాగుతుందన్నారు. ఇండియా తన ఏకపక్ష నిర్ణయాన్ని ఉపసంహారించుకునే వరకు తమ పోరాటం ఆగదన్నారు.



వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్‌ఫ్రాన్సిస్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

# పోప్‌ఫ్రాన్సిస్‌కు అశ్రునివాళి

### వాటికన్ వెలుపల బాసిలికాలో అంత్యక్రియలు

**వాటికన్ సిటీ, ఏప్రిల్ 16:** రోమన్ క్యాథలిక్ మతగురువు, వాటికన్‌సిటీ ప్రధాన క్రైస్తవ ప్రచారకుడు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేలాది మంది అశ్రునయనాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమానికి సుమారు 2.5 లక్షల మందికి పైగా విశ్వాసులు, ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతలు, ప్రముఖులు హాజరై దివంగత పోప్‌కు తుది వీడ్కోలు పలికారు. భారత ప్రభుత్వం తరఫున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం ఈ అంత్యక్రియలకు హాజరైంది. సెయింట్ పీటర్స్ బాసిలికా ప్రాంగణంలో జరిగిన ఈ ప్రత్యేక ప్రార్థనలకు కార్డినల్ జియోవన్నీ బటిస్టా రే నేతృత్వం వహించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది కార్డినల్స్, ఆర్చ్‌బిషప్‌లు, బిషప్‌లు, మత గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్డినల్ రే మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ ప్రజల మనిషి అని, అందరి పట్ల విశాల హృదయంతో వ్యవహరించారని కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ చివరి క్షణం వరకు తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించారని గుర్తు చేసుకున్నారు. “గత ఈస్టర్ ఆదివారం నాడు కూడా తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పటికీ, సెయింట్ పీటర్స్ బేసిలికా బాల్కనీ నుంచి ఆయన మనందరినీ ఆశీర్వదించిన దృశ్యం మన మదిలో చిరకాలం నిలిచిపోతుంది“ అని కార్డినల్ రే పేర్కొన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల జరుగుతున్న నష్టాన్ని చూసి పోప్ తీవ్రంగా కలత చెందారని, శాంతి స్థాపన కోసం, చర్చల ద్వారా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పిలుపునిచ్చారని ఆయన వివరించారు. అంత్యక్రియల ప్రార్థనల అనంతరం, పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ప్రత్యేక వాహనంలో రోమ్‌లోని బేసిలికా డి శాంటా మారియా మగ్గియోరేకు తరలించారు. పోప్ ఫ్రాన్సిస్ తన వీలునామాలో పేర్కొన్న ప్రకారం, వాటికన్ గోడల వెలుపల ఈ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేశారు. శతాబ్ద కాలంలో వాటికన్ వెలుపల ఖననం చేయబడిన తొలి పోప్... పోప్ ఫ్రాన్సిస్ కావడం గమనార్హం. కార్డినల్ కెవిన్ ఫారెల్ ఆధ్వర్యంలో ఖనన ప్రక్రియ పూర్తయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా శాసనసభ డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా తదితరులు భారత ప్రతినిధి బృందంలో ఉన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులు డి సిల్వా, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, బ్రిటన్ యువరాజు విలియం, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సహా పలువురు ప్రపంచ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా రోమ్ నగరం అంతటా 2000 మందికి పైగా పోలీసులను మోహరించారు.



పోప్ ఫ్రాన్సిస్ పార్థివ్ దేహం వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6వ వరకు రిమాండ్

>> విధానం ముసుగులో నెలనెలా రూ.50 నుంచి రూ.60 కోట్ల రూపాయల మేర ముడుపులు కొల్లగొట్టేందుకు జగన్ ముఠా నిర్వహించిన ప్రతిసమావేశంలో వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

**శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్ర:** నంద్యాలలో ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌కు చెందిన డిస్టిలరీలో ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి పెద్ద ఎత్తున జే బ్రాండ్ల ఉత్పత్తి చేయించారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్నన్నాళ్లు వాటికే అత్యధికంగా మద్యం సరఫరా ఆర్డర్లు కట్టబెట్టారు. మద్యం సరఫరా ఆర్డర్లను అడ్డుపెట్టుకుని ముడుపులు వసూలు చేయొచ్చనే ఆలోచన అందించటంలోనూ శ్రీధర్‌రెడ్డిదే ప్రధాన పాత్రగా సిట్ ఇప్పటికే గుర్తించింది. ముడుపుల 20 శాతానికి పెంచారు. మద్యం కుంభకోణం కుట్రదారులంతా కలిసి ముడుపుల వసూళ్ల ప్రణాళిక సిద్ధం చేశాక సజ్జల శ్రీధర్‌రెడ్డే హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో కంపెనీలు, డిస్టిలరీల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముడుపులు చెల్లించే కంపెనీలకే మద్యం సరఫరా ఆర్డర్లు ఇస్తామని కాదంటే తీవ్రంగా నష్టపోతారని బెదిరించారు. కొన్ని డిస్టిలరీల ప్రతినిధులు మూలధరపై 12 శాతం ముడుపులు చెల్లించేందుకు అంగీకరించారు. తర్వాత కొద్ది రోజులకే ముడుపుల మొత్తాన్ని 20 శాతానికి పెంచేశారు. 2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలా నెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు ఎలా కొల్లగొట్టవచ్చనే దానిపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలన్నింటిలోనూ వైకాంగ్రెసస్‌పార్టీ ఎంపీ మిథున్‌రెడ్డి, అప్పట్లో ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, నాటి ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బడీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. సజ్జల శ్రీధర్‌రెడ్డికి చెందిన ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్, సన్‌హాక్ ల్యాబ్స్, డీకార్ట్ లాజిస్టిక్స్ మధ్య రూ.60 కోట్ల రూపాయల మేర డబ్బు రూటింగ్ జరిగింది. డీకార్ట్ లాజిస్టిక్స్ నుంచి ఎంపీ మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాలోకి రూ.5 కోట్ల రూపాయలు జమవగా ఈ అనుమానాస్పద లావాదేవీల్లో శ్రీధర్‌రెడ్డి ప్రమేయముందని సిట్ గుర్తించింది. ఆయన్ని విజయవాడకు తీసుకుని వచ్చిన ఏసీబీ ఆయనను విచారించి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపింది. ఈ కేసులో ప్రధాన కుట్రదారుల్లో శ్రీధర్‌రెడ్డిని ఆరో నిందితుడిగా చేర్చిన సిట్ చేర్చింది.. వచ్చే నెల 6 వరకు కోర్టు రిమాండ్ విధించింది. సజ్జల శ్రీధర్ రెడ్డితో కలిపి లిక్కర్ కేసులో ఇప్పటివరకు అరెస్టుల సంఖ్య మూడుకు చేరింది.

## నేటి సాయంత్రంలోపు పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లిపోవాలి:డిజిపి

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉన్న పాకిస్థాన్ పౌరులు ఈ నెల 27 లోపు, వైద్యసేవల నిమిత్తం మెడికల్ వీసా మీద వచ్చిన వారు 29వ తేదీలోపు దేశం విడిచి వెళ్ళిపోవాలని డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రంలో అక్రమంగా ఉండే పాకిస్థాన్ జాతీయులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించారు. రాష్ట్రంలో వారెక్కడెక్కడఉన్నారో గుర్తించి పాకిస్థాన్‌కు పంపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఆర్థిక సంఘ నిధులు రూ.1,121.20 కోట్లు విడుదల

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఏపీకి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని గ్రామీణ సంస్థల కోసం 15వ ఆర్థిక సంఘం గ్రాంట్స్ విడుదల చేసింది. ఈ గ్రాంట్స్ క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.1,121.20 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇందులో పంచాయితీలకు 70%, మండల పరిషత్తులకు 20%, జిల్లా పరిషత్తులకు 10%కేటాయించింది. 2024-25సంవత్సరానికి రెండోవిడతగా కేంద్రంనుండి నిధులు విడుదల య్యాయి. జనాభాఆధారంగా గ్రామీణ స్థానికసంస్థల బ్యాంకుఖాతాల్లో పంచాయితీరాజ్ శాఖ జమచేయనుంది.

## మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం

>> కార్యకలాపాలకు రుణాన్ని వినియోగించారు. రుణంపై సుమారు రూ.40 కోట్ల వరకు చెల్లించారు. అసలు, వడ్డీ కలిపి ఇంకా రూ.340 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంది. వడ్డీ భారం ఎక్కువగా ఉన్నందున కొన్ని ఆస్తులు విక్రయించి రుణం రీషెడ్యూలు చేయాలని వారు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రతిపాదన ఉందని హెచ్ఎఫ్ఎల్ ప్రతినిధులు అంగీకరించలేదు. రుణం తీసుకున్న మొత్తానికి నెలసరి వాయిదా రూ.3.40 కోట్ల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తం భారంగా మారినందున తొలుత తక్కువ మొత్తం తీసుకుని చెల్లింపు మొత్తాన్ని క్రమేణా పెంచాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదననూ హెచ్ఎఫ్ఎల్ తిరస్కరించింది. రుణాలు చెల్లించడం ఆపేసినందున హెచ్ఎఫ్ఎల్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ప్రస్తుతం కేసు పెండింగ్‌లో ఉంది. రుణ నిబంధనలకు అనుగుణంగా బుట్టా రేణుక దంపతులకు చెందిన బంజారాహిల్స్‌లోని ఐదువేల గజాల ఆస్తిని రూ.145 కోట్లకు వేలం వేయగా ఎవరూ ముందుకు రాలేదు. మాదాపూర్‌లోని 7205 చ.గజాల్లో ఉన్న బుట్టా కన్వెన్షన్ వేలానికీ స్పందన రాలేదు. మరోసారి వేలానికీ ప్రయత్నిస్తున్నారు.

## వైభవంగా శివపంచాయతన కృష్ణశిల దేవాలయ గర్భాలయ త్రిపీఠ స్థాపన

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీశివపంచాయతన కృష్ణశిల దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది.

వేదమంత్రాలు, మంగళ వాయి ద్యాల నడమ జగద్గురు శ్రీకంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు శ్రీశంకరవిజయేంద్ర సరస్వతి మహాస్వామి దివ్యానుగ్రహంతో కంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి శ్రీలక్కావజ్ఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి పర్యవేక్షణలో నిర్మాణ కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నాయి.

కాగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవంలో ధర్మప్రచారకులు, తాత్వికులు చిట్టా లక్ష్మీనరసింహశాస్త్రి, జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-04-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
అమావాస్య రా.1.00
అశ్వని రా.12.38
వర్జ్యం ఉ.9.02-10.26
దు.సా.4.41-5.32
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా దాలుస్తాయి.

**వృషభం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఉద్యోగాలు అంతంత మాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు సేకరణ.

**సింహం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలత. వస్తులాభం.

**తుల :** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ధన వ్యయం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** కుటుంబంలో ఒత్తిడులు ఎదురైన అనగమించి ముందుకు సాగుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు నిదానంగా కుదురుతాయి. ఉద్యోగాలలో స్థాన మార్పులు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో కొంత చికాకులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు పొందుతారు. వస్తు సేకరణ.

**మీనం:** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. తండ్రి నుండి ఆస్తి లాభం పొందదారు. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

27-04Pg3exHMNWJQE.qxd:27-04Pg3exHMNWJQE.qxd 1/1/02 7:43 AM Page 1





పంట కాలువల్లోకి దూసుకెళ్లి ప్రైవేటు బస్సు

# పంట కాలువలోకి దూసుకెళ్లిన బస్సు

## 30 మందికి గాయాలు

**నాగలాపురం,నారాయణవనం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం వేంబాగం పంచాయతీ హెచ్‌డిఎసీ కాలనీ సమీపంలో శ్రీసిటీకి చెందిన ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగా పంట పొలాల్లోని కాలువలోకి బస్సు దూసుకెళ్లడంతో బస్సు లోకి 30మంది కార్మికులకు గాయాలు ఏర్పడినది. గాయపడ్డ వారిలో 10మంది మాత్రమం తీవ్రగాయాలు ఏర్పడడంతో మెరుగైన వైద్యం కోసం స్థానిక పోలీసులు నగరి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్ఐ సునీల్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు నాగలాపురం మండలం వడ్లకుప్పం గ్రామానికి చెందిన బస్సు డ్రైవర్ అరవింద్ నిర్లక్ష్యంగా బస్సు ను అతివేగంతో నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులను నగరి, నాగలాపురం ఆస్పత్రికి 108 వాహనాల్లో తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. స్పందించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం : ప్రమాద ఘటన సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెంటనే క్షతగాత్రుల వివరాలను తెలుసుకొని ఫోన్ పరామర్శించారు. గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని నగరి ఏరియా ఆస్పత్రి డాక్టర్ ప్రభావతితో పాటు నాగలాపురం డాక్టర్లతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించి అవసరమైతే తిరుపతి రుయాకు తరలించాలని సూచించారు.

# మత్స్యకారుల సేవలో పథకం కింద తడ జాలర్లకు రూ. 3.32 కోట్లు లబ్ధి

**తడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సముద్ర చేపల వేట నిషేధ భృతి పంపిణీ చేసింది. ఇందులో తిరుపతి జిల్లాకు సంబంధించి తడ మండలంలోని పులికాట్ జాలర్లకు రూ. 3.32 కోట్ల సాయం అందజేసారు. జిల్లాలో తడ మండలంలోనే అధికంగా లబ్ధిదారులు ఉండడంతో శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి తడ జాలర్లు ఉత్సాహంగా తరలివెళ్ళారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ చేతులు మీదుగా మెగా చెక్కు అందుకున్న వారిలో తడ జాలర్లే ఎక్కువగా ఉన్నారు. మండలంలో మొత్తం 1661 మందికి ఈ సాయం అందింది. 316 బోట్లు ద్వారా తడ మండలంలోని 16 కుప్పాల జాలర్లు వేటకు వెళ్ళుతూ విరామ సమయంలో ఈ లబ్ధి పొందారు. 57 మంది లబ్ధిదారుల పేర్లు వివిధ కారణాలతో తొలగించబడ్డాయి. 3 కోట్ల 32 లక్షల 20 వేల రూపాయిలు తడ మండలానికి సంబంధించి సాయం అందింది. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో సూళ్ళూరుపేట మండలానికి సంబంధించి 24 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరు 20 వేల రూపాయిలు చొప్పున సాయం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. తన నియోజకవర్గంలో వేట నిషేధ సమయంలో ఇంత పెద్ద మొత్తం సాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాల్యెం గ్రామంలో మత్స్యకార భృతిని అందజేయగా తిరుపతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 3947 మంది లబ్ధిదారులు ఉండగా వారికి 7 కోట్ల 89 లక్షల 40 వేల రూపాయిలు సాయం అందించారు. ఇందులో అత్యధిక లబ్ధిదారులు తడ మండలంలోనే ఉండడం చేత పులికాట్ జాలర్లను కూడా ఇందులో చేర్చడం పట్ల పులికాట్ జాలర్ల సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బొమ్మన్ శ్రీధర్, వివిధ గ్రామాలకు చెందిన బొమ్మన్ పళణి, జయపాల్, సుధాకర్, తడ దేశప్పన్, పరమన్, రామాపురం దేశప్పన్, తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేల చేతులమీదుగా మెగా చెక్కు అందుకుంటున్న తడ పులికాట్ జాలర్లు

# షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్‌కు భూకేటాయింపులపై సమగ్ర విచారణ చేయండి: డిసిఎంపవన్ కళ్యాణ్

## - తిరుపతిలోని దివ్యరామం క్షేత్రంలో చెట్లు నరికేయడంపై విచారణకు ఆదేశం

## - శేషాచలంలో ఫెన్సింగ్ ధ్వంసంపైనా నివేదిక కోరిన డిప్యూటీ సిఎం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** షిరిడీ సాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని ఆరోపణలపై విచారణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు, విచారణంశాలపై తక్షణం నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువడింది. షిరిడీ సాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా గాలికి వదిలేశారని, అటవీ చట్టాలను పూర్తిగా ఉల్లంఘించి కేటాయింపులు జరిపారనే అభియోగాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ దృష్టిపెట్టారు.ఈ అంశంపై అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపైనా వివరాలు ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. తిరుపతిలోని శేషాచలం అడవులకు ఆనుకుని ఉన్న ఉపాధ్యాయనగర్ గ్రాండ్ వాల్ట్ రోడ్డులో అటవీ సరిహద్దు కంచె ధ్వంసం కావడంతో వన్యప్రాణులు దప్పిక కోసం, తిండి కోసం బయటకు వస్తూ ప్రాణాపాయ పరిస్థితిలోకి వెళ్తున్నాయని కథనాలపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి అటవీ, బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్ పరిధిలో ఉన్న ఫెన్సింగ్ కు తగిన మరమ్మతులు చేయాలని అటవీ అధికారులను ఆదేశించారు. శేషాచలం పరిధిలో మానవ ఆవాసాలకు అనుసంధానం అయిన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, నీటి తొట్టెల ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే వన్యప్రాణుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



శేషాచలం పరిధిలో ఉన్న కంచె పాడవడానికిగల కారణాలను తెలియజేయాలని ఆదేశించారు. దివ్యారామం చెట్లు నరికేయడంపై పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు. తిరుపతిలో శేషాచలం అడవుల పరిధిలో అటవీ శాఖ అత్యంత సుందరంగా నిర్మించిన దివ్యారామం క్షేత్రంలో జంగిల్ క్లియరెన్స్ సందర్భంగా చెట్లు నరికేయడంపై ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై తిరుపతి దివ్యారామంలో చెట్లు నరికివేతలో నిబంధనల ఉల్లంఘనపై విచారణ అధికారిగా పీసీసీఎఫ్ పి.వి.చలపతిరావును నియమిస్తూ అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము ఉత్తర్వులు జారీ చేశారు.



# అక్రమ కేసులకు భయపడేది లేదు, వీటి వల్ల ప్రజాదరణ తగ్గదు - మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమ కేసులతో తమ పార్టీ కార్యకర్తలను భయపెట్టలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు.వైఎస్సార్‌సీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ఒక వ్యాఖ్య చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ఏమవుతుందని ప్రశ్నించారు. జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచి వేయలేరని ఆయన స్పష్టం చేశారు. గతంలో తనను 16 నెలలు జైలులో పెట్టారని పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారని, అయినా ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో పార్టీ ఉందని, ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారని పేర్కొన్నారు. జగన్ వ్యాఖ్యలు హేతుబద్ధమైనవి, మద్యం కేసుతో పాటు సీనియర్ పోలీసు అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులను అరెస్టు చేయడంపై ఆయన స్పందించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. ఇందుకోసం కొందరు రిటైర్డ్ పోలీసు అధికారులను కూడా ఉపయోగించుకుం టున్నారని చెబుతారు. ఆ తర్వాత తమ రెడ్‌బుక్‌ను పై స్థాయికి తీసుకురావడానికి ప్రయత్నాలు ఆరంభించారు. దీనికి తగ్గట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో కూడా ఈ కేసుపై చర్చించారని అనుకోవాలని పైకి పోలవరం బనకచర్ల తదితర అంశాలపై షాను కలిసినట్లు ఎల్లో మీడియాలో వార్తలు రాయించుకున్నారు. ఆ పత్రికలలోనే జగన్‌పై మద్యం కేసు విషయంపై కూడా మాట్లాడారని తెలిపారు అంటే గంలో కాంగ్రెస్‌తో కుమ్మక్కై పెట్టినట్లుగానే ఈసారి బీజేపీతో ఒప్పందమై ఇలాంటిదేదో చేయాలని చూస్తున్నట్లు ఉన్నారు. 2014 టర్మ్‌లో బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడు ప్రధాని మోడీని చంద్రబాబు కలిసినప్పుడల్లా కేవలం జగన్ కేసులపై ఏదో ఒకటి చేయాలని కోరుతుండేవారిన అప్పటి బీజేపీ అధ్యక్షుడు ఇప్పటి టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆ రోజుల్లో పలుమార్లు చెప్పేఆరు అదే తరహాలో ఇప్పుడు కూడా బీజేపీ పెద్దలతో సంప్రదించి తన కుట్ర ప్లాన్ అమలు చేయాలని తలపెట్టినట్లు అనుమానాలు వస్తున్నాయి. జగన్‌పై 2011 లో పెట్టిన కేసులు ఏమిటి? ఆయన కంపెనీలలో కొందరు పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టారని అందులో క్విడ్ ప్రోక్ జరిగిందని సీబీఐ ఆరోపించింది. అయితే ఇందుకు సంబంధించిన ఏ కంపెనీ కూడా జగన్‌పై ఫిర్యాదు చేయలేదు. అలాగే ప్రభుత్వం, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలతో జగన్‌కు సంబంధం లేదు. అయినా తన కంపెనీలు ఏర్పాటైన మూడేళ్ల తర్వాత కక్షపూరితంగా కేసులు పెట్టారు. జగన్‌ను ప్రజా క్షేత్రంలో ఓడించాలేమన్న భయంతో చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంపై వచ్చిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా తటస్థంగా వ్యవహరించి కాంగ్రెస్‌కు అండగా నిలిచారు.

# అక్రమ కేసులతో కార్యకర్తలను వేధిస్తున్నారు : సజ్జల

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి పాలన అన్యాయంగా సాగుతోందని వైకాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు.ఆధారాలు లేని కేసులు పెట్టి వైకాంగ్రెస్ పార్టీ నాయకులను వేధిస్తున్నారని అభియోగించారు.వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.వైకాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన కేసుల్లో ఎక్కడా ఆధారాలు లేవని, కేసులు పెట్టడం కోసం ఫిర్యాదులు సృష్టిస్తున్నారని తెలిపారు. కేసులు పెట్టిన పోలీసులు కూడా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నా పోలీసులు తీసుకోవడం లేదని, వాటిపైనా కోర్టులో పిటిషన్లు దాఖలు చేస్తామని అన్నారు. అధికార పార్టీ సోషల్ మీడియాలో అన్యాయంగా విమర్శలు చేస్తుంటే కనీసం పట్టించుకోవడం లేదని, ప్రతిపక్షం వాళ్లు పోస్టు పెడితే వెంటాడి మరీ కేసులు పెడుతున్నారని అన్నారు. డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుతో ఉద్యోగుల్లో తీవ్ర భయం పట్టుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారితే ఇప్పుడు కేసులు పెట్టిన పోలీసులు, వారిని ప్రోత్సహించిన వారి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. రాజధాని విషయంలో ఎంతవరకు అవసరమో అంత వరకే కట్టుకుంటే సరిపోతుందని, అనవసరంగా అప్పులు చేసి వాటిని మరలా ప్రజల నుండి వసూలు చేసే పనిపెట్టుకుంటే ఇప్పటికే అల్లాడుతున్న ప్రజలు మరీ ఇబ్బందుల్లో పడతారని తెలిపారు.

# తప్పిపోయిన బాలుడు

## తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాత వార్త ప్రతి నిధి:** కర్నాటక శివమొగ్గకు చెందిన ఓ భక్తుల కుటుంబం తిరుమలకు రావడం, శుక్రవారం రాత్రి మాధవనిలయం వద్ద మాన్విత్(06)తప్పిపోయాడు. తల్లిదండ్రులు తిరుమల పోలీసులకు సమాచారం ఇవ్వడంతో శనివారం ఉదయం 8గంటలలోపు బాలుడ్ని గుర్తించారు. రాత్రి తల్లిదండ్రుల చెంత నుండి కనిపించకుండా పోయిన బాలుడు ఆర్టీసి బస్టాండుకు సమీపంలో ఉండగా శనివారం ఉదయం కమాండ్ కంట్రోల్ సిబ్బంది గుర్తించారు. తిరుమల 2టౌన్‌పోలీసులు బాలుడ్ని అప్పగించారు.



# అలిగి వచ్చిన విశాఖ మహిళ అప్పగింత

**తిరుమల, ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబసమస్యలతో ఇంటినుండి అలిగి తిరుమలకు వచ్చిన ఓమహిళను తిరుమల పోలీసులు గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు.విశాఖపట్నం అక్కయ్యపాళెంకు చెందిన రమ్యరాజు(40) ఇంట్లో సమస్యలతో గురువారం రైలులో తిరుమలకు చేరుకుంది. విశాఖలో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. తిరుమలకు చేరుకున్న మహిళ శుక్రవారం మధ్యాహ్నాం ఓ ఫోన్ నుండి ఇంటికి ఫోన్‌చేసి వివరాలు తెలిపింది. విశాఖ 4వ టౌన్ పోలీసులు తిరుమల పోలీసులకు సమాచారం అందించారు.

# తిరుమల సమాచారం

## మే 11నుండి తిరుచానూరు పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు




**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:చి చిటిటిడి** ఆధ్వర్యంలోని తిరూచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో మేనెల 11వతేదీ నుండి 13వరకు మూడురోజులు వసంతోత్సవాలు నిర్వహించిచనున్నారు.మేనెల 10వతేదీ సాయంత్రం అంకురార్పణ జరుగుతుంది. భక్తులు 150 రూపాయలు చెల్లించి ఒక్కొక్కరు వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. వసంతోత్సవాల్లో భాగంగా మేనెల 12వతేదీ ఉదయం 9.45గంటలకు అమ్మవారి స్వర్ణరథోత్సవం నిర్వహిస్తారు. వసంతోత్సవాలు జరిగే మూడురోజులు మధ్యాహ్నాం 2.30గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. రాత్రి అమ్మవారి ఉత్సవమూర్తి ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతారు. కాగా మేనెల 6వతేదీ అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది.

## వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు

**తిరుమల,ఏప్రిల్ 26 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులతో బాటు వారాంతపుకావడం,శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. శనివారం ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఐదుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. వేసవిసెలవులు కూడా కావడంతో రద్దీ విపరీతంగా ఉంది. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఒక్కోవాహనం క్షుణ్ణంగా తనిఖీకి 15నిమిషాలు సమయం పడుతోంది. టోల్‌గేట్ తనిఖీలకు ఉదయం నుండి వాహనాలు బారులుతీరాయి.

## నాయీబ్రాహ్మణుల వేతనం పెంపుతో పూజలు

**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడితోబాటు ఇతర దేవాలయాలలో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణుల జీతాలను భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తిరుమల,తిరుపతిలోని నాయీబ్రాహ్మణుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాయీబ్రాహ్మణుల పెంచిన వేతనాలు 25వేల రూపాయలు విడుదల చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,దేవాదాయమంత్రి ఆనం రామనారాయణరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఉదయం అలిపిరి పాదాల మండపం వద్ద కల్యాణకట్ట నాయీబ్రాహ్మణుల సంఘం కార్యదర్శి జి.ప్రసాద్, అధ్యక్షుడు శ్రీహరి ,శేఖర్, గిరిధర్, కల్యాణకట్ట నాయీబ్రాహ్మణులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చారని తెలిపారు.



## ఎన్ఐ యాక్టు కేసులో హోటల్ ఎండి అరెస్టు

**తిరుపతి,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో పేరెన్నికగన్న ఓ హోటల్ ఎండిని ఎన్ఐ యాక్టులో తిరుపతి పోలీసులు అరెస్టుచేశారు. తదుపరి అతనిని కోల్‌కతా కోర్టు ఆదేశాలతో ఆ రాష్ట్రపోలీసులకు అప్పగించారు. తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త మయూర హోటల్‌ను నిర్వహించారు. ఆయన సారథ్యంలో ఆయనకు చెందిన చక్కెరఫ్యాక్టరీకూడా నడిచేది.అయితే కరోనా సమయంలో తీవ్రంగా ఆర్థికంగా నష్టాలు రావడంతో హోటల్, చక్కెరఫ్యాక్టరీ మూసివేశాడు. గత కొన్నేళ్ళుగా ఆయన బాధితులకు దూరంగా ఉంటున్నాడు. కోల్‌కతకు చెందిన టెరాయ్ ఓవర్సీస్‌సంస్థకు 2014లో చక్కెర సరఫరాకోసం భారీ మొత్తంలో నగదు తీసుకున్నాడు. అందులో భారీగానే తిరిగి చెల్లించాడు. ఇంకా బకాయిలు ఉండటంతో రుణదాత కోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం ఆదేశాలతో తిరుపతి పోలీసులు ఆయనను ఆ పోలీసులకు అప్పగించింది.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc.No. 11021/45/2025/L8 (E-2802128), తేది.26-04-2025

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ల్యాండ్ డెవలపర్ శ్రీ గొర్లె సాయి ప్రశాంత్ & భూ యజమానులు1. శ్రీ వై.రమణమూర్తి, 2. శ్రీ వై.శ్రీనివాస్, 3. శ్రీమతి కె.సీత, 4. శ్రీ వై.అనురాధ, ప్రతినిధి శ్రీ గొర్లె సాయి ప్రశాంత్, విజయనగరం జిల్లా, విజయనగరం మండలం ద్వారపూడి గ్రామం నందలి సర్వే సంఖ్య LPM No. 2384,2387, 2388, 2389 (Sy.No. 220/2P) లలో ఎకరములు 4.7993 సెంట్లు గల భూమిని లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0016/LP/VMRDA/2025 నందు పరిశీలన నిమిత్తమైయున్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

Ministry of Electronics and Information Technology, Government of India

सत्यमेव जयते

National Institute of Electronics & Information Technology

Deemed to be University under Distinct Category

Main Campus: NIELIT Ropar, Bada Phull, Rupnagar(Ropar), Punjab-140001

रा.इ.सू.प्रौ.सं NIELIT

Constituent Campus: Agartala, Aizawl, Aurangabad, Calicut, Gorakhpur, Imphal, Itanagar, Kekri(Ajmer), Kohima, Patna, Srinagar

About Us

ADMISSION For 2025-26 OPEN

National Institute of Electronics and Information Technology (NIELIT) is a Deemed to be University under the Distinct Category as per UGC (Institution Deemed to be Universities) Regulations, 2023. It is the only University under the Ministry of Electronics and Information Technology, Government of India. The University offers **Electronics and IT** programs at UG, PG and Diploma levels, which are Research and Industry-relevant across its main campus and 11 other Constituent Units.

CBC 06141/12/0003/2526

Key Highlights

SMART Lab | Cyber Forensics Lab | Virtual Academy | ICSAS APP

27 IndiaAI Data Lab
- Empowering future workforce with AI Skills
- Labs with high- end machines
- Setup in Tier 2 and Tier 3 cities

Apply Now

Round 1: Last Date to Apply : 20/05/2025 Entrance Test Date: From 05/06/2025 to 12/06/2025

Round 2: Last Date to Apply : 11/07/2025 Entrance Test Date: From 01/08/2025 to 08/08/2025

Programs Offered (2025-26)

| Master Degree Programs | Campus |
|---|---|
| M. Tech. in Artificial Intelligence | Ropar, Imphal, Aurangabad |
| M. Tech. in Data Engineering | Agartala, Ropar |
| M. Tech. in Automotive Electronics | Calicut, Ropar |
| M. Tech. in Electronic Design & Technology | Calicut, Gorakhpur |
| M. Tech. in Embedded Systems | Calicut |
| M. Tech. in Embedded Systems & VLSI Design | Aurangabad ,Gorakhpur |
| M. Tech. in Cyber Forensics | Srinagar |
| M. Tech. in Cyber Forensics & Information Security | Ropar, Kohima |
| M. Tech. in IoT & Sensor Systems | Ropar |
| M. Tech. in Artificial Intelligence & Data Science | Ajmer |
| Master in Computer Applications (MCA) | Patna, Aizawl, Imphal, Kohima, Srinagar |
| M.Sc. in Bioinformatics | Imphal |
| M.Sc. in Computer Science (With Specialisation in Data Science) | Calicut, Itanagar |
| M. Sc. in Artificial Intelligence & Machine Learning | Srinagar |
| M.Sc. in Information Technology | Agartala, Imphal |

| Bachelor Degree Programs | Campus |
|---|---|
| B.Tech. in Electronics Engineering | Aurangabad |
| B.Tech. in Computer Science and Engineering | Patna, Aurangabad |
| B.Tech. in Computer Science and Engineering (AI & ML) | Ropar |
| B.Tech Electronics Engineering - Lateral Entry | Aurangabad |
| B.Tech. in Computer Science and Engineering - Lateral Entry | Aurangabad, Patna |
| B.Tech. in Computer Science and Engineering (AI & ML) - Lateral Entry | Ropar |
| B.Tech. in Computer Science and Engineering (with minor in AI & ML) | Gorakhpur |
| B.Tech. in Electronics and Communication Engineering (with minor in Wearable Electronics) | Gorakhpur |
| B.Tech. in Computer Science and Engineering (IoT & Cyber Security including Blockchain Technology) | Ajmer |
| B.Tech. in Computer Science and Engineering (IoT & Cyber Security including Blockchain Technology) - Lateral Entry | Ajmer |
| Bachelor of Computer Applications (BCA) | Agartala, Patna, Ajmer, Aizawl, Imphal, Kohima, Srinagar |
| B. Sc. in Computer Science | Imphal, Kohima |
| B. Sc. in Artificial Intelligence & Machine Learning | Srinagar |

| PG Diploma Programs | Campus |
|---|---|
| Post Graduate Diploma in Computer Application (PGDCA) | Imphal, Kohima |

| Diploma Programs | Campus |
|---|---|
| Computer Science & Engineering | Ropar, Ajmer, Aizawl, Imphal |
| Computer Science & Technology | Agartala |
| Electronics & Telecommunication Engineering | Agartala, Aizawl |
| Electronics & Communication Engineering | Imphal |
| Electronics Production & Maintenance | Aurangabad |

For details: https://nielit.ac.in/

For Admission Contact: Agartala Campus Sh. Niladri Das 8794028299 | Aizawl Campus Sh. C. Zoremsanga 9862855151 | Ajmer Campus Dr. L. Shyamsundar Singh 9858089205 | Aurangabad Campus Dr. Anirban J. H. 7001008528 | Calicut Campus Dr. Vimala Mathew 9446732691 | Gorakhpur Campus Sh. A. G. Rao 8317093870 | Imphal Campus Dr. Angom Buboo Singh 8415069303 | Itanagar Campus Sh Gautam Kumar 7903569881 | Kohima Campus Sh. Morimenba Amer 9612001081 | Patna Campus Sh. Manoj Kumar 6287942201 | Ropar Campus Ms. Anita Budhiraja 98159 88717 | Srinagar Campus Dr. Ummer Iqbal Khan 7006685162

@nielitindia Visit us at: www.nielit.gov.in

27-4Pg6exHMNWJQE.qxd:27-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:47 AM Page 1



# మాలకొండలో అమ్మవారి దర్శనానికి మెట్లదారిలో భక్తుల ఇక్కట్లు

**వలేటివారిపాలెం (నెల్లూరు)ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** శనివారం నానా ఇబ్బందులుకు గురైనారు.క్యూలైన్‌లో ఒకరినొకరు రాసుకుంటూ,చెమటకి, ఉక్కపోతతో ఇబ్బందిపడ్డారు. నిర్వాహకులును,పాలకులను నిందించారు.లక్ష్మీదేవీ అమ్మవారూ..కరుణించు తల్లీ అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.అమ్మవారి ఆలయంకు రానూ,పోనూ వేరు వేరు దారి సౌకర్యం కలి ్పంచాలని అధికారులుకు విజ్ఞప్తిచేస్తున్నారు.ఆలయంకు వెళ్లే భక్తులకు,దర్శనానంతరం తిరిగి వచ్చే భక్తులుకు ఒకటే దారి కావడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అమ మ్మవారు కొండశిఖరంపై కొలువై ఉన్నారు.ఈ ఆలయాన్ని లక్ష్మమ్మపేటగా పిలుస్తారు.ఇక్కడ కొలువై ఉండడానికి ఓ ప్రత్యేకత ఉంది.స్వామివారు వేటకై వెళ్లిన సందర్భంలో అడవిలో చెంచులక్ష్మిని పరిణయమాడడంతో లక్ష్మీదేవి కోపోద్రిక్తురాలైందట.ఆమె అలకపూని కొండశిఖరం మీదుకు వెళ్లి కొలువైనట్లు స్థలపురాణం చెప్తుంది.లక్ష్మక్కపేటకు వెళ్లు సందర ్భంగా పెద్దపెద్ద బండలుసైతం ఆమె కోపాగ్నికి బద్దలై రెండుగా చీలి దారి మార్గం ఏర్పాటుచేశాయి.ఈ చీలికదారికి ఓ ప్రత్యేకత ఉంది.ఈ దారిలో 340కి పైగా మెట్లు ఏర్పాటుచేశారు.ఎంతటి స్థూలకాయులైన అవలీలగా లక్ష్మక్కపేటకు చేరతారన్న నానుడి ఉంది. దీంతో మాలకొండవచ్చిన భక్తులు అమ్మవారి ఆలయంను సైతం సందర్శించిపూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ప్రస్తుతం దర్శనానికి వెళ్లే భక్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆలయంకు వెళ్లే మార్గమద్యంలోని



మెట్లదారి ఇబ్బంది కలిగిస్తుంది.కొంతదూరం వరకు రానూ పోనూ ఒకటే మెట్లదారి.అక్కడ నుంచి కొండ పగుళ్లలో గల మెట్లదారిన అమ్మవారి ఆలయం చేరుకుంటారు.క్యూలో దర్శనానికి వెళ్లే భక్తులుకు,దర్శనం చేసుకొని తిరిగి వచ్చే భక్తులు ఎదురవుతున్నారు.దీంతో వందలాది మంది భక్తులు ప్రతిశనివారం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు.పైగా కోతులు బెడద అధికంగా ఉంటుంది.చేతుల్లో ప్రసాదాలను లాక్కొని పోతుంటాయి.దీనితో భక్తులు అసహనానికి గురవుతున్నారు.

# అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టు చేసిన నెల్లూరు పోలీసులు

**నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ఇన్వెస్ట్మెంట్ పేరుతో అదనపు ఆదాయం ఆర్జించమంటూ ఆశ చూపి, ఆన్ లైన్ లో నగదు పెడితే 10 నుండి 15 ఆదాయం సంపాదించవచ్చని, ట్రేడింగ్ చేసే వారినే లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల ఆట కట్టించారు నెల్లూరు చిన్న బజార్ పోలీసులు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శనివారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు.. నెల్లూరుకు చెందిన ఓ మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, లోతైన దర్యాప్తు చేపట్టిన పోలీసులకు తీగ లాగితే డొంకంతా కదిలినట్లు తరచూ ఎన్నో సైబర్ నేరాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా పోలీసుల వలలో చిక్కింది. నకిలీ ఆధార్, పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఈ ముఠా ఇప్పటివరకు సుమారు రూ.2.46 కోట్లు బాధితుల నగదు కాజేసినట్లు పోలీసుల దర్యాప్తులో దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. - కేసు నమోదు: నెల్లూరు టౌన్ పరిధికి చెందిన మహిళకు, ఇన్వెస్ట్మెంట్ పేరుతో ఎక్కువ ఆదాయం సంపాదించవచ్చని ఆశ చూపి, పలు దపాలుగా జమ చేసిన నగదుకు రెట్టింపు నగదు చూపిస్తూ 2.46 కోట్లు వేయించుకొని, బాధితురాలు నగదు బదిలీ చేసేందుకు ప్రయత్నించగా, వీలుకాకపోవడంతో మోసపోయానని గ్రహించి, ఈ నెల 9వ తేదీ చిన్నబజార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసారు. - కేసు ఛేదన: జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య సూచనల మేరకు, టౌన్ డిఎస్పి సింధు ప్రియ పర్యవేక్షణలో, చిన్నబజార్ సిఐ చిట్టెం కోటేశ్వరరావు, సైబర్ క్రైమ్ సిఐవెంకటేశ్వర్లు ఆధ్వర్యములో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ముద్దాయిలను ఈనెల 25వ తేదీ సాయంత్రం సౌత్ నెల్లూరు రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చిన్న బజార్ పోలీసులు అరెస్టు చేశారు. - జరిగిన వృత్తాంతం:రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన గోగారామ్, హేమంత్ కుమార్, కైలాష్, నగరమ్, రామారామ్ లతో పాటు చెన్నైకు చెందిన రామిశెట్టి వీరేశ్వర రావు, ఎం. రవి లు ముఠాగా



ఏర్పడి నకిలీ ఆధార్, పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు వినియోగిస్తారు.

బయోమెట్రిక్ ధృవీకరణ అవసరం లేని రోడ్‌సైడ్ సేల్ పాయింట్ల నుండి డికేవైసీ ద్వారా సిమ్ కార్డులను పొందుతారు.

బ్యాంకు అధికారులను సంప్రదించి ఈ నకిలీ పత్రాలను ఉపయోగించి కరెంట్ ఖాతాలను ఓపెన్ చేస్తారు.

## ఏనుగుల దాడిలో దుర్మరణం చెందిన సిద్ధయ్య కుటుంబానికి రూ.10లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల దాడిలో దుర్మరణం సిద్దయ్య చెందడం పట్ల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. కుటుంబ పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు వన్యప్రాణుల నుంచి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద ఈ రోజు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది మహిళ ఉపాధి హామీ శ్రామికులు గాయాల పాలైన ఘటన తెలిసి ఆవేదన చెందానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందించడంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలను ఒక అధికారికి అప్పగించాలని అన్నారు.

# కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ బిజినెస్ తక్కువ : మాజీ మంత్రి పేర్ని నాని

**- జగన్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు**

**- రాష్ట్రం అంటే అమరావతి అన్నట్లుగా రూ.లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు**

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ...బిజినెస్ తక్కువ అని వైసిపి నేత,మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు ప్రగల్బాలు పలికి అధికారం లోకి వచ్చారు. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ప్రచారం చేశారు. కలెక్టర్ కార్యాలయాలు కూడ తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు. ఇప్పుడు చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు...ప్రపంచ ఆర్థికవేత్తలకు కూడ చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు. చంద్రబాబును సిఎం చేస్తే ఆయన సంపద సృష్టిస్తారు...జగన్ చేసిన అప్పులు కూడ తీరుస్తారని డబ్బాలు కొట్టారు...ఆయనకు వత్తాసు పలికే పవన్ మాటలు నమ్మి ప్రజలు ఓటేశారు...ఇపుపడు తలకు మించిన అప్పులు చేస్తున్నారని పేర్ని నాని తెలిపారు. ఇక కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్దంగా అప్పులు చేస్తున్నారని వైసిపి నేత పేర్ని నాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయడం లేదు. బిల్డపు బాబాయ్ చంద్రబాబు,చిన్న బిల్డపు బాబాయి పవన్‌కళ్యాణ్



ఎన్నో కథలు చెప్పారు. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు. రాష్ట్రఅంటే అమరావతి మాత్రమే అన్నట్లుగా లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారు.తగుదునమ్మా అన ్నట్లుగా మరో 44వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారు. అసలు రాష్ట్రాన్ని ఏం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు. మోసపూరిత మాటలతో ఓట్లు వేయించుకొని మీ సంపద పెంచుకుంటున్నారు. ఇవాళ చూస్తూ చంద్రబాబు ఆస్థులు పెరిగాయి....స్పెషల్ ఫ్లైట్‌లో తిరిగుతున్నారు.... డిప్యూటీ సిఎం విమానాలు,హెలికాప్టర్‌లలో తిరుగుతున్నారంటూ పేర్ని నాని మండిపడ్డారు.ఇక జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

# పోలవరంపై రీ సర్వే చేయాలి : పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ ఏప్రిల్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్ట సర్వే సరిగా జరగలేదని, రీసర్వే నిర్వహించి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పోలవరం నిర్వాసితులు శనివారం ఆమెను కలిశారు. తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ జగన్‌హయాంలో ప్రాజెక్ట సర్వే సరిగా జరగలేదు. రీసర్వే నిర్వహించాలి. గతంలో ఆమోదయోగ్యం కాని ముంపు భూములిచ్చారు. కొత్తగా తరలించిన ప్రాంతాల్లో సరైన వసతులు లేవు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇతరుల పేర్లు ఉన్నట్లు ప్రజలు వాపోతున్నారు అని అన్నారు.పోలవరం ముంపు ప్రాంతాల నిర్వాసితులతో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ముఖాముఖిగా మాట్లాడారు. పోలవరం ప్రాజెక్ట్ కి గిరిజనులు భూములు ఇచ్చారు మొత్తం 1.06 లక్షల కుటుంబాల త్యాగ ఫలం పోలవర అటువంటి నిర్వాసితులకు ఇప్పటికీ న్యాయం చేయలేదు కింద ఇప్పటికీ న్యాయం చేయలేదు ప్రాజెక్ట్ ను ఫేజ్ 1 , ఫేజ్ 2 అంటూ ముక్కలు



చేశారు 45.7 మీటర్ల ఎత్తు ప్రాజెక్ట్ ను 41.15 మీటర్ల కు కుదించారు దీనికి కారణం గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నే ఎత్తు తగ్గించి ప్యాకేజీలో చీలిక తెచ్చారు ఒక వీధికి అవతల 45 అంట... వీధికి ఇవతల 41 అంట అంటూ వ్యాఖ్యానించారు. ప్యాకేజీ ఇవ్వడంలో చేసిన సర్వే మొత్తం తప్పు ఈ సర్వే సాంకేతికంగా జరుగలేదు 2017 లో కటాఫ్ డేట్ పెట్టారు అప్పటికి 18 ఏళ్లు నిండని వాళ్లను పరిగణలోకి తీసుకోలేదు అప్పుడు 17 ఏళ్లు ఉన్న వాళ్ళు ఇప్పుడు 25 ఏళ్ళు ముంపు ప్రాంత బాధితుల సంఖ్య పై మళ్ళీ చేయాలిఇప్పటికీ వరకు ఇచ్చిన ళ ళ ప్యాకేజీలో ఇళ్లకు కనీస వసతులు లేవు మంచినీళ్ళు కూడా కిరోసిన్ వాసన వస్తుందట వసతులు కల్పించకుండా కొన్ని కుటుంబాలను తరలించారు భూమి కోల్పోయిన వాళ్లకు భూమి కింద పనికి రాని భూమి ఇచ్చారు ఇచ్చిన భూమి పై కూడా ఎటువంటి హక్కులు లేవు ఇచ్చిన భూమి ఎవరిదో కూడా తెలియదు అనే స్థాయిలో ఉంది

ఇంకా 95 వేల కుటుంబాలకు ఇంకా న్యాయం చేయాల్సి ంది ఉంది కేవలం 11 వేల కుటుంబాలకు దక్కింది అరకొర పరిష్కారం మాత్రమే 95 వేల మంది బాధితుల భూములకు ఎటువంటి ప్రయోజనాలు లేవు ప్రభుత్వ ప్రయోజనాలు కూడా అందడం లేదు లోన్లు లేవు..క్రాప్ డ్యామేజి అమలు లేదు. కనీసం కరెంట్ స్తంభం పోతే వేసే దిక్కులేదు బాబు కి ,జగన్ కి పోలవరం నిర్వాసితులపై చిత్తశుద్ధి లేదు పోలవరం నిర్వాసితులను అశ్రద్ధ చేశారు.

# రీ సర్వే అధికారులకు బెదిరింపులు

## లంచాలు అడుగుతున్నారని ఫిర్యాదు చేస్తామన్న రైతులు

**తొట్టంబేడు, ఏఫ్రిల్ 26 ప్రభాతవార్త** పిజిఆర్ఎస్ పిర్యాదుపై రీసర్వే చేయడానికి విచ్చేసిన టాస్క్‌ఫోర్స్ సర్వేయర్ వి.రాంప్రసాద్, మండల సర్వేయర్ హరనాథ్‌లు శ్రీకృష్ణాపురంలో ఉన్న పొలంను సర్వేయాలని పిజిఆర్ఎస్‌లో టిపిటి 202503246368 దామోదర్‌రెడ్డి పిర్యాదు చేశారు దీంతో సమస్యను పరిష్కరించడానికి వచ్చిన అధికారులు ఇక్కడకు చేదు అనుభవం ఎదురైంది. అధికారులు లంచాలు తీసుకుంటున్నారని పేర్కొంటూ తాము మంత్రి నారాలోకేష్‌కు పిర్యాదు చేస్తామని తెలియజేయడంతో వారు వెనుదిరగాల్సి న పిరిస్థితి ఎదురైంది. వివరాల్లోకివెళితే కంచనపల్లి గ్రామాంకుచెందిన దగ్గోలు దామోదర్‌రెడ్డి తన పొలాన్ని సర్వేచేయించి చూపించాలని కోరారు. ఇతనికి 4.20ఎకరాలు భూమి ఉండగా మాజీ ఎంపిపి కోవి చంద్రయ్యానాయుడు, కుటుంబసభ్యులపేరుపై బ్లాక్ నంబర్ 100లో 15.35ఎకరాలు ఉంది. అయితే దామోదర్‌రెడ్డి బోనుపల్లికి వెళ్ళేమార్గంలో ఉన్న భూములు తమవేనంటూ పిర్యాదు చేశారు. అయితే ఇక్కడ మట్టిని తొలగించడంతోపాటు తాము ఎలా సాగుచేసుకోవాలో తెలియడం లేదని పేర్కొన్నారు. వీరు సాగుచేసుకుంటున్న పొలంలో ఏఒక్కరికి పట్టాలు కానీ, ఎఫ్ఎంబి స్కెచ్‌లు లేవని తెలిపారు. ముందు ఒప్పుకున్నా తర్వాత తనకు సంబందం లేదని తన భూమి తనకు చూపీయాలంటూ పట్టుబట్టారు. అధికారులు ఎంతచెప్పినా వినకపోవడంతో ఉదయం 10గంటలకు అక్కడకు చేరిన వారు రాత్రి 8గంటల వరకు ఇక్కడే ఉన్నారు. రైతులే అధికారులను బెదిరిస్తుంటే తాము ఏం ఉద్యోగం చేయాలో తెలియడం లేదన్నారు. ఇరు వర్గాలు మద్య దామోదర్‌రెడ్డి తొలుత ఒప్పుకున్నా తర్వాత అడ్డం తిరిగాడు. అయితే మాజీ ఎంపిపి కోవిచంద్రయ్యనాయుడు మాత్రం వారికి భూమి వారికి కేటాయించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదన్నా దామోదర్‌రెడ్డి ఒప్పుకోకపోవడంతో వెనుదిరిగారు.

# అభివృద్ధి పథంలో శ్రీకాకుళం

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతోందనికేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్నారన్నారు. జిల్లా లోని ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్ల పాలెం లో శనివారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాను స్వర్ణాంధ్ర రూపంలో తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. . జిల్లాలో కోస్టల్ కారిడార్, టూరిజం కారిడార్, విమానాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు సీఎం దృష్టిలో ఉన్నాయని చెప్పారు. జిల్లా ఇన్చార్జి, ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేదే ముఖ్యమంత్రి తపనని చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో మత్స్యకారులకు రూ.10 వేలు మినహా ఏదీ అందలేదని ఆక్షేపించారు.

# డ్వాక్రా మహిళలు వ్యాపారస్తులుగా

## రాణించాలన్నదే సిఎం సంకల్పం

**నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా నెల్లూరులో స్మార్ట్ స్ట్రీట్‌ను ప్రారంభించనున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. శనివారం నగర పాలక సంస్థకార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డవలప్‌మెంట్ ఫ్రోగ్రాం కింద స్మార్ట్ స్ట్రీట్ వెండార్స్ కు మూడు రోజుల శిక్షనా కార్యక్రమం ముగింపు సభలో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు సాధారణంగా చేసే చిన్న చిన్న వృత్తులు కాకుడా పెద్దపెద్ద వ్యాపారాలు చేసే స్థాయికి ఎదగాలనేదే తన అభిమతమన్నారు. వ్యాపారం విజయవంతంగా నిర్వహించాలంటే కంప్యూటర్‌పై కనీస అవగాహన ఉండాలన్నారు. అందుకు అవసరమైతే నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుంటుందని ముఖ్యమంత్రి నమ్మకమన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ద్వాక్రా, మెప్మా మహిళలకు రూ.2500 కోట్ల విలువ చేసే ఇసుక వ్యాపారాన్ని అందించామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నెల్లూరు నగరంలోని నిరుపేదలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతామని వెయ్యి మందితో దుకాణాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 163 మంది వీధి వ్యాపారులను ఎంపిక చేసి వారితో దేశంలో ఎక్కడా లేని విధంగా స్మార్ట్ బజార్లను నిర్వహింపచేస్తున్నామన్నారు.

# కాశ్మీర్ ఉగ్రదాడి హేయమైన చర్య

**-ఎపియూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి సుబ్బారావు**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:**కాశ్మీర్ లోని పహల్గాం పర్యాటకులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్యగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజె) రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు అభివర్ణించారు. ఏపీయూడబ్ల్యూజె అథ్వర్యంలో ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్ నుండి ధర్నాచౌక్ వరకు శాంతి యాత్రను కొనసాగించారు. ర్యాలీని ఉద్దేశించి ఐ వి సుబ్బారావు ప్రసంగిస్తూ శాంతియుత పర్యాటక ప్రాంతమైన పెహల్గాం లో పాక్ ఉగ్రవాదులు బరితెగించి పర్యాటకులను కాల్చి చంపడం దురదృష్టకరమన్నారు. ఇది ప్రతి ఒక్కరూ ఖండించాల్సి న అవసరం ఉందని, అందులో భాగంగానే ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో శాంతి ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో నియంత్రణ రేఖ(ఎల్ఓసి) వెంబడి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇది భారత్, పాక్ ల మధ్య యుద్ధానికి దారితీసే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో శాంతి పరిరక్షణకు ప్రపంచ దేశాలు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం తీసుకునే చర్యలకు ఏపీయూడబ్ల్యూజే సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు ఎస్కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, జీ.రామారావు, శివరామ కృష్ణ, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ పాత్రికేయుల పాద యాత్ర

# మాజీ మంత్రి విడదల రజనికి హైకోర్టులో ఊరట

**-ఎడ్లపాడు స్టోన్ క్రషర్ కేసులో పిటిషన్ డిస్పోజ్ చేస్తూ ఉత్తర్వులు**

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:**మాజీ మంత్రి విడదల రజనికి ఏపీ హైకోర్టులో ఊరట దక్కింది. ఎడ్లపాడు స్టోన్ క్రషర్ యాజమాన్యం నుండి 2.20 కోట్లు బలవంతంగా వసూలు చేశారని విడదల రజని,ఆమె మరిది గోపి,పిఏ రామకృష్ణపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని ముగ్గురు హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేయగా హైకోర్టు విచారించింది. ఇందులో భాగంగా విడదల రజనీతో పాటు పిఏ రామకృష్ణకు 41ఎ నోటీసులు ఇచ్చి విచారించాలని ఏసిబీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా విచారణకు సహకరించాలని విడదల రజనీకి,పిఏ రామకృష్ణకి ఆదేశాలు జారీ చేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని న్యాయస్థానం ఆదేశించింది. విడదల రజని మరిది గోపిని ఇప్పటికే అరెస్ట్ చేసామని ఏసిబి కోర్టుకు తెలపడంతో గోపీ పిటీషన్‌ను డిస్పోజ్ చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు.

# నీట్ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో మెరిసిన గూడూరు వాసి డాక్టర్ పర్వత కీర్తి కుమార్



**గూడూరు, ఏఫ్రిల్ 26, ప్రభాతవార్త** గూడూరు పట్టణం కర్ణాలవీధికి చెందిన డాక్టర్ పర్వత కీర్తి కుమార్ దేశ వ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటాడు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఆయన 132వ ర్యాంకు సాధించాడు. ప్రస్తుతం కీర్తి కుమార్ గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కీర్తి కుమార్ ఈ ర్యాంక్ సాధించడంతో ఆయన తల్లిదండ్రులు,బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఆయన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని (ప్రస్తుతం తిరుపతి జిల్లా) గూడూరులోని కర్ణాలవీధికి చెందిన పర్వత వెంకట రమణయ్య, కోటేశ్వరి దంపతుల కుమారుడు డాక్టర్ పర్వత కీర్తి కుమార్ వారి కుటుంబంలో చిన్నవాడుఆయన తండ్రి పర్వత వెంకట రమణయ్య వృత్తిరీత్యా నాగార్జున అగ్రికెమ్ లిమిటెడ్ ప్రయివేట్ కంపినీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఆమె వృత్తి రిత్యా ఏపీఎస్పీడీసీఎల్ గూడూరులో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన అన్న(పెద్దవాడు) పర్వత క్రాంతి కుమార్, వృత్తిరిత్యా పంచాయతీ రాజ్ శాఖ డిపార్ట్మెంట్ లో వర్క్ చేస్తూ డిప్యూటేషన్ మీద ప్రస్తుతం ప్రభుత్వ పర్స నల్ అసిస్టెంట్(పి.ఏ)గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి వద్ద విధులు నిర్వహిస్తున్నారు. డాక్టర్ కీర్తి కుమార్ విద్యాభ్యాసం టెన్త్ వరకు చిల్లకూరులోని లిటిల్ ఏంజిల్స్ పబ్లిక్ స్కూల్, ఇంటర్ విజయవాడలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, ఎంబిబిఎస్ కడపలోని రిమ్స్, పి.జీ(ఎండీ) తెలంగాణలోని సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్లో పూర్తి చేశారు. డాక్టర్ కీర్తి కుమార్ ప్రస్తుతం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధులు నిర్వహిస్తూ నీట్ సూపర్ స్పెషాలిటీ 2025 ప్రవేశాల పరీక్షలో జాతీయ స్థాయిలో 132వ ర్యాంకు సాధించారు.



# రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధిచేస్తాం మంత్రి నారాయణ

**నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ పరిధిలో రాయపాలెం అంబేద్కర్ పార్కును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్థానిక చిన్నారులతో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ డివిజన్ ఇన్‌ఛార్జ్ కువారపు బాలాజీ స్థానిక ముఖ్య నాయకులు మంత్రి నారాయణకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన ఆట వస్తువులను పరిశీలించి చిన్నారులతో కాసేపు ఆటలాడారు. వేసవి సెలవుల్లో పిల్లలందరూ పార్కులో చక్కగా ఆడుకోవాలని, మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 9వ డివిజన్లో పార్కు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్కులో చిన్నారుల కోసం అధునాతన ఆట వస్తువులను ఏర్పాటు చేశారన్నారు. 2014లో తాను మంత్రిగా ఉన్నప్పుడు 103 మున్సిపాలిటీలలో పార్కుల అభివృద్ధితో పాటు సెంట్రల్ డివైడర్లను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పార్కులను సరిగ్గా మెయింటైన్ చేయక తుప్పు పట్టి మూలనపడ్డాయన్నారు.

# చెరువులో మునిగి నలుగురు మృతి

**మదనపల్లి క్రైమ్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త.** ములకలచెరువు మండలంలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. పాత మొలకలచెరువులోని పెద్ద చెరువులో ఈతకు వెళ్లిన నలుగురు దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఒక యువకుడు, మరో బాలిక ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, లావణ్య (12), నందకిషోర్ (10) అనే ఇద్దరు పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి బట్టలు ఉతకడానికి చెరువు వద్దకు వచ్చారు. వారు చెరువులోకి దిగారు.

# దుర్గమ్మ ఆలయంలో భగవత్ గీతోపదేశం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధ సమయంలో నరుడైన అర్జునునికి నారాయణుడైన శ్రీకృష్ణభగవానుడు చెప్పిన భగవత్‌గీతోపదేశాన్ని శనివారం దుర్గమ్మ వారి ఆలయంలో కళావేదికపై ఉపద్రష్ట గంగాధర్ అందించారు. విజయవాడకు చెందిన గంగాధర్ తన 3 సంవత్స రాల ప్రాయం లోనే దుర్గమ్మవారి ఆలయంలోనే గీతా ప్రవచనం ప్రారంభించడం విశేషం. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజ రుగ్మతలు, పరిస్థితుల ప్రభావాలను ఎదుర్కొనే సామర్థ్యం ఒక భగవద్గీత పఠనంతోనే సాధ్యమని ఆయన ఉపదేశించారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి కంకిపాడుకు చెందిన పి శ్రీనివాసరావు, సత్యవతిల పేరిట రు.1లక్ష 1వేయి 116ల విరాళం శనివారం ఆలయాధికారులకు వారి కుటుంబసభ్యులు అందించారు. దాత కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు తదుపరి వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య!

## ఐ లవ్ యు నాన్న..ఐ మిస్ యు నాన్న.. అంటూ లేఖ

**గంగవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన ఇంటర్ చదువుతున్న ఎస్ఎస్ యోగేష్(17) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది.ఐ లవ్ యు నాన్న..ఐ మిస్ యు నాన్న అంటూ ఓ లేఖ రాసి దయచేసి ఈ లెటర్‌ను మా నాన్నకు ఇవ్వండి అంటూ ఆపై విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం పలువురిని కంటతడి పెట్టించిన సంఘటన ఇది.గంగవరం అర్బన్ సిఐ ప్రసాద్ కథనం మేరకు వివరాలిలా..కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన సుబ్రమణ్యం మొదటి భార్య కుమారుడు యోగేష్ మండలంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం చదువుతున్నాడు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12న ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది.ఈ ఫలితాల్లో యోగేష్ మూడు సబ్జక్టులలో ఫెలవ్వడంతో ప్రైవేటు కళాశాల ప్రాంగణంలోని హాస్టల్‌లోనే ఉంటూ సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి చదువుకుంటున్నాడు.

# సిక్కింలో విరిగిపడిన కొండచరియలు

## చిక్కుకుపోయిన 1000 మంది పర్యాటకులు

**గ్యాంగ్‌టక్, ఏప్రిల్ 26:** ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్‌చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురువారం భారీ కొండ చరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు. కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



# బందర్ అబ్బాస్ పోర్టులో భారీ పేలుడు

**టెహ్రాన్, ఏప్రిల్ 26:** ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ నగరంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. ఈ పేలుడులో ఇప్పటివరకు 406 మంది గాయపడినట్లు సమాచారం. వారందరినీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బందర్ అబ్బాస్ నగరంలోని రాజాయ్ ఓడరేవులో ఈ పేలుడు చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. పేలుడుతో పెద్ద ఎత్తున పొగ ఈ ప్రాంతాన్ని కమ్మేసింది. రాజాయ్ ఓడరేవు ఇరాన్ ఓడరేవుల్లో ఒకటి. పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తో అనుబంధంగా ఉన్న సినా కంటైనర్ యార్డ్‌లో శనివారం పేలుడు జరిగిందని ఇరాన్‌కస్టమ్స్ అథారిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. పేలుడు కారణంగా ఓ భవనం కుప్పకూలిపోయింది. ఇరాన్ స్టేట్ టెలివిజన్ ప్రాథమిక నివేదిక ప్రకారం సంఘటనా స్థలంలో మండే గుణం ఉన్న పదార్థాలు ఉన్నాయని, నిల్వలో నిరక్ష్యం వహించడమే ఈ పేలుడుకు కారణమని పేర్కొంది. పోర్టులో జరిగిన ఈ భారీ పేలుడు కారణంగా ఓ భవనం కూలిపోయిందని తెలుస్తున్నది. కిలోమీటర్ల దూరం పాటు భవనాల కిటికీలు ధ్వంసమయ్యాయి. పలు భవనాలు దెబ్బతిన్నట్లు సమాచారం.




# మానస్‌సరోవర్ యాత్రకు రిజిస్ట్రేషన్లు షురూ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కైలాస మానససరోవర్ యాత్ర ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు కొనసాగుతుందని విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ ఏడాది 50 మంది యాత్రికుల ఐదు బ్యాచ్‌లు ఉత్తరాఖండ్ నుంచి లిపులేఖ్ పాస్ మీదుగా యాత్రకు వెళ్తాయని పేర్కొంది. మరో 50 మంది పర్యాటకుల పది బ్యాచులు సిక్కిం నుంచి నాథు లా పాస్ మీదుగా ప్రయాణిస్తాయని పేర్కొంది. ఆసక్తి ఉన్న వారు యాత్ర కోసం దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్, ర్యాండమైజ్, జండర్ బేస్డ్ విధానంలో ఎంపిక చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో యాత్ర నిర్వహించనున్నారు. కొవిడ్ మహమ్మారి కారణంగా 2020 నుంచి కైలాస మానస సరోవర యాత్ర నిర్వహించని విషయం తెలిసిందే. ఈ సారి నిర్వహించనున్న యాత్రపై ద్రవ్యోల్బణం ప్రభావం పడే అవకాశం ఉన్నది. కైలాస మానస సరోవర్ యాత్ర కోసం పర్యాటకులు కుమావున్ మండల్ వికాస్ నిగమ్ కి రూ.35 వేలకు బదులుగా రూ.56 చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ప్రయాణం, వసతి, ఆహారం తదితరాల కోసం వికాస్ నిగమ్ వెచ్చిస్తుంది. దాంతో పాటు వైద్య పరీక్షలు, చైనా వీసా, పోర్టర్, టిబెట్ అటానమస్ రీజియన్, చైనా బోర్డర్ ఫీజులను ప్రత్యేకంగా చెల్లించాల్సి ఉంటుంది. కుమావున్ మండల్ వికాస్ నిగమ్ లిపులేఖ్ పాస్ ద్వారా కైలాస్ మానస సరోవర్ యాత్ర కోసంఏర్పాట్లు చేస్తుంది. ఈ సారి రిజిస్ట్రేషన్‌తోపాటు, యాత్రికులు ఆహారం, ప్రయాణం, వసతి కోసం కేఎంవీఎన్‌కు రూ. 56వేలు చెల్లించాలి. ఈ యాత్ర ఢిల్లీ నుంచి ప్రారంభమై ఫితోర్‌గఢ్‌లోని లిపులేఖ్ పాస్ ద్వారా యాత్ర సాగుతుంది. యాత్ర తొలి బృందం జూలై 10న లిపులేఖ్ పాస్ ద్వారా చైనాలోకి ప్రవేశిస్తుంది.

# ఉగ్రదాడిపై దర్యాప్తునకు మేం సిద్ధమే..

## పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** పహల్గాం దాడి తరువాత భారతదేశానికి ప్రపంచ దేశాల మద్ధతు పెరుగుతోంది. దీనితో పాకిస్థాన్‌పై క్రమంగా ఒత్తిడి పెరుగుతోంది. దీనితో ఇప్పటి వరకు మౌనంగా ఉన్న పాకిస్థాన్ ప్రధానమంత్రి షహబాజ్ షరీఫ్ నోరు మెదిపారు. పహల్గాం దాడిపై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అక్కడితో ఆగకుండా ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్థాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్, భారత్‌పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల గురించి మాట్లాడారు. "జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల ఓ విషాదకర ఘటన జరిగింది. దీంతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఈ ఉగ్రదాడిపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తునకు మేము సిద్ధంగా ఉన్నాం. శాంతికే మేము ప్రాధాన్యత ఇస్తాం అని షరీఫ్ అన్నారు. ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్న విషయాన్ని దాచిపెట్టి, ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ పరోక్షంగా స్పందించారు. "మా దేశ భద్రత, సార్వభౌమత్వం విషయంలో ఎన్నటికీ రాజీపడం. ఎలాంటి ముప్పునైనా ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ, ఇండియా ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఇలాంటి చర్యలతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. మేము చర్చల ద్వారానే ఈ సమస్యను పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేశారు. ఇప్పటికే పలువురు పాక్ మంత్రులు భారత్‌పై తమ అక్కసు వెళ్లగక్కిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది ప్రాణాలను బలితీసుకుని నరమేధం సృష్టించారు. పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫోర్స్ ఈ దాడులకు పాల్పడినట్లు ప్రకటించుకుంది. దీంతో సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు ఆంక్షలు విధించింది. పాక్ పౌరులు తక్షణమే భారత్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశించింది. దీనితో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

# ఉగ్రమూకల రహస్య స్థావరం ధ్వంసం

## భారీగా మందు గుండు సామగ్రి స్వాధీనం



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** పహల్గాం ఘటనతర్వాత ఉగ్రమూకలను పట్టుకునేందుకు భద్రతా దళాలు గాలింపు ముమ్మరంచేసాయి. ఇందులో కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదుల రహస్య స్థావరాన్ని భద్రతా దలాలు గుర్తించి ధ్వంసంచేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆప్రాంతంనుంచి భారీగా ఆయుధాలు మందుగుండుసామగ్రిని స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. ఉగ్రస్థావరాలు ఉన్నాయని నిర్దిష్ట నిఘా వర్గాల సమాచారం మేరకు ఉత్తర కశ్మీర్ జిల్లాలోనిసెడోరి నాలా అటవీప్రాంతంలో భద్రతా దళాలు సోదాలునిర్వహించాయి. దీనితో ఈప్రాంతంలో కుట్రలు చేస్తున్నట్లు అనుమానాలు రావడంతో సైన్యం వారి స్థావరాలను ధ్వంసంచేయడం ఉగ్రవేటలో మరో భాగమని చెపుతున్నారు. పహల్గాం దాడి తర్వాత రాష్ట్రం అంతటా మిలిటెంట్లకోసం జల్లెడ పడుతున్నారు. కుల్గాం ఇల్లాలో ఉగ్రవాదులతోకలిసి పనిచేస్తున్న ఇద్దరిని భద్రతా దళాలు శనివారం అరెస్టు చేసాయి. ఖైమోహ్ ప్రాంతంలో వీరిని అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపాయి. అయితే వారిపేర్లు ఇతర వివరాలు మాత్రం వెల్లడించలేదు.

# నిరసనకారుల గొంతు కోస్తానని సంజ్ఞలు చేసిన పాక్ ఆఫీసర్







**లండన్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది మరణించడంపై భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను పాకిస్థాన్ అధికారి బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. శుక్రవారం లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల ప్రవాస భారతీయులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సుమారు 500 మంది బ్రిటీష్ హిందువులు ఇందులో పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిని వారు ఖండించారు. ఉగ్రవాదం, పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ మద్దతు ఇస్తోందని విమర్శించారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగాలని డిమాండ్ చేశారు. అక్కడ దేశ భక్తి గీతాలు ప్లే చేశారు. కాగా, లండన్‌లోని పాకిస్థాన్ హైకమిషన్‌లో ఉన్న ఆ దేశ ఆర్మీ, ఎయిర్ అడ్వైజర్ కల్నల్ తైమూర్ రహత్ ఈ సందర్భంగా భారతీయ నిరసనకారులను బహిరంగంగా బెదిరించాడు. గొంతు కోస్తామన్నట్లుగా సంజ్ఞ చేశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్మీ అధికారి తీరుతోపాటు ఆ దేశంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# కారు చోరీచేసి మళ్లీ అదే యజమానికి అమ్మకం



**లండన్, ఏప్రిల్ 15:** బ్రిటన్‌లోని వెస్ట్ మిడ్‌లాండ్స్ ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఈవాన్ వాలెంటైన్‌కు చెందిన నల్ల రంగు హోండా సివిక్ కారును ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇంటి ముందు పార్క్ చేసి ఉంచగా గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసినా, అధికారులు కారు తిరిగి దొరికే అవకాశాలు చాలా తక్కువ అని నిరాశ వ్యక్తం చేశారు. అయితే అదృష్టం కొద్దీ బీమా కంపెనీ నుండి పూర్తి పరిహారం అందింది. దీనితో తనకు ఎంతో ఇష్టమైన అదే మోడల్, అదే రంగు హోండా సివిక్ కారును మళ్లీ కొనాలని ఈవాన్ నిర్ణయించుకున్నారు. కొద్ది రోజుల తర్వాత ఆన్‌లైన్ కార్ సేల్స్ ప్లాట్‌ఫామ్‌లో బ్రౌజ్ చేస్తుండగా, అచ్చం తన పాత కారులాంటి ఒక వాహనం కనిపించింది. రూపం, రంగు, మోడల్ అన్నీ కూడా ఏ మాత్రం తేడా లేకుండా ఉండటంతో ఆ వాహనాన్ని సుమారు రూ. 22 లక్షల కు కొనుగోలు చేశారు. కారు ఇంటికి వచ్చాక మొదటిదైన ఆనందం కనిపించినా, క్రమంగా కొన్ని అనుమానాలు ఈవాన్ మదిలో మొదలయ్యాయి. కారులో ఉన్న పాత వస్తువులు టెంట్ మేకు, క్రిస్మస్ చెట్టు ఆకులు, చాక్లెట్ రేపర్లు అతడికి చాలా పరిచయంగా అనిపించాయి. ఇవన్నీ గతంలో తన కారులో వదిలిపెట్టినవే అని గుర్తుకు వచ్చాయి. ఈ అనుమానంతో కారులోని శాటిలైట్ నావిగేషన్ సిస్టమ్ హిస్టరీని చెక్ చేసిన ఈవాన్, అక్కడ తన పాత చిరునామాలు, ప్రయాణ మార్గాలు కనిపించటంతో షాక్‌కు గురయ్యారు. తాను కొత్తగా కొనుక్కున్నది అసలు కొత్త కారు కాదని తాను పోగొట్టుకున్నకారునే మళ్లీ కొనుక్కున్నట్లు గ్రహించాడు. ఒకవైపు మళ్లీ తన కారును తిరిగి పొందిన ఆనందం, మరోవైపు దొంగల చేతిలో మోసపోయిన బాధ ఆతడిని గందరగోళంలోకి నెట్టేసాయి. దొంగలు కారు నంబర్ ప్లేట్‌ను మార్చి, మైలేజీని ఫేక్ చేసి, అసలు వివరాలు దాచిపెట్టి దానిని రీసెల్ చేయడంతో తన కారును ఈవాన్ గుర్తించలేకపోయాడు. కారు పోయి నదానికంటే చోరీకి గురయిన తన కారును తిరిగి తానే 22 లక్షలకు కొనుగోలు చేయడంతో సొమ్ముపోయిందని తల పట్టుకున్నాడు.

# సరిహద్దుల్లో కవ్విస్తున్న పాక్ జవాన్లు



**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నియంత్రణ రేఖ వెంట మరోసారి కాల్పుల కలకలం రేగింది. రెచ్చగొట్టే ధోరణితో పాక్ ఆర్మీ కాల్పులకు తెగబడింది. వెంటనే భారత సైన్యం అప్రమత్తమై ప్రతిదాడులు జరిపింది. సమర్థంగా తిప్పికొట్టింది. ఏప్రిల్ 2526 అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు శనివారం వెల్లడించారు. నియంత్రణ రేఖ వెంబడి పలు పోస్టుల నుంచి పాక్ ఆర్మీ కాల్పులు జరిపినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదని, ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడించారు. ఏప్రిల్ 24, 25 అర్ధరాత్రి వేళ కూడా పాక్ ఎల్‌ఓసీ వద్ద కాల్పులు జరిపింది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. దీంతో ఆ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కుతోంది. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కనబెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది. అలాంటి పరిణామాల వేళ సరిహద్దుల్లో కాల్పులు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. మరోవైపుస పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు శుక్రవారం ప్రార్థనల అనంతరం ప్రదర్శనలుచేపట్టారు. చేతికి నల్లరంగు బ్యాండ్లు ధరించి నిరసన తెలిపారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజా దాడి నేపథ్యంలో పాక్‌పై దౌత్యపరంగా, సైనిక పరంగా కఠిన చర్యలకు ఉపక్రమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మరోవైపు పహల్గాంలో దాడికి పాల్పడిన వ్యక్తు లు తమను తాము ముస్లింలుగా చెప్పుకొం టున్నప్పటికీ వారి చర్య ఇస్లామ్ మతానికి పూర్తి విరుద్ధమైనదని దిల్లీలోని చారిత్రక జామా మసీద్ షాహీ ఇమామ్ సయ్యద్ అహ్మద్ బుఖారీ వ్యాఖ్యానించారు.



# పాక్‌పై సొంత పౌరులే జోకులు..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని నిర్ణయించుకుంది. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాక్ రక్షణ మంత్రి మాట్లాడుతూ సింధూ నదిలో ప్రతి చుక్కా తమదేనని, భారత్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. భారత్ తమకు నీళ్లు ఆపేస్తే నదుల్లో మళ్లీ రక్తం పారుతుందని మరో నేత హెచ్చరించారు. కాగా వారి మాటలపై స్పందిస్తూ పాక్ నెటిజన్లు తమ ప్రభుత్వంపై అసంతృప్తిని తెలిపేలా జోకులు పేల్చుతున్నారు. భారత్ తీసుకున్న పలు చర్యలపై నెటిజన్లు స్పందిస్తున్నారు. ఓ వ్యక్తి స్నానం చేస్తున్న సమయంలో నీళ్లు ఆగిపోయిన ఫొటోను షేర్ చేస్తూ 'సబ్బు కళ్లల్లోకి వెళ్లింది.. భారత్ నీళ్లవదులు' అని నెటిజన్ రాసుకొచ్చారు. పాకిస్థాన్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తూ ఓ నెటిజన్ పేపర్‌బోర్డుతో తయారుచేసిన ఫైటర్ జెట్ లాంటి నిర్మాణంతో తయారుచేసిన మోటార్‌సైకిల్‌ను నడుపుతున్న పాక్ వ్యక్తి ఫొటోను షేర్ చేశారు. అలాంటి మరికొన్ని కొన్ని సరదా మీమ్స్ ఇవి..

'మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం రోజూ చంపేస్తోంది. లాహోర్ తీసుకుంటారా? అరగంటలో అక్కడేమీ లేదని తిరిగి ఇచ్చేస్తారు'

'భారత్.. పాకిస్థాన్‌ను స్వాధీనం చేసుకోవాలని అనుకుంటోంది. అదే జరిగితే ప్రజలపై డబ్బు ఖర్చు చేయడానికి, ప్రపంచ దేశాలను రుణ మాఫీలు చేయమని అడిగే అవసరం ఇక్కడి ప్రభుత్వానికి ఉండదు'.

# వాటికన్‌లో ట్రంప్, జెలెన్‌స్కీ భేటీ.. సానుకూలంగా చర్చలు



**వాటికన్, ఏప్రిల్ 26:** వాటికన్‌సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంతిమయాత్ర ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ దేశాల అధినేతలు, ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరయ్యారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కాసేపు సమావేశమైనట్లు అధికారులు పేర్కొన్నారు. యుద్ధం ముగింపు, ఖనిజాల ఒప్పందం మొదలైన విషయాల గురించి వారి చర్చించినట్లు, ఇద్దరి మధ్య చర్చలు సానుకూలంగా సాగాయని అధ్యక్ష కార్యాలయాలు వెల్లడించాయి. అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌నకు, జెలెన్‌స్కీకి వాగ్వాదం జరిగిన తర్వాత వారు కలవడం ఇదే మొదటిసారి. ఇటీవల యుద్ధం ముగింపు గురించి ట్రంప్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఓ ఒప్పందానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పోప్ అంత్యక్రియల కార్యక్రమంలో వీరిద్దరు ఒకే దగ్గర కూర్చోకపోవడంతో వీరి మధ్య ఇంకా మనస్పర్థలు ఉన్నాయన్న వార్తలు వచ్చాయి. వీటిపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చియుంగ్ స్పందిస్తూ.. కార్యక్ర మంలో ఫ్రెంచ్ అక్షర క్రమంలో అంత్యక్రియలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాటు చేశారని అంతకుమించి వేరే కారణం లేదని స్పష్టతనిచ్చారు. శుక్రవారం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని అన్నారు. ఒబామా హయాంలోనే సబ్‌మెరైన్లను రష్యా అక్కడ మోహరించిందని తెలిపారు. ఆ ప్రాంతం రష్యాతో ఉన్న విషయాన్ని జెలెన్‌స్కీ సహా ప్రతిఒక్కరూ త్వరలో అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలను అడ్డుకుంటూ జెలెన్‌స్కీ యుద్ధాన్ని పొడిగిస్తున్నారని ఆరోపించారు. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదు వేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు.

# గుజరాత్‌లో 450 మంది అక్రమ బంగ్లా శరణార్థులు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 26:** గుజరాత్‌లో అక్రమంగా ఉంటున్న సుమారు 450 మంది బంగ్లాదేశీ శరణార్థులను అరెస్టు చేశారు. అహ్మదాబాద్ సిటీలో నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ ద్వారా వీళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ తెల్లవారుజామున పోలీసులు నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టినట్లు క్రైం బ్రాంచ్ డీసీపీ అజిత్ రాజియాన్ తెలిపారు. చాలా వరకు బంగ్లాదేశ్‌కు చెందిన శరణార్థుల్ని పట్టుకున్నామని, వాళ్లను దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ సరైన డాక్యుమెంట్లు లేకపోతే వాళ్లను డిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు, ఎకనామిక్ అఫెన్స్ వింగ్, ఆరో జోన్‌తో పాటు హెడ్‌క్వా ర్టర్స్‌కు చెందిన పోలీసులు ఈ కూంబింగ్ ఆపరే షన్‌లో పాల్గొన్నారు. కాంకరియా ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆ అక్రమ వలసదారుల్ని బంధిం చినట్లు తెలిపారు. సూరత్‌లో కూడా గత రాత్రి కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఎస్‌ఓజీ, డీసీబీ, ఏహెచ్‌టీయూ, పీసీబీ సిబ్బంది ఆపరేషన్ నిర్వహించింది. దాదాపు వంద మందికిపైగా బంగ్లాదేశీలను అరెస్టు చేశారు. అక్ర మంగా ఇండియాలోకి ప్రవేశించిన బంగ్లాదేశీలు ఫేక్ డాక్యుమెంట్లతో సూరత్‌లో నివసిస్తున్నట్లు తెలిసింది. విచారణ తర్వాత అందర్నీ బం గ్లాదేశ్‌కు పంపనున్నట్లు స్పెషల్ ఆపరేషన్స్ గ్రూపు డీసీపీ రాజ్‌దీప్ సింగ్ నాకుం తెలిపారు.

# భారత్‌కు కోడలిని..ఇక్కడే ఉంటా..

## సీమా హైదర్



**లక్నో, ఏప్రిల్ 26:** భారత్‌లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సీమా హైదర్ విజ్ఞప్తి చేశారు. తాను ఖచ్చితంగా పాక్ కూతురినే అయినప్పటికీ ప్రస్తుతం భారత్‌కు కోడలినని ఈ క్రమంలో భారత్‌లో ఉండనివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంది. సార్క్ వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే భారత్‌కు వచ్చిన వారంతా వారంలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఆ తర్వాత సీమా హైదర్‌ను పాక్‌కు పంపాలనే డిమాండ్ మొదలైంది. వైరల్ అవుతున్న వీడియోలో సీమా హైదర్ మాట్లాడుతూ 'నేను పాక్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఇప్పుడు వారి ఆశ్రయంలో ఉన్నానని మోదీ జీ, యోగి జీకి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను పాకిస్తాన్ కూతురిని, కానీ ఇప్పుడు నేను భారత్ కోడలిని. నన్ను ఇక్కడే ఉండనివ్వండి' అని పేర్కొంది. సచిన్ మీనాను వివాహం చేసుకున్న తర్వాత తాను హిందూ మతాన్ని స్వీకరించానని హైదర్ తెలిపింది. గ్రేటర్ నొయిడా నివాస సచిన్ మీనాతో ఆన్‌లైన్ పబ్‌జీ గేమ్ ద్వారా కనెక్ట్ అయ్యింది.

# అయోధ్య భక్తులకోసం భారీ ఓపెన్ పార్కింగ్

**అయోధ్య, ఏప్రిల్ 25:** అయోధ్య రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు శుభవార్త. ఐదు అంతస్తుల భవన సముదాయంలో భక్తుల సౌలభ్యం కోసం ఆధునిక ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మించాలని ఉత్తర్‌ప్రదేశ్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. మంఝా జంతారా సమీపంలోని 35 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ పార్కింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ పార్కింగ్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ మోడ్ కింద నిర్మితమవ్వనుంది. ఈ ప్రాజెక్టును ప్రజా పనుల శాఖకు చెందిన సీడీ2 యూనిట్ నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్ ఖర్చు అంచనా రూ.16,557 కోట్లు. అయోధ్యలో ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల భక్తుల రద్దీని అరికట్టడం సులువు అవుతుందని అధికారులు భావిస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నిర్వహణ కూడా ఈజీ అవుతుందని యోచిస్తున్నారు. శ్రీరాముడి ఆలయం ప్రారంభోత్సవం తర్వాత అయోధ్యకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రతిరోజూ లక్షలాది మంది రామయ్య దర్శనం కోసం వస్తున్నారు. దీంతో అయోధ్యలో పార్కింగ్, ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవడం పెద్ద సవాలుగా మారింది. ఈ ఓపెన్ సర్ఫేస్ పార్కింగ్ నిర్మాణం వల్ల అయోధ్యలో ట్రాఫిక్ తగ్గుతుంది. అలాగే భక్తులు తమ వాహనాలను సురక్షితంగా, క్రమపద్ధతిలో పార్క్ చేసుకోవచ్చు. ఈ పార్కింగ్ ప్రాజెక్ట్ స్థానిక వ్యాపారాన్ని కూడా పెంచుతుంది. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 475 వాహనాలను పార్క్ చేయవచ్చు. ఇందులో చిన్న, పెద్ద వాహనాలకు ప్రత్యేక ప్రాంతాలను కేటాయించనున్నారు. ఐదు అంతస్తుల భవనంలో పార్కింగ్ స్థలంతో పాటు రెండు వసతి గృహాలు, 13 దుకాణాలు ఉంటాయి. దుకాణాల్లో స్థానిక ఉత్పత్తులు, ప్రసాదం, ఇతర వస్తువులను విక్రయిస్తారు. ఈ ప్రాజెక్టును ఈపీసీ మోడ్ కింద పూర్తి చేస్తారు.

# పక్కాగా వారపు సంతలో షెడ్లు నిర్మిస్తాం

- హోం మంత్రి అనిత..
- వారపు సంతను పరిశీలించిన హోంమంత్రి, జిల్లా కలెక్టర్!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన నక్కపల్లి వారపు సంతను అందమైన రీతిలో అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 15 రోజుల క్రితం ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురై వ్యాపారస్తులకు సంబంధించిన పాకలు ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమైన విషయం పాఠకులకు తెలిసినదే.! నక్కపల్లి వారపు సంతను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో నక్కపల్లి వచ్చిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ లు కలిసి మత్య శాఖ ఏడి ప్రసాద్ లతో కలిసి శనివారం పరిశీలించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్ నక్కపల్లి వారపు సంతను సందర్శించేందుకు వచ్చిన హోం మంత్రి వంగలపూడి అనిత,అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ లకు పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా సంత నిర్వాహకులు దేవవరపు కొండలరావు (గొల్ల), కొప్పిశెట్టి కొండబాబు ,వీసం రాజు తదితరులు వ్యాపారానికి వచ్చే వ్యాపారస్తులు పరిస్థితులు వారికి వివరించారు. స్పందించినవారు నక్కపల్లి వారపు సంత అగ్ని ప్రమాదానికి గురవడం చాలా బాధాకరమైన విషయమని హోం మంత్రి అనిత అన్నారు. స్పందించిన ఆమె జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. రైతు బజార్ తరహాలో షెడ్లు నిర్మించే దిశగా ప్రణాళికలు షెడ్ల నిర్మాణం, ఇతర సౌకర్యాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంతకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను ఏ స్థాయిలో షెడ్లు నిర్మాణం చేపట్టాలి అనేది పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సిద్ధం చేసి పంపించాలని వారికి ఆదేశించారు. వ్యాపారస్తులకు అనుకూలంగా ఇప్పటికే మండల పరిషత్ నుంచి కొన్ని పనులు చేపట్టామని ఎండిఓ దెందుకూరు



సీతారామరాజు మంత్రి కి వివరించారు. ఆమెతోపాటు సంతను పరిశీలించిన వారిలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పాయకరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, మీగడ సత్యనారాయణమూర్తి, వెలగా సుధాకర్, చినతాతరావు, దార్ల కృష్ణ, తోలేటి శ్రీను,కొప్పిశెట్టి జగదీష్ ,పిక్కి కుర్లయ్య, అల్లాడ తాతారావు, గోసల శ్రీకాంత్, పిక్కి గంగరాజు, కోదండరావ్, సిరిపిల్లి అప్పలరాజు, కురందాసు కొండబాబు, గణేష్, గింజల శ్రీనివాసరావు ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, వీఆర్వో కామరాజు, నక్కపల్లి ఈవో మూర్తి ఉన్నారు.

# గంజాయి కేసులో 5గురు నిందితులు అరెస్ట్

- సుమారు రూ.6 లక్షల విలువైన 122 కేజీల గంజాయి స్వాధీనం
- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, 26 ఏప్రిల్, ప్రభాత వార్త :**

అనకాపల్లి రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా కేసులో 5గురు నిందితులను అరెస్ట్ చేసి, వారివద్ద నుండి 122 కిలోల గంజాయి, 5 మొబైల్ ఫోన్లు, ఒక ఆటో, ఒక మోటార్ సైకిల్, రూ.1,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం సంపత పురం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టిన అనకాపల్లి రూరల్ పోలీసులు, ఒక మోటార్ సైకిల్ ను ఆపాలని ప్రయత్నించగా, సదరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారని అన్నారు. పోలీసు సిబ్బంది వెంటనే స్పందించి వారిని అదుపులోకి తీసుకున్నారని, వారు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే వెనుక వస్తున్న పసుపు రంగు ఆటోను తనిఖీ చేసి, ఆటో టాప్ లో దాచిన 3 బ్యాగుల్లో 122 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆటోలో పోలీసులకి అనుమానం రాకుండా గంజాయిని బయటకు కనబడకుండా సదరు ఆటో టాప్ లోపల దాచి, పాసెంజర్ ఆటో మాదిరిగా ఇద్దరు మగ, ఒక మహిళని పాసెంజర్ లుగా కూర్చోబెట్టి వస్తుండగా, అట్టి ఆటోను పట్టుకొని క్షుణ్ణంగా తనిఖీ చేయగా అందులో 03 బ్యాగులు ఉన్నాయని, రెండు బ్యాగులో 20 పాక్కెట్స్ చొప్పున 40 పాక్కెట్స్ మరొక బ్యాగులో 21 పాక్కెట్స్ మొత్తం 61 పాక్కెట్స్ ఉన్నాయని, ఒక్కొక్క ప్యాకెట్ సుమారు 2 కేజీలు చొప్పున మొత్తం 122 కేజీల గంజాయి కలదని చెప్పారు. ప్రధాన నిందితుడు ప్రశాంత్ గతంలో కూడా చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బురియా పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో 2022లో అరెస్టు కావడం జరిగిందని, జనవరి 2025లో జైలు నుండి విడుదలైన తర్వాత, అప్పటి కోర్టు కేసుకు ఖర్చైన డబ్బును తిరిగి సంపాదించడానికి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించే ఉద్దేశ్యంతో మళ్లీ గంజాయి రవాణాకు పాల్పడ్డాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లా నుండి గంజాయిని తరలించి, విశాఖపట్నం రైల్వే స్టేషన్ వరకు తరలించాలని ప్రణాళిక రూపొందించి, సహచరులను కూడగట్టాడని తెలిపారు. ఈ కేసులో నిందితుల అరెస్టుకు, గంజాయి స్వాధీనం చేసుకోవడానికి కృషి చేసిన అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, అనకాపల్లి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ జి.రవి కుమార్, ఎస్సై బి.మల్లిఖార్జున రావు దేవరపల్లి పిఎస్ షాహీద్, రోలుగుంట పీఎస్ కె.ఆంజనేయులు, పీసీ బి.ఉమమహేశ్వర రావు, కశింకోట పిఎస్ లను జిల్లా ఎస్పీ అభినందించారు. వారిని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రాలు మరియు నగదు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ ఎం.శ్రావణి, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్, ఇతర పోలీస్ అధికారులు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంజనీర్ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఎంతో అవసరం :అవంతి శ్రీనివాస్

**మాకవరపాలెం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

ఇండస్ట్రీ కనెక్ట్ క్యాంపస్ రిక్రూట్మెంట్ గేమ్ ప్లాన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం వలన గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్ అభివృద్ధి అవుతుందని అవంతి విద్యాసంస్థల చైర్మన్ మాజీ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇండస్ట్రీ కనెక్టుక్యాంపస్ రిక్రూట్మెంట్ గేమ్‌ప్లాన్ కార్యక్రమం నిర్వహించారు. అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి. మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు మట్టిలో లభించే వజ్రాలు వంటి వారిని, వీరికి ఇటువంటి వైజ్ఞానిక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయుట వలన కమ్యూనికేషన్ స్కిల్ అలబడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు సాంకేతిక విద్యపై వృద్ధి చెందాలని 25 సంవత్సరాల క్రితం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నప్పటికీ కమ్యూనికేసిన స్కిల్ లో వెనుక పడడం వలన ఉద్యోగం సాధించడంలో ఇబ్బంది కలుగుతుందన్నారు. ఇటువంటి ప్రత్యేక నిపుణులచే అవగాహన కార్యక్రమం చేపట్టవలన మెలకువలను తెలుసుకొని క్యాంపస్ ఇంటర్వ్యూ లో విజయం సాధించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో నాగవీర్ ఉండవల్లి మాట్లాడుతూ అకాడమిక్స్‌లో మంచి ఉత్తీర్ణత సాధించినప్పటికీ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాన్ని మెరుగు







పరచుకున్నప్పుడే విజయం సాధించ గలుగుతారన్నారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను తూచా తప్పకుండా ఆచరణలో పెట్టినప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారన్నారు. కార్యక్రమంలో కృష్ణ చైతన్య డైరెక్టర్ ఎడ్జ్ మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల్లో సాంకేతి విద్య అభ్యసించిన విద్యార్థి క్యాంపస్ ఇంటర్వ్యూలో నాలుగు నిమిషాల్లో ఇంటర్వ్యూ ఫేస్ చేయాల్సి వస్తుందని అప్పుడే విద్యార్థి సామర్థం అర్థం అవుతుందన్నారు. అక్కడ మీకు విద్యుత్ తో పాటు ఇతర అంశాలను పరిగణలో తీసుకొని కంపెనీలు సెలెక్ట్ చేస్తాయన్నారు.ఇంటర్వ్యూ ఫేస్ చేసే ప్రతి విద్యార్థి చదువుకున్న చదువుతో పాటు తనకున్న పరిజ్ఞానాన్ని ప్రదర్శించవలసి వస్తుందన్నారు.కార్యక్రమంలో అవంతి కళాశాల ప్రిన్సిపల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ 25 ఏళ్ళ క్రితం గ్రామీణ ప్రాంతంలో స్థాపించిన అవంతి కళాశాల వేలమంది ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చిదిద్దిన్నారు.ఎన్ బి ఏ,నాక్,వంటి ప్రామాణిక సంస్థలతో ఉత్తమ రేటింగ్ సాధిస్తూ 2024 లో అవంతి కళాశాల పది సంవత్సరాల పాటు స్వయంప్రతిపతి హోదాను సాధించిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాంకేతిక రంగంలో నూతనదోరణలు సవాళ్లు మానవ వనరుల నిర్వహణ, అభివృద్ధిపై చర్చించేందుకు వేదికగా మారిందన్నారు. అవంతి కళాశాల డీన్‌ఖి ప్లేస్మెంట్ శ్రీనివాస రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్యం శెట్టి శ్రీనివాస రావు చేతులమీదుగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో సుమారు 600మంది విద్యార్థులు, అధ్యాపకులు అవంతి పరిపాలనాధికారి డానియల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

- 950 మంది హాజరు 285 మందికి ఉద్యోగాలు
- విద్యార్థులను అభినందించిన ..ఎంపీ సియం రమేష్
- జాబ్‌మేళాలు యువతకు ఉపయోగకరం.. ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు

**చోడవరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం చోడవరం పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకు సుమారు 950 మంది హాజరవ్వగా వారిలో 285 మందికి నియామక పత్రాలు



అందజేశారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు తదితరులు హాజరై విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి వాటి ద్వారా వివిధ ట్రైనింగ్ కార్యక్రమాలు మెగా జాబ్ మేళాలను నిర్వహించటం వలన స్థానిక నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.జాబ్‌మేళా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారికి నచ్చిన కంపెనీకి ఇంటర్వ్యూకు హాజరై, ఉద్యోగం పొందాలని తెలిపారు. ప్రతిఒక్కరూ స్థానికంగానే కాకుండా ఎక్కడ జాబ్ వస్తే అక్కడ జాయిన్ అయి ఆ ఆదాయంతో కుటుంబాన్ని తీర్చిదిద్దగలరని నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి తెలిపారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఉద్యోగం రాకపోయినా నిరాశ చెందవద్దని, ఈరోజు నిర్వహించిన ఇంటర్వ్యూ అనుభవంతో భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొందుటకు అవకాశం కలదని తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి ఎం రమేష్ మధ్యాహ్నం సమయంలో ఈ కార్యక్రమం లో పాల్గొని ఇంటర్వ్యూ లు నిర్వహిస్తున్న రూమ్స్ వద్దకి వెళ్లి జాబ్ మేళా జరుగు విధానమును పరిశీలించి హెచ్‌ఆర్‌తో,జాబ్‌మేళలో పాల్గొన్న నిరుద్యోగ యువతతో ముచ్చటించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అదికారి గోవిందరావు మాట్లాడుతూ ఈజాబ్ మేళాకు సుమారుగా 23 బహళ జాతీయ కంపెనీలు హాజరయ్యాయని అలాగే 1600 ఖాళీలు వివిధ కంపెనీలో ఉన్నాయని చెప్పారు. ఈరోజు జరుగుతున్న ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు అలాగే ఐటి, డిప్లమో, బీటెక్, బి బి ఏ, ఎం బి ఏ, బి ఏ, బీకాం, బీఎస్సీ కి సంబంధించి ప్రతి ఒక్క నిరుద్యోగి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానికంగా కానీ ఇతర ప్రదేశాల్లో కూడా ఉద్యోగ అవకాసం పొందిన వారు నియామకం పత్రం తీసుకున్న ప్రతివ్యక్తి ఆ కంపెనీలో జాయిన్ అవ్వాలని, అది దూరమా దగ్గర అని చూడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.ఈ జాబ్ మేళాలో 23 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని 945 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరుకాగా 285 మంది వివిధ



కంపెనీ లకు ఎంపిక కావటం జరిగిందని, సుమారు 100 మందికి శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గం ఎంపీపీలు, నాయకులు, కంపెనీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# విత్తనాల భద్రతతో భావితరాలు

**పాడేరు,ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణతో పాటు విత్తనాలను భద్రపరిచి భావితరాలకు ఉపయోగముండేలా కృషి చేద్దామని పద్మశ్రీ అవార్డు గ్రహీత, మిల్లెట్ కిన్ ఆఫ్ ఇండియా రాయి మతి గురియ పిలుపునిచ్చారు. మండలంలోని కిల్లో గుడలో సంజీవిని సంస్థ ఆధ్వర్యంలో పాత విత్తనాల పండుగ కోలాహలంగా జరిగింది. దీనికి ముందుగా పాత విత్తనాలను గిరిజన సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి, మట్టి కుండలతో పల్లకిపై గ్రామంలో డప్పు వాయిద్యాలతో, గిరిజన సంప్రదాయ దింసా ప్రదర్శనతో ఊరేగించారు. అనంతరం మైదాన ప్రాంగణంలో భూమి పూజ ను చేసి, విత్తనాల చెట్టుకు విత్తనాలను శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, సంస్థల ప్రతినిధులు చెట్టుకు కట్టారు. అనంతరం



ఏర్పాటుచేసిన సభా ప్రాంగణంలో ఆమె మాట్లాడారు. విత్తనాల భద్రత ఎంతో విలువైనది అని అన్నారు. యవసేయమే జీవనధారంగా భావించి పాత విత్తనాల సాగును చేపట్టి దేశస్థాయిలో తనకు గుర్తింపు రావడం ఆనందంగా ఉందన్నారు. సంప్ర దాయాలు, ఆచారాలతోపాటు దేశీ విత్తనాల భద్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తే భావితరాలకు ఇవ్వచ్చుని ఆమె అన్నారు. కార్యక్రమంలో సంజీవిని సంస్థ డైరెక్టర్ దేవుళ్ళు, చింతాపల్లి పరిశోధన కేంద్రం ఏడిఆర్ అప్పలస్వామి, ప్రగతి, వాసన్, తదితర సంస్థ ప్రతినిధులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.







## ఉగ్రదాడిని ఖండించిన వాకర్స్

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



జమ్మూకాశ్మీర్ పహలం లో హిందువులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ అనకాపల్లి పరమేశ్వరి పార్కు వాకర్స్ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలు అతి కిరాతకం గా హిందువులని కాల్చి చంపడం దారుణం అన్నారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జగన్మోహన్రావు, శరగడం నూకరాజు, బొడ్డేడ శంకర్రావు, మెల్లేటి నర్సింగరావు, శివాజీ, ఆడారి నూక అప్పారావు, ఆళ్ల మహాలక్ష్మీ నాయుడు ఎండోమెంట్ శంకర్రావు, పెతకం శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారును కలిసిన జనసేన నాయకులు

**వి.మాడుగుల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**



మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తిని జనసేన నాయకులు కలిసారు. శనివారం మాడుగుల శాసనసభ్యుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని వారి స్వగ్రామం వెన్నెల పాలెం లో మర్యాదపూర్వ తెలుసా. మాడుగుల మండల సమస్యల గురించి సత్యనారాయణమూర్తికి వివరించినట్లు మాడుగుల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు గట్రెడ్డి శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు శివాజీ గట్రెడ్డి, దాసరి అచ్యుతరావు, అశోక్ దామరవుతూ తదితరులు పాల్గొన్నారు.

## సియం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం...

**ఎలమంచిలి,ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



నియోజకవర్గం రాంబిల్లి మండలం క్లస్టర్ ఇంచార్జ్ చొడిపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సేవలో అనే పథకం ద్వారా వేట నిషేధ సమయంలో ఇచ్చే మత్స్యకార భరోసాను 20000 పెంచి శనివారం మత్స్యకారులకు భరోసాగా నిలిచినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అధికార ప్రతినిధి సిహెచ్ దేవుడు, యూనిట్ ఇంచార్జ్ నాగేష్, మాజీ సర్పంచ్ చిట్టిబాబు,రాంబిల్లి మండలం మత్స్యకారు నాయకులు పాల్గొన్నారు.

## ఏఎల్ పురం మరిడిమాంబ ఆలయ మొదటి వార్షికోత్సవం

**గొలుగొండ ఏప్రిల్ 26, ప్రభావార్త**



ఏ ఎల్ పురం మరిడిమాంబ అమ్మవారి ఆలయ మొదటి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కలు సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేసి భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ పాటు వైసిపి ముఖ్య నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## యలమంచిలి కోర్టు సముదాయాన్ని పరిశీలించిన జిల్లా జడ్జి

**ఎలమంచిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**



జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు ఎలమంచిలి పట్టణములో గల శిధిలావస్థకు చేరుకున్న కోర్టు సముదాయాన్ని పరిశీలించారు. న్యాయవాదుల్ని స్టాఫ్ ని అన్ని విషయములను అడిగి తెలుసుకున్నారు. పడిపోయిన కోర్టు భవనాలను పూర్తిగా పరిశీలించి కొత్త భవనాలను ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ పి విజయ, బార్ ప్రెసిడెంటు టి సత్యనారాయణ, కార్యదర్శి ఎల్వి రామకృష్ణ, న్యాయవాదులు కూలిసెట్టి శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు, రూరల్ ఎస్సై ఉపేంద్ర, పోలీస్ సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేరు వేరు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనం బస్సు ఢీకొని వ్యక్తి మృతి..

**గొలుగొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



మండలంలో శనివారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒక వ్యక్తి మృతిచెందగా.. మరో వ్యక్తి గాయాలయ్యాయి. కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ ఎల్ పురం సెంటెన్స్ సమీపంలో కృష్ణ దేవి పేట నుండి నర్సీపట్నం వచ్చే రోడ్లో ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి ఆర్టీసీ బస్సు ఢీకొని ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. ఎస్ ఐ తారకేశ్వరరావు అందించిన వివరాలు.. ఎల్ పురం గ్రామానికి చెందిన చిటికెల సూరిబాబు(68) ఇంటి వద్ద నుండి ద్విచక్ర వాహనంపై వస్తు ప్రధాన రహదారులు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక భాగంలో బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. రాజమండ్రి నుంచి నర్సీపట్నం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సులు ఢీ కొట్టిన సంఘటనలో సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడని అన్నారు. కేసు నమోదు చేసి పంచినామాలు నిర్వహించి పోస్టుమార్టంకు నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలించామన్నారు. గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పాత మల్లంపేట పంచాయతీ భీమునిపట్నం వద్ద ఆటో బాల్తపడి ఓ ప్రైవేటు వ్యాపారికి గాయాలయ్యాయి.

## నాటు సారాపై ఉక్కుపాదం - ఎక్సైజ్ సీఐ జయకుర్మారావ్

**చింతపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త.**





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారా పై ఉక్కు పాదం మోపడం జరిగిందని చింతపల్లి ఎక్సైజ్ సీఐజే కూర్మా రావు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం మరియు సేవించడం రవాణా చేయడం వలన కలిగే వంటి వివిధ ఆరోగ్య సమస్యలు ఆరోగ్య ఇబ్బందులపై ఆయన మాట్లాడారు. యువత పై నాటు సారాయి ప్రభావం అత్యధికంగా ఉంటుందని నాటు సారా గాంజా వంటి వాటికి యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. నాటు సారా తయారు చేసిన లేదా సరఫరా చేసిన వారిపై గట్టిగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నాటు సారా రహిత ప్రభుత్వాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దీనిపై ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దారకొండ పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్. హిమబిందు, ఎక్సైజ్ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలి

- వైసిపి మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు డిమాండ్

**కొయ్యూరు ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి నేతలు, వాటిని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని వైసీపీ మండల అధ్యక్షుడు బిడిజన అప్పారావు, ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ ఎద్దేవా చేశారు. గురువారం స్థానిక వైసీపీ నేత నీలాపు సూరిబాబుతో కలిసి మాట్లాడుతూ జి.వో.నెం. 3పై ప్రత్యేక ఆర్డినెన్సు తీసుకువచ్చి గిరిజన స్పెషల్ డిఎస్సీకి కూడా వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెగా డిఎస్సీ పూర్తయ్యాక జివో నెం.3 పై ఆలోచిస్తామని మంత్రి సంధ్యారాణి చెప్పడం ఆదివాసీ యువతను నిరాశకు గురిచేసిందన్నారు.జీ వో నెంబర్ 3 ఉండగా మరొక కొత్త చట్టం తీసుకోస్తామనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. 30 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే మెగా డిఎస్సీ పేరుతో 16,344 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేయటం ఏమిటని ప్రశ్నించారు. ఇందులో మన్యం, అల్లూరి జిల్లాల్లో 889 పోస్టులు ఉంటే గిరిజనులకు దక్కేవి కేవలం 45 పోస్టులేనన్నారు. 1/70 చట్టం పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, ఉద్యోగాల్లో 100 శాతం గిరిజనులకే ఇవ్వాలన్నారు. దానికోసమే గతంలో జివో నెం.3 అమలు చేశారన్నారు. దానిని కోర్టు రద్దు చేశాక ఐదేళ్ళ నుండి ఆందోళనలు చేస్తున్నా ఇప్పటికీ పునరుద్ధరించలేదన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు చేసిన వాగ్దానానికి అతీగతీ లేదన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక డిఎస్సీని ప్రకటించాలన్నారు.

## ఉగ్రవాదులు దాడికి నిరసనగా క్రొవ్వొత్తులతో ర్యాలీ

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

22వ తేదీన జమ్మూ కాశ్మీర్ పహల్ గాన్ విహారయాత్రకు వెళ్లిన 26 మంది భారతీయులనుఉగ్రవాదులు దారుణంగా హతమార్చిన సంఘటనను వ్యతిరేకిస్తూ ఆదివారం యూటీఫ్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, ప్రజలు క్రొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అల్లూరి జంక్షన్ వరకూ ఉగ్రవాదం వద్దు.. శాంతి ముద్దు అంటూ నినాదాలు చేశారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం





8లో

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై

# అవిశ్వాసం తీర్మానం

**74 మంది సభ్యుల మద్దతు -విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్.హరేంధిర ప్రసాద్**





8లో

## స్వర్ణాంధ్ర సాధనలో విశాఖపట్టణమే

# గేమ్ ఛేంజర్



11లో

పీ-4 విధానం ద్వారా ఆర్థిక అసమానతలకు శాశ్వత విముక్తి -హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనే నా అభిమతం, ఆకాంక్ష -వికసిత్ భారత్ విధానాలను తు.చ. పాటిస్తే 2047 నాటికి ప్రపంచంలోనే తెలుగు వారు నెం.1గా ఉంటారు -విశాఖలోని ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు -ఎయిమ్స్‌కు ధీటుగా సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ గా విశాఖ కేజీహెచ్ ను తీర్చిదిద్దుతామని హామీ -విజ్ఞానానికి సాంకేతిక తోడైతే వైద్య రంగంలో మరిన్ని విప్లవాలు సృష్టించవచ్చని ఉద్ఘాటన

# ఏడాది కాలంలో రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు

**కేజీబీవీ జూనియర్ కళాశాల నూతన భవనాల కోసం శంఖుస్థాపన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



నర్సీపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడిలో రూ.164.02 లక్షలు, నాతవరం మండలం మర్రిపాలెంలో రూ.168.03 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాల కోసం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ, ఏకంగా ఏడాది కాలంలో రూ.90 కోట్లతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధుల కేటాయింపుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌ల సహకారం ఎంతో ఉన్నదన్నారు. ప్రతి ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున నిధులు అందితే, నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపేందుకు అవకాశం 8వ పేజీలో

# రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోడీ

**278 నియామక పత్రాలను విశాఖపట్నంలో 15వ రోజ్‌గార్ మేళాలో పంపిణీ చేసిన కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు**



11లో

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రోజ్‌గార్ మేళాలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 51,000కి పైగా యువతకు నియామక లేఖలను పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో ఈ యువతకు కొత్త బాధ్యతలు ప్రారంభమవుతాయని ఆయన నొక్కి చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను, అంతర్గత భద్రతను బలోపేతం చేయడం, ఆధునిక మౌలిక సదుపాయాల నిర్మాణానికి దోహదపడటం, కార్మికుల జీవితాల్లో పరివర్తనాత్మక మార్పులు తీసుకురావడం వారి విధుల్లో భాగమని ఆయన వ్యాఖ్యానించారు. తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తే భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారే ప్రయాణంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని ప్రధానమంత్రి చెప్పారు. యువత తమ విధులను అత్యంత అంకితభావంతో నిర్వహిస్తారని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. యువత సహాయంతో భారతదేశం ప్రపంచంలో డిజిటల్ ఎకానమీ సూపర్ పవర్‌గా అవతరించిందని ఆయన అన్నారు. దేశంలోని 47 వేర్వేరు ప్రాంతాలలో 15వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. మొత్తం 51236 మంది కొత్తగా నియామకం పొందగా, విశాఖపట్నంలో 278 మంది అభ్యర్థులకు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు నియామక పత్రాలను అందజేశారు. దేశ నిర్మాణంలో తోడ్పడాలని భారత ప్రభుత్వపు వివిధ విభాగాలలో, బ్యాంకింగ్ రంగంలో కొత్తగా నియామకాలు తీసుకున్నవారికి విజ్ఞప్తి చేశారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, కలల ఉద్యోగాలను సాధించే ప్రక్రియలో యువత ఎన్నో ఆనందాలను త్యాగం చేస్తారని అన్నారు. అయితే, ప్రభుత్వ సేవ, జీవితపు కొత్త ప్రయాణంలో పెద్ద లక్ష్యాలను సాధించడానికి అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన వారిని కోరారు. యువతకు, సమాజానికి ఆదర్శంగా ఉండాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఉత్తరాంధ్రలోని వెనుకబడిన జిల్లాల అభ్యర్థులనుద్దేశించి కేంద్ర మంత్రి మాట్లాడుతూ, తమను ఉన్నత స్థాయికి తెచ్చిన తమ సమాజ అభివృద్ధికి తోడ్పడాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉత్తరాంధ్రలో అభివృద్ధి చెందడానికి అన్ని వనరులు మరియు అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత సమస్యలు వాటి పరిష్కారాల పట్ల బాగా ఇక్కడి యువతకు అవగాహన ఉందని రామ్మోహన్ నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. వికసిత్ భారత్ నిర్మాణంలో యువతను భాగం చేయడం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక చొరవ అని అన్నారు. ఆశావహులైన యువతను ప్రోత్సహించడానికి ఉద్యోగాల ప్రకటనకు నియామక లేఖల పంపిణీకి మధ్య ప్రక్రియను ఒక సంవత్సరానికి తగ్గించామని చెప్పారు. రోజ్‌గార్ మేళాలు ప్రారంభమైనప్పటి నుండి 10 లక్షలకు పైగా యువతకు నియామక లేఖలు అందాయని ఆయన తెలియజేశారు. డీఓపీటీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వాగత ప్రసంగం చేశారు. కస్టమ్స్ అండ్ జీఎస్‌టి జోన్ చీఫ్ కమిషనర్ సంజయ్ రాఠీ, విశాఖపట్నంలోని కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్ శ్రీధర్, గుంటూరులోని సిజిఎస్‌టి ఆడిట్ కమిషనర్ పి.ఆనంద్ కుమార్, విశాఖపట్నంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, మాదకద్రవ్యాలు (నాసిన్) అదనపు డైరెక్టర్ జనరల్ ఈదర రవికుమార్‌న్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన

# ఆంధ్ర విశ్వ కళా పరిషత్ శతాబ్ధి ఉత్సవాలు



8లో

**ఘనమైన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలి -ఆంధ్ర విశ్వవిద్యాలయం అనేక జీవితాలను సృశించింది -యువ మస్తిష్కాలను మలిచింది -దేశ, ప్రపంచ ప్రగతికి ఏయు దోహదపడింది**



# హై అలెర్ట్ జోన్‌గా విశాఖ

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఉగ్రదాడి నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం- హై అలెర్ట్ జోన్‌గా విశాఖను ప్రకటించింది. ఇటీవల కాశ్మీర్లో ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం అత్యవసర భద్రతా దృష్ట్యా తెలుగు రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలను హై ఎలర్ట్ జోన్‌లుగా ప్రకటించింది. అత్యవసరమైతే మినహా ఆయా ప్రాంతాలకు వెళ్ళవద్దని హెచ్చరించింది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా, కింది 14 ప్రదేశాలను హై-అలర్ట్ జోన్‌లుగా ప్రకటించారు. ఇవి వెంటనే తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుంది. మెరుగైన భద్రతా చర్యలను నిర్ధారించడానికి ప్రత్యేక ఆక్టోపస్ (కౌంటర్ టెర్రరిస్ట్ ఆపరేషన్స్ ఆర్గనైజేషన్) బృందాలు ఈ ప్రాంతాలకు మోహరించ బడతాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, తిరుమల, అలిపిరి తిరుపతి, విశాఖ రైల్వే స్టేషన్, రామకృష్ణ బీచ్, జగదాంబ జంక్షన్, విజయవాడ రైల్వే స్టేషన్, ఎంజీ రోడ్డు, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, హైదరాబాద్, కూకట్‌పల్లి, నాంపల్లి మహాత్మా గాంధీ బస్ స్టేషన్, ట్యాంక్ బండ్ వంటి ప్రాంతాలను హై ఎలర్ట్ జోన్లుగా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో పౌరులు అవసరమైతే తప్ప ఈ ప్రాంతాలను సందర్శించకుండా ఉండాలని సూచించారు. ఈ ప్రదేశాలకు ప్రయాణించడం అనివార్యమైతే, వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని, 8వ పేజీలో

# మత్స్యకార సేవలో కూటమి ప్రభుత్వం

**మత్స్యకారులు రియల్ హీరోలు : హెూం మంత్రి అనిత -మత్స్యకారులకు వేట నిషేధ భృతి పంపిణీ**



8లో

## రాష్ట్ర ముఖ్యమంత్రికి విశాఖ ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం

విశాఖపట్టణం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెంలో జరగనున్న మత్స్యకార సేవలో పథకం కింద వేట నిషేధకాల భృతి నిధుల విడుదల కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం వాయుమార్గం ద్వారా విశాఖపట్టణం విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి స్థానిక నేతల నుంచి అధికారుల నుంచి ఘన స్వాగతం లభించింది. విశాఖపట్టణం జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీభరత్, ప్రభుత్వ విప్‌లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీసీపీ మేరీ ప్రశాంతి, విశాఖ ఆర్డీవో పి.శ్రీలేఖ ఇతర అధికారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన హెలికాప్టర్ ద్వారా శ్రీకాకుళం బయలుదేరి వెళ్లారు.

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై ..

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని విశాఖ జిల్లా కలెక్టర్, ప్రెసైడింగ్ అధికారి ఎంఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం కౌన్సిల్ సమావేశం మందిరంలో డిప్యూటీ మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో విశాఖ జిల్లా కలెక్టర్ ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై జీవీఎంసీ కౌన్సిల్సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సమావేశానికి జీవీఎంసీ కౌన్సిల్ సభ్యులు 63 మంది హాజర య్యారని, ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు 11 మందితో కలిపి మొత్తం 74 మంది సభ్యులు హాజరయ్యారన్నారు, ఈ సమావేశంలో అవిశ్వాస తీర్మానానికి కోరం సరిపోయినందున అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడ మైనదని, 74 మంది సభ్యులు అవిశ్వాసానికి వారి మద్దతును తెలిపారన్నారు. ఎవరు కూడా ప్రతిపాదనవ్యతిరేకంగా గాని, తటస్థంగా గానీ లేరన్నారు. ఈ అవిశ్వాస తీర్మానంపై వచ్చిన మద్దతును అంగీకరించి, తీర్మాణం ఆమోదిండమైనదని, తదుపరి చర్య కొరకు ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.

## హై అలెర్ట్ జోన్‌గా విశాఖ

### 7వ తరువాయి ..

ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తే ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టవచ్చని కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### బిజెపిలో చేరిన పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకట్రావు



విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, ఓబీసీ డిపార్ట్మెంట్ ఇన్చార్జ్, సీనియర్ నాయకుడు మూల వెంకట్రావు శనివారం ఉదయం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. విశాఖ నగరం మురళి నగర్ లో జరిగిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆయనకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. బిజెపి లెజిస్లేటివ్ పార్టీ నాయకుడు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు, జిల్లా పార్టీ ప్రెసిడెంట్ పరుశురాం, బిజెపి సీనియర్ నాయకులు సెయిల్ డైరెక్టర్ కాశి విశ్వనాథ్ సమక్షంలో సుమారు 50 మంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మూల వెంకట్రావు బిజెపిలో చేరారు. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది. ఆర్థికంగా సామాజికంగా బలమైన మూల వెంకటరావు కాంగ్రెస్ పార్టీని వీడటం ఆ పార్టీ శ్రేణులను విస్మయానికి గురి చేసింది సుమారు రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి మూల వెంకట్రావు ఎనలేని సేవలందించారు. పార్టీ అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని తూచా తప్పకుండా అమలు చేశారు. ముఖ్యంగా బీసీ వర్గాల వారికి ఆయన వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చారు. అలాగే సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో మూల వెంకట్రావు అందరికంటే ముందు వరుసలో ఉండేవారు. ఆధ్యాత్మికంగాను ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం వెంకట్రావుకు ఆశించినంతగా మద్దతు ఇవ్వలేదని ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి టికెట్ ఆశించినప్పటికీ పార్టీ అధిష్టానం పట్టించుకోలేదు. అలాగే పార్టీని నడిపించడంలో కాంగ్రెస్ నాయకుల్లో సమన్వయం లేకపోవడం పట్ల గత కొంతకాలంగా ఆయన నిరాశతో ఉన్నారు. పార్టీ మారాలని ఆయన నిర్ణయించుకున్నట్లు తెలిసింది.మూల వెంకటరావు మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు శత్రుమూకల నుండి దేశాన్ని రక్షించగలగే నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని అందుకే బిజెపిలో చేరినట్లు వెల్లడించారు పార్టీ అధిష్టానం తనకు ఏ బాధ్యతలను అప్పగించినా బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## ఫిల్మ్‌నగర్ క్లబ్ కు భూముల్ని కేటాయించాలి

### విశాఖజిల్లా ఇన్‌చార్జి మంత్రికి విజ్ఞప్తి -ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



విశాఖలోని ఫిల్మ్‌నగర్ క్లబ్‌కు ప్రభుత్వం కేటాయించిన భూమిని తక్షణమే అందజేయాలని విశాఖ ఉత్తర నియెఆజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామికి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఓ లేఖ కూడా రాశారు. సినీ పరిశ్రమకు ఉపయోగ పడేలా వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ (వీఎఫ్ఎన్ సీపీ) సొసైటీగా ఏర్పాటైందని, 2014లోఏపీ, తెలం గాణా విడిపోయాక తమకు భూములు కేటాయించాలని ఆ క్లబ్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరినట్లు విష్ణు కుమార్‌రాజు గుర్తుచేశారు. ఈ మేరకు 2016లో 15ఎకరాల భూముల్ని 33ఏళ్లకు కేటాయిస్తూ జీవో 282 విడుదలైందన్నారు. ఆ మెఉత్తం స్థలానికి ఏటా రూ.1.50లక్షలు చెల్లించాలని జీవోలో పేర్కొన్నట్టు తెలి పారు. దీంతో 15ఏళ్లకు గానూ ఆ సొసైటీ రూ.22.50లక్షలు చెల్లించిందన్నారు. భూముల్ని వీఎఫ్ఎన్‌సీసీ కేటాయించాలంటూ కోర్టులో పిల్ కూడా దాఖలైందన్నారు. ఆ తర్వాత 2019లో మరో ఐదెకరాల్ని ప్రభుత్వం కేటాయించిందని, అందుకు రూ.10లక్షల్ని(ఎకరాకు రూ.2లక్షల చొప్పున) సొసైటీ చెల్లించిందన్నారు. ఐదేళ్ల కోసారి ఆ భూములపై ఎన్‌హ్యాన్స్‌మెంట్ చేసుకోవచ్చని ప్రభుత్వ జీవోలో పేర్కొన్నారన్నారు. అయితే గత ప్రభుత్వంలో ఆ భూముల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం& చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు.

### అద్దె భవనంలోనే లావాదేవీలు..


అద్దె భవనంలోనే వీఎఫ్ఎన్‌సీసీ కార్యకలాపాలుజరుగుతున్నాయని 1600మంది సభ్యత్వం తీసుకున్న ఆ సొసైటీలో సుమారు రూ.7కోట్లు వసూలైందని 300మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ జీవోలో లీజు కాలాన్ని స్పష్టం చేయలేదంటూ సాక్ష్యాత్తు విశాఖ జిల్లా కలెక్టర్ 2021లో ముఖ్య కార్యదర్శి కి లేఖ కూడా రాశారని గుర్తు చేశారు. ప్రభుత్వానికి డబ్బు ముట్టజెప్పినందువల్ల తక్షణమే వీఎఫ్ఎన్‌సీసీకి 33ఏళ్ల లీజుకు భూములు కేటాయించాలని కోరారు. పర్యాటకాభివృద్ధి నేపథ్యంలో తక్షణమే ఈ విషయమైదృష్టి సారించాలని తన లేఖలో పేర్కొన్నారు. లేఖ కాపీని ఎంపీ శ్రీభరత్ కు కూడా పంపించారు. ఇదిలా ఉంటే తమ సొసైటీ సభ్యులు, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు ప్రభుత్వానికి లేఖ రాయడంపై వీఎఫ్ఎన్‌సీసీ అధ్యక్షులు ఆర్వీ చంద్రమౌళీ ప్రసాద్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తమసొసైటీకి ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని తక్షణమే అందజేస్తే మరింత అభివృద్ధి చేసే అవకాశాన్ని ఆయన స్పష్టం చేశారు.

## జిల్లాలో 12,138 మందికి రూ.24.27 కోట్ల మత్స్యకార భృతి

### లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "మత్స్యకారుల సేవలో" పథకం 2025-26 కింద జిల్లా నుంచి 12,138 మంది లబ్ధి పొందారు. ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున మొత్తం రూ.24,27,60,000ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం నుంచి నిర్వహించిన మత్స్యకార భృతి నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు, మత్స్యకారులు భాగస్వామ్యం అయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగం, నిధుల విడుదల అనంతరం జిల్లాకు చెందిన లబ్ధిదారులకు మెగా చెక్కును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, ఇతర అధికారుల చేతుల మీదుగా అందజేశారు. మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మత్స్యకార సేవలో కూటమి ప్రభుత్వం..





నక్కపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మత్స్యకారుల సేవలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు పనిచేస్తుందని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌తో కలిసి మత్స్యకారులకు వేట నిషేధిత పరిహారం అర్హులైన మత్స్యకారులకు శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజల చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా మత్స్యకారులకు వేటనిషేధ భృతి ఇరవై వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆ మాట ఈనాడు నిలబెట్టుకున్నామని అన్నారు. ఎప్పుడు మత్స్యకారులు రియల్ హీరోలేనని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కంచుకోట గా ఉండడానికి గల కారణం ప్రధానంగా మత్స్యకారులు, యాదవులేనని వారు ఈనాడు ,ఆనాడు టిడిపి తోనే ఉన్నారని అన్నారు. పాయకరావుపేటలో మత్స్యకారులకు ఎలాంటి కల్మషం ఉండదని సంతోషం వ్యక్తం చేశారు.మత్స్యకారులకు 50 సంవత్సరాలకు ఫించన్ ఇచ్చినది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని అన్నారు. తుఫాను రక్షిత భవనాలు,కమ్యూనిటి హాల్స్,చేపల ఎండబెట్టుకునే ఫ్లాట్ ఫారం,సబ్సిడి ఇంధనం, వలలు, పడవలు ఇచ్చినది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. గత ప్రభుత్వంలో మత్స్యకారులకు అన్యాయం జరిగిందన్నారు. మత్స్యకార మహిళలు చేపలు అమ్మడానికి వీలుగా అడ్డురోడ్డులో షెడ్ నిర్మించడంతోపాటు సముద్రతీర ప్రాంతానికి వెళ్లే రహదారి మార్గాల్లో పక్క రహదారులు నిర్మిస్తామని చెబుతూ మత్స్యకార పిల్లల కోసం ఒక రెషిడెన్సియల్ హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రమల రాకతో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు ఎప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు .జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12,6 44 మంది మత్స్యకారులకు 25.88 కోట్లు పైబడి మత్స్యకార నిషేధిత భృతి అందజేయడం జరిగిందని చెప్పారు. మత్స్యకార గ్రామాల్లో సి ఎస్ ఆర్ ద్వారా కొన్ని పనులు చేపడితే మిగతా పనులు పంచాయతీరాజ్ నిధులు గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపడతామని చెప్పారు. ముందుగా నియోజకవర్గానికి చెందిన మత్స్యకారు నాయకులు బొందు కాశీ విశ్వనాథ్ ,మడత రాంబాబు, గరికిన సింహాద్రి, ఆదిరాజు, గోసల చిన్న తాతారావు, మెరుగు నాగేశ్వరరావు మంత్రి అనిత జిల్లా కలెక్టర్ల దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. అనంతరం ఏడి ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా మత్స్యకార నాయకులు పర్యవేక్షణలో పాయకరావుపేట నియోజకవర్గంలో అర్హులైన మత్స్యకారులకు భృతిని చెక్కు రూపంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శశిదేవి మత్స్యకార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జాస్మి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దండు అచ్యుతరామరాజు ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, టిడిపి మండల శాఖ అధ్యక్షులు జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబు,అమలకంటి అబద్ధం, మత్స్యకార జిల్లా శాఖ అధ్యక్షులు గోసల చిన్న తాతారావు ,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, మత్స్యకార నాయకులు గోసల శ్రీకాంత్, బొంది కాశీ విశ్వనాథ్, వంక రమణ,ఆదిరాజు, మెరుగు నాగేశ్వరరావు, సింహాద్రి ,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవివర్మ, మీగడ సత్యనారాయణమూర్తి, విలియం కేరి, కొప్పిశెట్టి కొండబాబు, రెడ్డి వరహాలు, ఇందుకూరి రవివర్మ, గుణగాల రామకృష్ణ, రమా కుమారి ,చించెలుపు పద్దు ,పిక్కి కోదండరాం, సత్తయ్య, గంగరాజు, ఎరిపిల్లి అప్పలరాజు మడత రాంబాబు, అయినంపూడి అప్పలరాజు, సిరిపిల్లి అప్పలరాజు, కొవ్వూరు గంగాధర్, పళ్ళ రాంబాబు, ఇంచార్జ్ ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, గింజల శ్రీనివాసరావు, ఏడిద సత్యనారాయణ, నియోజకవర్గానికి చెందిన మత్స్యకార నాయకులు తదితరులు ఉన్నారు.

# కెకె రాజుకి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు





విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన నేపధ్యంలో కె కె రాజుని సీతమ్మధారలో గల క్యాంప్ కార్యాలయంలో 54వ వార్డు నుంచి పలువురు వైసీపీ నాయకులు వచ్చి శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈకార్యక్రమలో కడితి చిరంజీవి ఎర్రబెల్లి ప్రసాద్, అచ్యుతరావు, రమణమ్మ, రమేష్, పారన్న, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, రాంబాబు, శంకర్ సుగుణ, చిన్ని, దంతూ సన్యాసిరావు, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన..





విశాఖపట్నం ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఘనమైన వారసత్వం కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయ అభ్యున్నతికి అందరూ సమిష్టిగా కృషి చేస్తూ దీనిని ముందుకు తీసుకువెళ్లాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి అన్నారు. శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకల ప్రారంభ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీచ్ రోడ్ లోని ఏ.యూ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం అనేకమంది జీవితాలను స్పృశించింది అని అన్నారు. యువ మస్తిష్కాలను మలచిన ఘనత ఏయూ సొంతమని చెప్పారు. దేశానికి, ప్రపంచ ప్రగతికి దోహదపడిందని అన్నారు. తనకు ఇక్కడ చెప్పలేనన్ని అపురూప జ్ఞాపకాలు ఉన్నాయని విద్యార్థిగా తన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. విద్యార్థుల కలలను, ఆకాంక్షలను సాకారం చేసిన ఘనత ఆంధ్ర విశ్వవిద్యాలయం సొంతమన్నారు. జ్ఞానంతో పాటు విలువలు ఎంతో అవసరమని చెప్పారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేదిగా ఈ ప్రయాణం నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైన్స్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ సాంకేతికల వృద్ధికి పెట్టుబడిని పెడుతోందని అన్నారు. జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని వివరించారు. విశిష్ట అతిథి ఐఐటి పాలకడ్ డైరెక్టర్ ఏ.శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ సమగ్ర విద్యను అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ప్రాథమిక సూత్రాలు, శాస్త్ర సంబంధ అంశాలపై బలమైన పట్టు సాధించడం ఎంతో అవసరమని, అదే విధంగా సాఫ్ట్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విశ్వవ్యాప్తంగా జరుగుతున్న మార్పులపై యువత దృష్టి సారించాలని, సుస్థిర ప్రగతి కీలకంగా మారుతుందని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా తాను నిలవడానికి గల కారణం, సందర్భాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తనకు పాఠాలు బోధించి తన ఉన్నతికి పాటుపడిన అధ్యాపకులను గుర్తు చేసుకుంటూ నేడు తాను ఇంతటి ఉన్నత స్థానంలో నిలవడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయమే కారణమని అన్నారు. ప్రతి విద్యార్థి జాతీయ విద్యా విధానం డాక్యుమెంటును చదవాలని సూచించారు. పూర్వ విద్యార్థిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రగతికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ దార్శనికుల వారసత్వం, నాయకత్వం ఏయూను నడిపించిందని చెప్పారు. అకడమిక్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఔట్రీచ్ రంగాలలో ఏయూ మరింత పటిష్టంగా పనిచేస్తుందని చెప్పారు. ట్రైనింగ్ ప్లేస్మెంట్ విభాగాలను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. సహ పాఠ్య కార్యక్రమాల ప్రాధాన్యత గుర్తించి విద్యలో భాగం చేస్తామని తెలిపారు. నిబద్ధతతో పనిచేస్తామని ఏడాది పొడుగునా నిర్వహించే శతాబ్ది వేడుకలలో నోబెల్ గ్రహీతలను ఆహ్వానిస్తామని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంపై స్వయంగా తెలుగులో కవితను రాసి చదివి వినిపించారు. విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ దీర్ఘకాలిక లక్ష్యాలను ఏర్పరచుకుంటూ వాటిని సాధించే దిశగా పని చేయాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో ఒక భావోద్వేగా అనుబంధం ఎందరికో ఉందన్నారు. అందరి సహకారంతో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని చెప్పారు. సాంకేతికత అనేక నూతన సవాళ్లను విసురుతోందని, విద్యావ్యవస్థలో దీనికి అనుగుణంగా అవసరమైన మార్పులను తీసుకురావాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో ఎంతో అభ్యున్నతి సాధించాలని, భవిష్యత్తును ఇది శాసిస్తుందని చెప్పారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు నిలయంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పేరుగాంచిందని చెప్పారు. పూర్వ విద్యార్థుల సంఘం చైర్మన్ కె.వి.వి రావు మాట్లాడుతూ ప్రజల జీవితాన్ని మార్చిన వ్యవస్థగా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని చెప్పవచ్చునన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం తరపున వర్సిటీ అభివృద్ధికి పూర్తి సహకారం, తోడ్పాటు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు ప్రసంగించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు సి.హెచ్ శాంతమ్మ, ఆచార్య బి.ప్రసాద్ రావులను ఈ సందర్భంగా వేదికపై ఘనంగా సత్కరించారు. అనంతరం ఆచార్య ప్రసాదరావు చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగం విద్యార్థుల మనసులను హత్తుకుంది. తాము చదువుకున్న ఆంధ్ర విశ్వవిద్యాలయ రుణం తీర్చుకోవాలని, విలువలతో కూడిన విద్యను అందించాలని ఉద్దేశంతో తాను స్థాపించిన పాఠశాల అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విజన్ డాక్యుమెంట్, లోగోలను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమం ఆరంభంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు వేదికపై భారతీయ సంస్కృతులతో, పాటు విదేశీ సంస్కృతులను సాంస్కృతిక వైవిధ్యతను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ ఉపకులపతులు, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు, కళాశాలల ప్రిన్సిపాల్, ఆచార్యులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు.



## హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన అనకాపల్లి ఎం.పీ సి.ఎం రమేష్

అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

పట్టణంలో సుంకరమెట్ట జంక్షన్ నుండి నాలుగు రోడ్లు జంక్షన్ వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన హనుమాన్ శోభాయాత్రను అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్ శ్రీ రాముని రథానికి కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి శోభా యాత్ర ను ప్రారంభించారు. వేలాదిమంది భక్తులతో నడుచుకుంటూ జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ రామ కీర్తనలతో ఉత్సాహభరితంగా యువకులు నృత్యాలతో అట్టహాసంగా యాత్ర కొనసాగింది. కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, విశ్వహిందూపరిషత్ నాయకులు, జనసేన చోడవరం ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గేదెల స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.


VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ 2 BHK, 750 Sq.ft, దక్షిణ ముఖం, ఇటీవలే పునరుద్ధరించబడింది, TW Parking Only. కృష్ణరాయపురం Main Road నుండి 100 మీటర్ల దూరం. ఫోన్ : 9985711731. (Ro.No.48791)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## 34 మంది హెచ్‌యమ్‌లకు మెమోలు

- జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు

**పాడేరు,ఏప్రిల్26, ప్రభాతవార్త:**



జిల్లాలో పదవ క్లాసు ఉతిర్ణత 80 శాతం కంటే తక్కువ ఉన్న 34 పాటశాలల ప్రధానోపా ధ్యాయులకు మెమోలు జారి చేసినట్లు జిల్లా విద్య శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర సగటు ఫలితాలు కన్నా తక్కువ శాతం ఫలితాలు సాధించిన పాటశాలలను దృష్టిలో పెట్టుకుని సంజాయిషీ కోరుతూ ఆయా ప్రధానోపాధ్యాయులకు మెమోలు జారి చేసినట్లు తెలిపారు. అదే విధంగా సబ్జెక్టుల వారిగా 80 శాతం కన్నా తక్కువ ఫలితాలు సాధించిన సబ్జెక్ట్‌ఉపాధ్యాయులకు కూడా సంజాయిషీ కోరుతూ మెమోలు జారీ చేయనున్నట్లు అయన తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్న విద్యార్ధులకు ఈ నెల 28వ తేది నుండి జరుగు క్లాసులలో ఆయా విద్యార్ధులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆదేశించారు.

## చెట్టు పడి తీవ్ర గాయాలు

**డుంబ్రిగుడ, రూరల్, ఏప్రిల్ 26ప్రభాతవార్త**



మండలంలోని కిల్లోగూడ సంజీవిని సంస్థ ఆధ్వర్యంలో పాత విత్తనాల పండగకు వచ్చిన అంతలా గిరిజనులు, స్వచ్ఛంద సంస్థలు వాహనాలను చెట్టు కింద పెట్టడంతో హఠాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడడంతో చెట్టు నేలకొరిగింది దీంతో ఈ పండుగకు వచ్చిన అతిధుల వాహనాలు దోస మగడంతోపాటు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వ్యక్తి ఫకీరుకు, వైజాగ్ కు చెందిన తేజస్విని, పద్మశ్రీ,



సీతమ్మకు తీవ్రంగా 108 వాహనాన్ని సంప్రదించడంతో హుటాహుటిన చేరుకున్న అంబులెన్స్ టెక్నీషియన్ పారినాయుడు, బాలకృష్ణతో పైలెట్ సంతోష్ సురేష్ లను హుటా హుటిన స్పందించి అరకు ఏరియా ఆసుపత్రిలో తరలించారు. వీరిని స్థానికులు అభినందించారు.

### జాతరలు ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించిన డిఎంహెచ్ఓ

**చింతపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య ఆరోగ్యశాఖ మరియు శిశు సంక్షేమ శాఖలను డిఎం హెచ్వో సి. జమాల్ భాషా శనివారం సందర్శించి పరిశీలించారు. శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆయన ఆరాతీశారు. ఎండ తీవ్రతని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఓఆర్ఎస్ కార్నర్ను ఆయన పరిశీలించారు. అనంతరం కొత్త పాకలులో నిర్వహించిన టీకాల కార్యక్రమమును పరిశీలించి గర్భిణులకు బాలింతలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వైద్య ఉద్యోగిని గసాడి రమ్యశ్రీ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను సకాలంలో తీసుకురావడానికి కృషి చేస్తారని తెలిపారు.





# ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటాం

- నాలుగు గ్రామాల్లో పోలవరం గ్రామ సభలో నిర్వహించిన సబ్ కలెక్టర్

**చింతూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త.**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురవుతున్న చింతూరు, కూనవరం విఆర్ పురం, మండలాల్లోని నాలుగు గ్రామాల్లో చింతూరు సబ్ కలెక్టర్ ఐటిడి పి ఓ అపూర్వ భరత్ నాలుగు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల ద్వారా ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన నిర్వాసితులకు హామీ ఇచ్చారు. శనివారం పోలవరం ముంపుకు గురి అవుతున్న కూనవరం, జుళి పురం, చింతూరు మండలాలోని కూనవరం, వడ్డిగూడెం, చొప్పలి మరియు మల్లెతోట గ్రామాలలో అర్ అర్ గ్రామ సభలల్లో అర్హుల మరియు అనర్హుల జాబితాను ప్రజా ప్రతినిధులు, అధికారుల మరియు నిర్వాసితుల సమక్షంలో చదివి వినిపించారు. ఇదే గ్రామసభలలో అనర్హులు మరియు రెండు జాబితాలో పేరు లేని వారు గ్రామసభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్కి దరఖాస్తులు అందించవచ్చని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. గ్రామ సభ జరిగిన నాటి నుండి 15 రోజుల వరకు నిర్వాసితులు నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి ఒక నిర్వాతుడికి న్యాయం చేయడానికి కృషి చేస్తామని ఈ గ్రామసభ ను ఉద్దేశించి చెప్పినారు. అదే విధముగా డ్రాఫ్ట్ అర్ అర్ ప్యాకేజీ ప్రతిపాదనలు పంపడానికి నిర్వాసితుల నుండి ఫిజికల్ డాక్యుమెంట్స్ అవసరం అవుతాయని, కాబట్టి అందరూ ఫిజికల్ డాక్యుమెంట్స్ పంచాయతీ వారికి సమర్పించవలసిందిగా సూచించారు. ఈ నాలుగు గ్రామాలలో మొత్తం 2841 మంది



పిడిఎఫ్ లు ఉన్నారని, వారిలో 2521 మంది అర్హులు మరియు 320 మంది అనర్హులుగా గుర్తించడం జరిగినదని, అనర్హుల నుంచి తీసుకున్న దరఖాస్తు పరిశీలించి వారిని కూడా రెండవ గ్రామ సభ నాటికి అర్హులుగా గుర్తించి వారికి కూడా న్యాయం చేయటం జరుగుతుంది అని చెప్పినారు. నిర్వాసితులు ఎవరు కూడా మధ్యవర్తుల మాటలు నమ్మి మోసోవద్దని ఈ సందర్భం గా సూచించారు. ఇప్పటి వరకు వరకు 28 గ్రామసభలు నిర్వహించడం జరిగినది మరియు మిగిలిన 4 గ్రామాల గ్రామసభలుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పినారు. ఈ గ్రామసభల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, రెవెన్యూ మరియు పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవో నంబర్ 3పై గత వైసిపి మోసం చేసింది

*- గిరిజనులు ఐక్యంగా ఉంటే కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా మరో జీవో వస్తుంది*

*- రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి*

**పాడేరు, ఏప్రిల్26, ప్రభాతవార్త:**

అల్లూరి జిల్లా కేంద్రంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని గిరిజన ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే ఇవ్వాలని గిరిజన ప్రజా సంఘాల తో సమావేశం శనివారం కాఫీ హౌస్ లో సమన్వయకర్త కూడా రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఆదివాసులకి మేలు జరిగిందని నాటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నాయకత్వంలో ఆదివాసుల పక్షం నిలబడి జీవో నెంబర్ ,275 తీసుకువచ్చి ఆదివాసి ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు ఆదివాసులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నామని 2000 సంవత్సరంలో జీవో నెంబర్ 3 ని నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చి ఆదివాసుల పక్షం నిలబడ్డారని గత వైసిపి ప్రభుత్వ హయంలో జీవో నెంబర్ 3ని సుప్రీంకోర్టు కొట్టేసిన తర్వాత కనీసం రివ్యూ పిటిషన్ కూడా వైసిపి ప్రభుత్వం వేయలేదని దానివల్ల ఆదివాసుల నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా జీవో నెంబర్ 3 స్థానంలో మరో జీవో ఇవ్వడానికి మాటేఇచ్చారనిఅయితే ఆదివాసులంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే కచ్చితంగా సమస్య పరిష్కారం అవుతుందని వైసీపీ వల్ల ఉద్యోగ అవకాశాలు లేకపోవడం కాకుండా వయోపరిమితి కూడా పెరిగిపోయినటువంటి పరిస్థితులు గత జగన్ ప్రభుత్వంలో దాపరిచిందని స్వామి ఆరోపించారు. ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలుకు ఐక్య




ఉద్యమాలే శరణ్యమని అయితే చంద్రబాబు హామీ ఇచ్చి ఉన్నారు కాబట్టి కచ్చితంగా ఆదివాసులంతా ఒకటి అయి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే సమస్య పరిష్కారం అవుతుందని తెలుగు దేశ ప్రభుత్వ హయాంలోనే స్పెషల్ డిఎస్సి మహిళ డీఎస్సీ ఇచ్చి నిరుద్యోగులను ఆదుకున్న ఘనత తెలుగుదేశం పార్టీకి ఉందని పాండురంగ స్వామి అన్నారు.

## అటవీ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు

- చింతపల్లి డివిజనల్ అధికారి వై.వి. నరసింహారావు

**చింతపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



మండల పరిధిలోని అటవీ ప్రాంతాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అటవీశాఖ డివిజనల్అధికారి వై.వి. నరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలో జరుగుతున్న ముత్యాలమ్మ జాతర నేపథ్యంలో విలువైన అటవీ సంపదను అక్రమార్కుల నుండి రక్షించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిగినాపల్లి, గుర్రాలగొంది తదితర ప్రాంతాల్లో నిక్షిప్తమైన రంగురాళ్ల క్వారీల వద్ద అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు ముమ్మరమైన చర్యలు చేపట్టామని వివరించారు. మండలంలోని టేకు ప్లాంటేషన్లు మరియు విలువైన అటవీ ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలతో పాటు ప్రత్యేక సిబ్బందిని నియమించామని చెప్పారు. అటవీ సంపద సంరక్షణలో భాగస్వాములుగా ప్రజలు కూడా తమ వంతు బాధ్యతను చాటుకోవాలని నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అటవీ అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ సెక్షన్ ఆఫీసర్ ఎం. సింహాచలం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. విశ్వనాథం, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ సేవలు పున:రుద్ధరణ : పోస్టల్ అధికారి దిలీప్

**పాడేరు,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:**



పాడేరు పోస్టాఫీస్ లో ఆధార్ సేవలు తిరిగి ప్రారంభించినట్లు ఆ శాఖ అధికారి దిలీప్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ అవకాశాన పాడేరు పరిసర ప్రాంత ప్రజలంతా వినియో గించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## డిప్లొమా కోర్సులో ప్రవేశాల కోసం ఈ నెల30న పాడేరులో పాలిసేట్ పరీక్ష

- ప్రిన్సిపాల్ డా.కే.సుజాత:

**పాడేరు,ఏప్రిల్26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా కోర్సు లో ప్రవేశాల కోసం ఈ నెల30న పాలిసేట్ నిర్వహిస్తున్నట్లు అల్లూరిసీతారామమరాజు జిల్లా కోఆర్డినేటర్, పాడేరు జి.యం. ఆర్.పాలిటెక్నిక్, ప్రిన్సిపాల్ డా. కే. సుజాత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాడేరులో 6 పరిక్ష కేంద్రాలలో 1,313 మంది చింతపల్లి లో 1 పరిక్ష కేంద్రంలో 328 మంది రంపచోడవరంలో 2 పరిక్ష కేంద్రల లో 385 మంది చింతూరులో 1 పరిక్ష కేంద్రంలో 115 మంది ఏటపాకలో 1 పరిక్ష కేంద్రంలో 294 మంది విద్యార్థులు పరిక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు ఆన్లైన్లో హాల్టికెట్ రానివారు దరకాస్తు చేసుకున్న రసీదుతోపాటు ఎస్ సి,ఎస్టీ , విద్యార్థులు 100 రూపాయలు బీసీ,ఓసి విద్యార్థులు రూ.400 రూపాయలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధర్ కార్డు తీసుకొని దగ్గరలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని సూచించారు విద్యార్థులు 30 న ఉదయం 10 గంటలకు తమ పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు, ఉదయం 11 నుంచి మద్యాహ్నం 1 గంట వరకు పరిక్ష జరుగుతుందన్నారు, నిమిషం ఆలస్యం అయిన పరీక్షకు అనుమతించరని తెలిపారు. మరిన్ని వివరాలకు 9490491157, 8639206365 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# మే 2 నుండి రాష్ట్ర మన్యం నిరవధిక బంద్ జయప్రదం చేయండి

*- ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల పై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయాలి*

*- ఏప్రిల్ 30న డీఎస్సీ అభ్యర్థులు ఐ.టి.డి.ఏ వద్ద ధర్నా*

**పాడేరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాల్లో ఉపాధ్యాయ నియామకాల్లో ప్రత్యేక రిజర్వేషన్ అమలు సాధ్యమేనని,తక్షణమే ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ జారీ కి ఆర్డినెన్స్ లేదా ప్రెసిడెన్సీ ఉత్తర్వులు ఏప్రిల్ 30నాటికి జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కుదుముల కాంతారావు ప్రతిపాదించిన భవిష్యత్ కార్యాచరణ, తీర్మానను చర్చ వేదిక ఆమోదించింది. చర్చ వేదిక కు అధ్యక్షత గ బి.టి. ఏ టీచర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వల్ల వెంకట రమణ వహించారు. తీర్మానం లో పేర్కొన విధంగా 111వ ట్రైబల్ అడ్వాయిజరీ కమిటీ సమావేశం1862020న 5వ షెడ్యూల్డ్ క్లాజ్ 2 ప్రకారంగా నూరు శాతం ఉద్యోఉపాధ్యాయ నియమాక రిజర్వేషన్ పునరుద్ధరణపై ప్రభుత్వం చర్యలు తీసుకవాలనే ప్రతిపాదనను తేది.237 2021 న జరిగిన 112వ టిఏసీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అడ్వకేట్ జనరల్ వద్ద నుండి న్యాయ సలహా కోసం ఫైల్ నెం. 14121(32/ 242021న ఫైనల్ ఒపినీయనికి పంపడం జరిగింది.అయిన నాడు జగన్ ప్రభుత్వం ప్రకటించిన 6000డీఎస్సీ పోస్టులు కానీ,నేటి 2025 మెగా డిఎస్సీలో ఆదివాసీలకు తీవ్ర నష్టం జరిగింది. 2025 ఏప్రిల్ 20న రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేసింది. కాని 5వ షెడ్యూల్డ్‌ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల ఆదివాసీ యువతకుతీవ్ర అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గానుఎస్టీలకు కేవలం 24 పోస్టులు మాత్రమే కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్డ్ ఏరియా ఐటిడిఏ పరిధిల్లో 766 పోస్టులకు గానుఎస్టీలకు కేవలం 42 పోస్టులు మాత్రమే కేటాయించారు. ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ విద్యా సంస్థలకు కేటాయించిన రాష్ట్ర




వ్యాప్తంగాటీచర్ పోస్టులు 4680. రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం 161 పోస్టులు మాత్రమే ఎస్టీలకు కేటాయించారు. గిరిజన గురుకులంజోన్ 1, జోన్ 2 పరిధిల్లో 748 గిరిజన గురుకులం టిజిటి, పిజిటి, పి.డి, పిఇటి పోస్టులలో 45 పోస్టులు మాత్రమే ఎస్టీలకుకేటాయించారు. ప్రభుత్వ చర్య వల్ల ప్రమోషన్లు పొందవలసిన టీచర్లకు, ఇప్పుడు వరకు విధులు నిర్వహిస్తున్న సిఆర్ లు, గెస్టెక్చరర్స్తో పాటు ఆదివాసీ నిరుద్యోగులు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. సిఆర్టీలు, గెస్ట్ లెక్చరర్స్ను తొలగిస్తారు. ఆదివాసీలకు 6శాతం, నాన్ ట్రైబ్స్కు 94 పోస్టులు కేటాయించడం ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టుల్లో నాన్ ట్రైబల్స్ ఇతర ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతంలో వచ్చి విధులునిర్వహిస్తున్నారు. దీంతో ఆగకుండా ఏజెన్సీ ప్రాంతంలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ మరియు ఎంపిపి పదవులో గిరిజనేతరులతన్నుకుపోయి రాజకీయ రిజర్వేషన్ పొంది ఏజెన్సీ ప్రాంతాన్ని వారి గుప్పిట్లో పెట్టుకొని సహజ సంపద దోచుకోవడానికి 1/7చట్టాన్ని, అటవీహక్కుల చట్టాన్ని, పీసా చట్టాలను రద్దుచేయడం లేదా సవరించడం జరుగుతాయి. ఇప్పటికే 1/70 చట్టాన్నిసవరించి గిరిజనేతరులకు ఏజెన్సీలో భూమి, అటవీపై అధికారం కల్పించాలని సుప్రీంకోర్టులో కేసు దాఖలై వుంది. రాష్ట్రంలో వున్నప్రజాప్రతినిధులు ఆదివాసీ చట్టాలను సవరించాలనే వ్యాఖ్యానాలు చేస్తున్నారు. ఆదివాసీ ప్రజాసంఘాల రాష్ట్ర మన్యం బందుస్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గిరిజన చట్టాలను సవరించమని, నూరుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ ఎస్టీలకుకల్పిస్తామని ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి గారు ఇప్పటికి మూడు సార్లు ఆదివాసీ డిఎస్సీపై హామీచ్చి మెగా డిఎస్సీతో ముఖ్యమంత్రిగారు పుట్టిన రోజున ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం చేశారు. తక్షణమే ఆదివాసీ స్పెషల్ నోటిఫికేషన్ విడుదలకై ఆర్డినెన్స్ రాష్ట్ర ప్రభుత్వం జారీచేయాలి. నూరుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని అమలుచేయాలి, ఏజెన్సీ ప్రాంతా విద్య సంస్థల్లో టీచర్స్ పోస్టు మెగా డీఎస్సీ లో మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చర్చ వేదిక తీర్మానించింది.ఈ కార్య క్రమంలో అరకు ఎంపీ తనూజా రాణి, ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పల నరస, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేంద్ర , గిరిజన సమ్మక్క జిల్లా ప్రధాన కార్యదర్శి,సమన్వయకర్త.కూడ రాధ కృష్ణ. గిరిజన సంక్షేమ పరిషత్ ఫ్యాషన్ నాయకులు వంతల నాగేశ్వరరావు ఆదివాసి సేన నాయకులు రాజబాబు ఆదివాసి మాతృభాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరి చిట్టిబాబు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ జగన్ టిఆర్టి జిల్లా నాయకులు గిరిజన ఉద్యోగ సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కుదుమల కాంతారావు, డి. ఇ . ఓ కేంద్ర కమిటీ సభ్యులు సమరెడ్డి మాణిక్యం, గిరిజన టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కమిటీ నీలకంఠం, టిడిపి పార్టీ జిల్లా నాయకులు పాండురంగ స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిన్న స్వామి భాను సోమేశ్వరరావు, గిరిజన నిరుద్యోగుల సంఘం నాయకులు వై కుమార్, కూడ సుబ్రహ్మణ్యం, భాను, చట్టు మోహన్, చింతూరు అశోక్ ,తదితరుల పాల్గొన్నారు. అనంతరం అరకు, ముంచింగ్ పుట్, పాడేరు, చింతపల్లి ఏరియాకు సంబంధించి డీఎస్సీ అభ్యర్థులతో డీఎస్సీ సాధన కమిటీ ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒత్తిడిపై విద్యార్థిలకు అవగాహన సదస్సు

**పాడేరు,ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఒత్తిడి పై అవగాహన సదస్సును విద్యార్థి కౌన్సిలింగ్ సెల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ధ్యానాన్ని సాధన చేయడం ద్వారా ఒత్తిడి నుంచి దూరంగా ఉండవచ్చని తెలిపారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టిఎన్ రసూల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి సర్వసాధారణంగా మారిందని మరియు దానిని జయించడం ఆవశ్యకమని పేర్కొన్నారు. అదేవిధంగా కళాశాల కోఆర్డినేటర్ పి కోటేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులలో ఒత్తిడి నియంత్రణకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలఅధ్యాపకులు గణేష్, దామోదర్ రావు,జానకి రావు, సౌజన్య, సుమిత్ర తదితర అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## పింఛను పొందుతూ భర్త మరణిస్తే భార్యకు అవకాశం..

- ఎంపిడిఓ. ఎల్. యాదగిరేశ్వరరావు

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



పింఛను పొందుతూ భర్త మరణిస్తే భార్యకు మార్పు చేసుకొనే అవకాశం ఉందని వెంటనే సంభందిత సచివాలయంకు వెళ్లి ఆన్‌లైన్ చేసుకోవాలని ఎంపిడిఒ లోకుల యాదగిరేశ్వరరావు తెలియజేస్తున్నారు. పింఛను పొందుతూ 2023 సం. డిసెంబర్ ఒకటో తేదీ తరువాత మరణించిన వారు ఈ పింఛనుకు అర్జీ చేసుకోవాలని వెల్లడించారు. భర్త పింఛను వివరాలు, ఆధార్, మరణధ్రువపత్రం, దరఖాస్తు చేసుకొనే వారి ఆధార్ వివరాలను సచివాలయంకు వెంట తీసుకొని వెళ్లాలని అన్నారు.

## కింద్ర కాలనీ జీడి పిక్కల గ్రేడింగ్ మిషన్ ప్రారంభం

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్టు) వారి సహకారంతో కింద్ర కాలనీ వద్ద ఏర్పాటు చేయబడ్డ కామన్ ఫెసిలిటీ సెంటర్ లో గిరిశ్రామిక రాజవొమ్మంగి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ వారు రైతుల వద్ద సేకరించిన దాదాపు 1.3 టన్నుల జీడి పిక్కలను 25 తేదీన గ్రేడింగ్ మిషన్ ద్వారా గ్రేడింగ్ చేయటం ప్రారంభించారు. రైతులు అందరూ సంఘటితమై ఎఫ్. పి. ఓలో సభ్యత్వం పొందటం, జీడిపిక్కలు గ్రేడింగ్ చేయటం ద్వారా మంచి ధర పొందవచ్చునని సి. వాసు (ప్రోగ్రాం లీడ్) వివరించారు. జీడిమామిడి సాగు చేసే రైతులు, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. కోత అనంతరం జీడిపిక్కల నిల్వలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని డా. అప్పలరాజు (వ్యవసాయ సాంకేతిక నిపుణులు) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి. ఓ బోర్డు సభ్యులు, ఆడిటర్ విక్రమ్, వి. సి. ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జడ్డంగి పి.హెచ్. సి వైద్యాధికారి డా. నాగార్జున ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. మలేరియా నివారణకు ప్రతీ ఒక్కరూ శ్రద్ద వహించాలని డా. నాగార్జున అన్నారు. కార్యక్రమంలో డా. నాగార్జున, యం. పై. హెచ్. ఇ. ఓ కోసూరి లక్ష్మణరావు, యం. టి. ఎస్ సోమరాజురెడ్డి, హెచ్. వి. రమణ, చిన్నయ్యమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ శ్యామ్యూల్, పద్దరాజు, రాంబాబు, గోవిందరాజు, ఏ. ఎన్. యం నూకాలమ్మ, ఆశవర్కర్లు పాల్గొన్నారు. రాజవొమ్మంగిలో డా. సుష్మ ఆధ్వరంలో వైద్యసిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి. హెచ్.ఓ. పద్మావతి, హెచ్. వి. లక్ష్మమ్మ, రమాబాయి సూపర్ వైజర్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్స్ అధికారి సత్యనారాయణ, షేక్ అబ్దుల్ గఫూర్, గుడాల శీనివాస్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. లాగరాయి గ్రామంలో పి. హెచ్. సి డా. నాగార్జున ఆధ్వర్యంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సి. హెచ్. ప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ర్యాలీని నిర్వహించారు.

## మైనారిటీ స్వయం ఉపాధి పథకం దరఖాస్తుల ఆహ్వానం

- మైనారిటీస్ కార్పొరేషన్ ఇడి షంసున్నిషా బేగం

**పాడేరు,ఏప్రిల్26, ప్రభాతవార్త:**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ మరియు క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ ద్వారా జిల్లాలో నివసించే ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, భౌద్దులు, జైనులు మరియు పార్శీకులకు స్వయం ఉపాధి పథకం (ఈ ఎస్ ఎస్ ) అవకాశాలు కల్పించినట్లు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షాంసున్నీష బేగం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద, మైనారిటీ చెందిన వారికి రూ. 1.00 లక్ష నుండి 8.00 లక్షల వరకు, మరియు క్రైస్తవ మైనారిటీ చెందిన వారికి రూ. 1.00 లక్ష నుండి 5.00 లక్షల వరకు వివిధ యూనిట్ల మంజూరుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎంపిక కాపాడిన దరఖాస్తుదారులకు 50 సబ్సిడీ మంజూరు చేయబడుతుందన్నారు.ఈ పథకం కింద దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు 21 నుండి 55 సంవత్సరాల మధ్య వయసు గలవారై, ఆంధ్రప్రదేశ్ పౌరులై మైనారిటీ వర్గానికి చెందినవారై ఉండాలని వివరించారు. అదే విధంగా దరఖాస్తు తో పాటు కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ జత చేయాలన్నారు. దరఖాస్తుదారు గత ఐదేళ్లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీలు వినియోగించుకొని ఉండరాదని తెలిపారు. దరఖాస్తుదారు గ్రామీణ ప్రాంతంలో అయితే సంవత్సరానికి లక్ష రూపాయలు, పట్టణ ప్రాన్నత వారు సంవత్సరానికి 1.50 లక్షల రూపాయలు లోపు ఆదాయం కలిగి ఉండాలన్నారు. దరఖాస్తును మే 25వ తేదీలోగా అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఇడి విజ్ఞప్తి చేశారు.

## అవకాశం ఉంటే మీ ఇష్టం.. లేదంటే చూపిస్తా మార్గం..!

- క్యాన్సర్ బాలుడి బంధువులకు జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ భరోసా

**కొయ్యూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



అవకాశం ఉంటే చేయించండి, లేదంటే ఉన్నత వైద్యులను సంప్రదించి తగిన చికిత్స చేయిస్తానంటూ క్యాన్సర్ బాలుడి తల్లిదండ్రులకు జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ భరోసానిచ్చారు. మండలంలోని చీడిపాలెం పంచాయితీ, సింగవరం గ్రామానికి చెందిన బల్ల ఝాన్సీ రాణి దంపతుల కుమారుడు బల్ల అయ్యాన్ (5) పుట్టుకతోనే క్యాన్సర్ బారిన పడి కుడి కన్ను ఇన్ఫెక్షన్ కు లోనవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతూ, పలువురు వైద్యులను సంప్రదిస్తూ అవకాశం ఉన్నంత మేర చికిత్స చేస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జిసిసి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ను కలిసి తమ గోడు వినిపించారు. దీనికై ప్రసాద్ స్పందిస్తూ.. ప్రస్తుతం అవకాశం ఉంటే వైద్యం చేయించాలని, లేదంటే టిడిపి పెద్దలను, సీఎం చంద్రబాబును ఆశ్రయించి ఉత్తమ ఉన్నత వైద్యానికై మార్గం చూపిస్తానని, బసవతారకం ఆసుపత్రి ప్రతినిధులతో సంప్రదిస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వార్షికోత్సవం

**పాడేరు,ఏప్రిల్26, ప్రభాతవార్త**



గురి కైలాస క్షేత్రం పాడేరు శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వార్షికోత్సవం పురస్కరించుకొనీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజ, అర్చనలు ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,రమాదేవి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదుపరి అమ్మవారి ప్రసాద పంపిణీ భగవత్ నామ సంకీర్తన( భజన) కార్యక్రమం, లలిత సహస్రనామార్చన కార్యక్రమంనిర్వహించారు.అమ్మవారు దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,ఆలయ ట్రెజరర్,దేశిది బాబురావు, కొమ్మోజి వెంకటరమణ, శెట్టి నాగరాజు,కొట్టగుల్లి పోతురాజు వసంత కుమారి దంపతులు, మడగల వెంకటలక్ష్మి, నవర కుమారి,కొట్టగుల్లి గంగాభవాని, శ్రీను అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొణతాలకు బహిరంగ లేఖ

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

పట్టణంలో గల గవరపాలెం వార్డ్ సౌత్ 2 లో అనకాపల్లి ఆవఖండంలో జరుగనున్న




నిర్మాణాలు, గవరపాలెం ప్రాంతానికి పొంచి ఉన్న ముప్పు తదితర విషయాలపై అనకాపల్లి ఆవఖండం పరిరక్షణ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు బహిరంగ లేఖ రాశారు. కొండల దిగువన కురిసిన వర్షపు నీరు, వరద నీరు సముద్రంలో కలిసేందుకు ఏర్పడిన వరదనీటి ప్రవాహక ప్రాంతం ఆవఖండం అని అన్నారు. ఆ వరద నీరు మొదటగా అనకాపల్లి ఆవకాండంలోకి చేరి తరువాత కొండకర్ల ఆవలోకి చేరి అటుపిమ్మట ఆఖరికి సముద్రంలో కలవటం జరుగుతుందని, దీనికి అడ్డంగా ఎటువంటి నిర్మాణాలు చేసినా అనకాపల్లి ఊర్లోకి వరద నీరు వచ్చి ముంపునకు గురి అవుతుందని అన్నారు. ఆవ చరిత్ర, ఉపయోగాలు మీకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలిసే అవకాశం లేదని, అయినప్పటికీ మీరు ఎమ్మెల్యేగా ఉన్న తరుణంలో అనకాపల్లి ఆవకాండములో లేఅవుట్లు వేయటం వీటికి అనుగుణంగా విఎంఆర్డిఏ, జీవీఎంసీ మరియు ఇతర రెవెన్యూ అధికారుల చేత నిర్మాణాల నిషేధిత ప్రాంతం అయిన ఆవఖండంలో అనుమతులను ప్రలోభాలతో పొంది అనకాపల్లి పట్టణం కంటే సుమారు 12 అడుగుల ఎత్తులో, నేషనల్ హైవే కంటే 2 అడుగుల ఎత్తులో అనకాపల్లి ఆవఖండాన్ని ఫిల్లింగ్ చేస్తున్నారని అన్నారు. దాని విపరీత ఫలితాలు మీకు తెలియనివి కావని అన్నారు. అంతేకాకుండా అనకాపల్లి ఆవ గర్భంలోనికి నీరు చేరకుండగా అడ్డంగా సుమారు 100 అడుగుల వెడల్పుతో అనకాపల్లి బైపాస్ రోడ్డు ఐను నుయ్యి దగ్గర నుండి అటు రాజుపాలెం వరకు రోడ్డు నిర్మాణం చేసేందుకు త్వరితగతిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, తమరు వెంటనే స్పందించి ఆవలో జరుగుతున్న అనకాపల్లి డెత్ ట్రాప్ పనులను నిలుపుదల చేయాలని, అలాగే ఆవఖండములో ఇప్పటి వరకు ఇచ్చినటువంటి అన్ని రకాల అనుమతులను రద్దు చేసి అనకాపల్లి ప్రజలను జలగండం నుండి తప్పించాలని కోరారు.

## మత్స్యకారులకు బాసటగా చంద్రబాబు

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

ఎన్నికలకు ముందు కూటమి పార్టీ తరఫున చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తరఫున ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు బాసటగా నిలుస్తున్నారని, సముద్రాన్ని నమ్ముకున్నా మత్స్యకారుల కుటుంబాల జీవనోపాధి కోసం శ్రీకాకుళం జిల్లాలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో పథకానికి గంగ పుత్రులు



వేట నిషేధకాల భృతి పంపిణీ 258 కోట్లు నేరుగా లబ్ధిదారులు ఖాతాలో 20000 చొప్పున జమ చేస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. జగన్ రెడ్డి గల్లాపెట్టి కాళీ చేసినప్పటికీ తనకున్న మేధాశక్తితో పరిపాలన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనిస్తూ, సమాం తరంగా సంక్షేమ కార్యక్రమాల్ని ఇతోదికమైన నిధులు విడుదల చేస్తూ బడుగు బలహీన వర్గాల కుటుంబాలను ఆదుకుంటున్నారని నాగ జగదీష్ అన్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు రెండు నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలములో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతి 10,000 నుండి 20000కు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దార్శినికుడు నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 కుటుంబాలకు లబ్ధిచేకూరుతుందని, మత్స్యకారులకు ప్రభుత్వం తరఫున ప్రతి నెల 68,396 కుటుంబాలకు పెన్షన్లు ఇస్తున్నారని, చేపల వేట సమయంలో మరణిస్తే 10 లక్షల పరిహారం చెల్లిస్తున్నారని, ఇప్పటికే మరణించిన 63 మంది కుటుంబాలకు సాయం అందించారని, త్వరలో మరో 80 కుటుంబాలకు 8 కోట్లు నిధులు కేటాయించారని, వేటకు వెళ్లే పడవలకు 3000 లీటర్లు మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున సబ్సిడీగా డీజిలకు తొమ్మిది రూపాయలు చెల్లిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు.

## చంద్రమోళి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి దాడి

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన చంద్రమోళి నివాసంలో వారి కుటుంబ సభ్యులను దాడి వీరభద్ర రావు కలిసి తన సంతాపాన్ని తెలియజేశారు. చంద్రమోళి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి అర్పించారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయకులైన భారతీయ టూరిస్టులను బలిచేసి. వారి కుటుంబ సభ్యలను క్షోభకు గురిచేయడం బాధాకరమన్నారు.



# మోడల్ నియోజకవర్గంగా పాయకరావుపేట: హోం మంత్రి అనిత

**- పందూరు బ్రిడ్జి పనులకు శంకుస్థాపన..**

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గాన్ని అనకాపల్లి జిల్లాలోని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కోటవురట్ల మండలంలోని పర్యటనకు వచ్చిన ఆమె ముందుగా రామచంద్రపురం గ్రామంలో దుర్గా గాయిత్రి దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి వచ్చిన హోం మంత్రి అనితకి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు ,మండల పార్టీ అధ్యక్షులు జానకి శ్రీను, గొట్టివాడ బాబ్జి తోపాటు కూటమి నాయకులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్మించబోయే పందూరు గ్రామంలో 5 కోట్ల 75 లక్షల నిధులతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలగా బ్రిడ్జి లేక ఇబ్బంది పడుకున్న పందూరు,పాత గొట్టివాడ,ములగలలోవ గ్రామాల ప్రజలు పందూరు బ్రిడ్జికి శంకుస్థాపన చేయడంతో హోం మంత్రి అనితకి రుణపడి ఉంటామని అన్నారు మంత్రి అనిత మాట్లాడుతూ ప్రజలకు ఏ అవసరం ఉన్న ఆ



అవసరాన్ని గుర్తించి అమల్లోకి తీసుకురావడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నానని భవిష్యత్తులో మరింతగా నియోజకవర్గాల అభివృద్ధి చేస్తానని అనిత అన్నారు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన కోఆర్డినేటర్ గెడ్డం బుజ్జి కూటమి నాయకులు శ్రీను తో పాటు పలువురు సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.

# అగనంపూడి ప్రత్యేక రెవెన్యూ మండలంగా ఏర్పాటు చేయాలి

**- విశాఖ ఇన్చార్జి మినిస్టర్ డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి అగనంపూడి టిడిపి నాయకులు వినతి**

**అగనంపూడి, ప్రభాతవార్త**

డి ఆర్ సి సమావేశానికి విశాఖ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కలెక్టర్ ఆఫీసు



వచ్చిన సందర్భంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమక్షంలో 85 వార్డు కార్పొరేటర్ ఇళ్ల ప్రసాదు వరలక్ష్మీ ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ. అగనంపూడి పరిసర గ్రామాలను కలుపుకొని అగనంపూడి ప్రత్యేక రెవిన్యూ మండలం ఏర్పాటు చేయాలని, అగనంపూడి ఎర్రదిబ్బల వద్ద సర్వేనెంబర్ 56 లో గురుకుల పాఠశాలకి వైయస్సార్సిపి పాలనల్లో కేటాయించిన 16 ఎకరాల స్థలాన్ని రద్దు చేయాలని, టాటా హోమి బాబా క్యాన్సర్ ఆస్పత్రిలో స్థానిక యువతి, యువకులకు ఉపాధి కల్పించాలని, విశాఖ సిటీ నుండి లంకెలపాలెం వరకు మెట్రో ట్రైన్ ని పొడిగించాలని దీనివల్ల సిటీ నుండి వచ్చే ఫార్మా కంపెనీల ఉద్యోగులకు టాటా క్యాన్సర్ ఆసుపత్రికి ఇతర రాష్ట్రాలా నుండి వచ్చే పేషెంట్స్ కి సౌలాభ్యంగా ఉంటుందని , జీవీఎంసీ 79 ,85, 86 ,87 ,88 వార్డులకు అనుసంధానంగా అగనంపూడి లో పశువైద్య కేంద్రము ఉన్నదని అది శిథిలావస్థలో ఉన్నది కావున పశు వైద్య కేంద్రానికి పక్కా బిల్డింగు నిర్మించాలని, తలారివానిపాలెం రైల్వే బ్రిడ్జి అండర్ గ్రౌండ్ రోడ్డు వెయ్యాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతపత్రం స్వీకరించిన డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 85 వార్డు టిడిపి ప్రెసిడెంట్ కర్రీ దశంద్ర, విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు కొర్రయి జగదీష్ తదితరులు పాల్గొన్నారు,

# జిల్లాలో భద్రతా చర్యలు ముమ్మరం

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

జమ్ము కాశ్మీర్ లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో, పోలీస్ శాఖ భద్రతా అప్రమత్తత చర్యలను ముమ్మరం చేసిందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లాలో పలు కీలక ప్రాంతాలలో భద్రతా తనిఖీలు నిర్వహించామన్నారు. దీనిలో భాగంగా మధ్యాహ్నం 4 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పాటు,బస్ స్టాండ్లు, ఇతర ప్రజాసమ్మేళన ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులపై ఆకస్మిక తనిఖీలు. లాడ్జులు, హోటళ్ళలో కొత్తగా వచ్చిన అతిథుల వివరాల నిశిత పరిశీలన, ప్రధాన జంక్షన్లు మరియు జిల్లాలో ప్రవేశ/నిష్క్రమణ పాయింట్ల వద్ద వాహనాల తనిఖీలు, ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, అనుమానాస్పద వాహనాలు మరియు వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించబడిందని చెప్పారు. ప్రత్యేక తనిఖీలకు కింది చెక్‌పాయింట్లలో ఎస్.ఐ.,ఏఎస్ఐల నేతృత్వంలో బృందాలు నియమించబడ్డాయని చెప్పారు. చీడికాడ పిఎస్ పరిధిలో కోనాం, వి.మాడుగుల పిఎస్ పరిధిలో తాటిపర్తి, కె.డి.పేట పిఎస్ పరిధిలో భీమవరం, నర్సీపట్నం రూరల్ పిఎస్ పరిధిలో ఎర్రన్నపాలెం, దేవరపల్లి పిఎస్ పరిధిలో శ్రీరాంపురం, మరియు అన్ని సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు తమ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ చర్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఎస్.హెచ్.ఓ లు



మరియు ఇన్స్పెక్టర్లు సాయంత్రం 6:30 గంటలకు అన్ని చర్యలను సమీక్షించారు. జిల్లా పోలీసులు ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నారని, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాల విషయమై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పీ తో పాటు అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం.శ్రావణి, అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అశోక్ కుమార్, ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎస్.బాల సూర్యారావు, అనకాపల్లి టౌన్ ఎస్ఐ డి.ఈశ్వరరావు ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శవాలపై .... పేలాలు మృతురాలు

**- చెవి దిద్దులు మాయం - వారం గడిచినా కొలిక్కి రాని దర్యాప్తు**

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**

శవాలపై పేలాలు ఏరుకోవడం సామెత విన్నారా.. మృతదేహాలపై బంగారు ఆభరణాలు ఇపుడు పేలాల్లా మాయమై పోతున్నాయి. ఈ సరికొత్త దందా జిల్లా హెడ్ క్వార్టర్ అనకాపల్లిలో శ్రీకారం చుట్టారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 18వ తేదీన..అనకాపల్లి కొత్తూరు కాలేజ్ జంక్షన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అచ్యుతాపురం కు చెందిన ఒక వృద్ధురాలు కొత్తూరు కాలేజీ జంక్షన్ లో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. అక్కడ ఆటో దిగి రోడ్డు దాటుతుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ఆటోలో ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స తీసుకుంటుండగా మృతి చెందారు. అయితే యాక్సిడెంట్ జరిగినపుడు చెవులకు బంగారం దుద్దులు ఉండేవి. నడుం కు ఉండే



చిక్కంలో కొంత నగదు, బంగారం చెయిన్ ఉన్నట్లు ఆమె బంధువులు చెబుతున్నారు. ఇవన్నీ మృతదేహం వద్ద కనిపించడం లేదు. మృతదేహాన్ని తరలించే సమయంలో ఉన్న చెవి దిద్దులు తర్వాత ఏమయ్యాయి ? ఎవరు తీసారు ? ఆరోజు మృతదేహాన్ని ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించింది ఎవరు ? గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలిస్తున్నపుడు ఉన్న ట్రాఫిక్ సిబ్బంది ఎవరు ? ఆసుపత్రిలో ఆమెకి వైద్య పరీక్షలు చేసింది ఎవరు ? మృతదేహాన్ని మార్చరీకి తరలించింది ఎవరు ? ఎక్కడ, ఎవరు చేతివాటం ప్రదర్శించారు ? చెవి దిద్దులు మాయమైన వైనం పై పోలీసులకు మృతురాలి బంధువులు ఫిర్యాదు చేశారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో ఎన్టీఆర్ హాస్పటల్ సిబ్బందిని పోలీసులు గోప్యంగా విచారిస్తున్నట్లు తెలిసింది. మృతురాలిని హాస్పిటల్ కి తరలించే ముందు చెవిదిద్దులు ఉన్నాయి అంటూ పోలీసుల వాదన. హాస్పటల్ సిబ్బంది వాదన దీనికి భిన్నంగా ఉంది. ట్రాఫిక్ పోలీసుల పాత్ర పై అనుమానం వ్యక్తం చేస్తున్న హాస్పటల్ వర్గాలు ? ఇంతకీ అసలు దొంగలు ఎవరు? వారం రోజులైనా దర్యాప్తు ఎందుకు కొలిక్కి రాలేదు ? సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ విజయ్ కుమార్ తెలిపారు. ఈ ఘటనలో దొంగను పట్టుకోకుంటే ఇకపై రోడ్డు ప్రమాదాలలో బంగారాలను, విలువైన వస్తువులను మృతదేహాల నుంచి దర్జాగా తస్కరించే నూతన సంప్రదాయంకు శ్రీకారం చుట్టినట్లే.

## పలుచోట్ల డీఎస్పీ శ్రీనివాస్ తనిఖీలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పహల్గాన్ ఉగ్రవాదుల దాడులు కారణంగా ఎస్. రాయవరం పరిధిలో ఉన్న నర్సీపట్నం రోడ్డు, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్ శనివారం సాయంత్రం తనిఖీ నిర్వహించారు. ఇదే కాకుండా పలు చోట్ల వాహనాలు తనిఖీ నిర్వహించారు. డి.ఎస్.పి శ్రీనివాసరావు ఎన్ఏటిబి నందు విధుల్లో ఉన్న పోలీస్ సెక్యూరిటీ లను కలిసి వారి విధులు విషయంలో సమీక్షించి తగిన ఆదేశాలు సూచనలు చేశారు. డీఎస్పీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతాన్ని డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించారు. ఎస్సై విభీషణరావు ఉన్నారు.

## యూనియన్ బ్యాంకు ఉద్యోగులు కన్నీటి నివాళి

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**



జమ్మూకాశ్మీర్ పహలం లో హిందువులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ అనకాపల్లి యూనియన్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ సిబ్బంది బ్యాంకు దగ్గర నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కాండ్రేగుల హరికృష్ణ మాట్లాడుతూ ఉగ్ర మూకలు అతి కిరాతకం గా కాల్చి చంపడం దారుణం అన్నారు ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారం దరికీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ దాసరి రమేష్, ఆఫీసర్స్ నానాజీ, దుర్గాభవాని, రోజాశ్రీ, మాలతి, ఆడారి రాము, మునేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

## భారీగా అన్న సమారాధన కార్యక్రమం

**చింతపల్లి ఏప్రిల్ 26 ప్రభాతవార్త**



మన్యం ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ముందు ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 3000 మంది భక్తులు మరియు ప్రజలు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. చింతపల్లి గ్రామ వాసులే కాకుండా వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పసుపులేటి వినాయకరావు, స్థానిక ఎంపీ డీవో ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ రామారావు, ఈశ్వరరావు, ఉత్సవకమిటీ సభ్యులు చురుకైనపాత్రను పోషించి అన్న సమా రాధన కార్యక్రమం విజయానికి ఎంతగానో దోహదపడ్డారు.

## నక్కపల్లిలో పాత్రికేయులు కొవ్వొత్తులు ర్యాలీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

కాశ్మీర్ లో ఉగ్రదాడులను ఆసేతు హిమాచలం అన్ని వర్గాల వారు వ్యతిరేకిస్తున్నారు. శనివారం రాత్రి నక్కపల్లిలో




ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాయకరావుపేట ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ లకు చెందిన ప్రతినిధులు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. ఉగ్రమూకల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలంటూ సంతాపం తెలియజేశారు. అనంతరం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టి ఉగ్రదాడులను ఖండించారు.

## హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్లకు మత్స్యకారులు వినతి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా భూములు, ఇల్లు కోల్పోయిన మత్యకారు కుటుంబాలకు ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ వర్తింపజేసి న్యాయం చేయాలని శనివారం నక్కపల్లి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి అనిత ,జిల్లా కలెక్టర్లకు ఆ ప్రాంతపు మత్స్యకారులు వినతి పత్రం అందజేశారు. పరిశ్రమల స్థాపన కారణంగా ఇల్లు కోల్పోతున్న ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలని, అందరికీ సమానంగా న్యాయం చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. వారిని కలిసిన వారిలో ఉపసర్పంచ్ పిక్కి కొండలరావు, మాజీ ఉప సర్పంచ్ సిరిపిల్లి అప్పలరాజు, సొసైటీ అధ్యక్షులు వాసుపల్లి రాజు, పిక్కి చిన్న తాత, బొంది దేవుళ్ళు,గరికిన సురేష్ ఉన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు రాత్రిపూట ఇంటింటా విస్తృతం ప్రసారం

**రోలుగుంట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కుసర్లపూడి పాఠశాలలో ప్రవేశాలకు ఇంటింటి ప్రచారం. సెలవ రోజుల్లోనూ రాత్రిపూట ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం. కుసర్లపూడి,జేపీ అగ్రహారం, జానకిరాంపురం, రొంగల పాలెం పంచాయితీల్లో ప్రచారం. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తు ప్రచారం. విద్యతో పాటు క్రీడలకు నైతిక విద్యకు ప్రాధాన్యత,పాఠశాల పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ పాఠశాల విద్యాశాఖ నిర్వహిస్తున్న వివిధ కాంపిటేషన్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిన పాఠశాల. పర్యావరణ పరిరక్షణలో ప్రత్యేక గుర్తింపు. తల్లిదండ్రుల నుండి. విశేష స్పందన ప్రవేట్ పాఠశాలలోని తమ పిల్లల్ని,జాయిన్ చేయుటకు సంసిద్ధత. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి. మోహన్రావు,సీనియర్ ఉపాధ్యాయులుబి విద్యావతి,సిహెచ్. శ్రీనివాసరావు,అప్పన రాంబాబు,టీచర్స్ పాల్గొంటున్నారు.

## వినతలు వెల్లువ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోం మంత్రి వస్తున్నారని తెలిస్తే చాలు జిల్లా నలుమూలల నుంచి అనేకమంది ఆమె వద్దకు చేరుకొని వారి సమస్యలను విన్నవించుకోవా లనే ఆశతో ప్రతి ఎత్తున తరలివస్తున్నారు. ఇప్పటికే ప్రజా దర్బార్ లో భాగంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశిస్తున్న విషయం తెలిసినదే.! ఈ మేరకు శనివారం నక్కపల్లి వచ్చిన ఆమెకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పలువురు వారి సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె హుటాహుటిన సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్య పరిష్కారం అయింది లేదనేది ఆమెకు తెలియజేయాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువచ్చేందుకు వస్తున్న ప్రజలు హోంమంత్రి అనిత వారి పట్ల చూపిస్తున్న ఆదరణ చూసి సంతోషంతో తిరిగి వెళ్తున్నారు.

## గూడుపమ్మ ఆలయ గర్భగుడికి డోర్స్ వితరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి క్షేత్రంలో ఆలయ గర్భగుడికి యలమంచిలికి చెందిన త్రిపరాల రాము టేకు చెక్కలతో తయారు చేసిన డోర్స్ అందజేశారు. శనివారం మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు సమక్షంలో ఆలయ గర్భగుడికి ఈ డోర్లను ఏర్పాటు చేశారు. సుమారు రూ.30వేలు విలువైన డోర్స్ అందచేసిన రామును ఆలయ ధర్మకర్త శ్రీహరిరాజు, పలువురు పెద్దలు అభినందించారు. ఈ ఆలయ గర్భగుడికి డోర్లు ఏర్పాటు చేసే అవకాశం రావడం తనకు చాలా సంతో షంగా వుందని రాము అభిప్రాయపడ్డారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన డిపిఓ "శిరీష రాణి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




మండలంలోని ఉద్దండ పురం వద్ద ఉన్న చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి శుక్రవారం పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి నిర్వహణకు సంబంధించి పలు సూచనలు



చేశారు. గ్రామంలో ఎక్కడ కూడా చెత్త కనిపించడానికి వీలులేదని, దాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆమెతోపాటు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌లో సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ అవార్డు గ్రహీత రాజారావు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



టిఆర్‌టియుఎస్. రాయవరం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కొరకు ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ కు వివిధ మండలాల నుండి భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నారు. వివిధ ప్రాంతాల నుండి ఉపాధ్యాయుల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు బోధిస్తున్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఫారం అధ్యక్షులు సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ అవార్డు గ్రహీత రాజారావు రసాయన శాస్త్రంలోని కీలక అంశాలను విద్యార్థులకు బోధించారు. పి ఆర్ టి యు అధ్యక్షులు భద్ర రావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమంలో ఎల్లప్పుడు ముందుంటుందనీ, విద్యార్థులు హాల్ టికెట్స్ 29వ తేదీన అందజేస్తామని తెలియజేశారు.

## ఘనంగా అమ్మవారి ఘటాల ఊరేగింపు

**అనకాపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :**



ఉత్తరాంధ్ర ఇలివేలుపు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య, రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి నెల పండుగను పురస్కరించుకుని ఘనంగా ఘటాల ఊరేగింపు నిర్వహించారు. పట్టణములో అన్ని గ్రామీణ పట్టణ ప్రాంతాల నుంచి, విశాఖపట్నం నుండి హరిలక్ష్మి కోలాట బృందం సభ్యులు, 1500 మంది మహిళలు ఘటాలతో, నేల వేషాలు, కోలాటాలతో ఊరేగింపు నిర్వహించారు. పట్టణ పురవీధులలో ఊరేగింపు అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో. ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు ),ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు, ఆలయ ధర్మకర్తలు సూరేసతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు,మజ్జి శ్రీనివాసరావు కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మీ, కూటమి నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యపై ఎం.పిని కలిసిన సర్పంచ్ శిరీషా

**మాకవరపాలెం ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**



మేజర్ పంచాయతీ మాకవరపాలెంలో నీటి సమస్యకు ట్యాంకు మంజూరు చేయాలనీ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి.ఎమ్ రమేష్ ను కలిసిన మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష. ఈ మేరకు శనివారం కలిసిన శిరీషా మాకవరపాలెంలో లక్షా50 వేలు సామర్థం గల మంచినీటి ట్యాంక్ మంజూరు చేయాలని కోరినట్లు సర్పంచ్ తెలిపారు. మాకవరపాలెంలో సుమారు 10వేలు జనాభా కావడంతో మంచినేటి సమస్య ఉందని ఎమ్.పి కి తెలిజేయడం జరిగిందన్నారు.మాకవరపాలెంలో చిన్నపాటి వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ సరిపోలేదని ఎంపి దృష్టికి తీసికెళ్లడం సర్పంచ్ శిరీషా తెలిపారు. అంబేద్కర్ కాలనీలో యువకులకు గ్రంధాలయంలో కూడిన కమ్యూనిటీ భవనం మంజురు చేయా లని వినతిపత్రం అందచేసినట్లు సర్పంచ్ తెలియజేసారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ అల్లంపల్లి వెంకటరమణ మండల బి జె పి నాయకులు రాంబాబు కోడూరు డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మాత్రమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

### విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో యధాతథంగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వాహణ - విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పదవికి 2025 ఏప్రిల్ 28వ తేదిన సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాల యంలో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో పోలీసు వారు చేపట్ట బోయే రక్షణ చర్యల కారణంగా, సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మాత్రమే రద్దు చేయడమైనదని, విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం అనగా ఏప్రిల్ 28వ తేదిన ఉ.గం.11 నుండి మధ్యాహ్నం 1.00 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జీవీఎంసీ జోనల్ కార్యాలయాలలో, అలాగే కలెక్టర్ కార్యాలయంలో జరుగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు ఏప్రిల్ 28 వ తేదీ సోమవారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు అర్జీలు / వినతులు ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ తెలియచేశారు.

## వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

జగదాంబ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని విశాఖ గాయిని గాయకుల సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఎల్.ఐ.సి మాజీ ఉద్యోగిని స్వర్గీయ వెంకట శేషా రత్నం జ్ఞాపకార్ధం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పలు వురు వక్తలు భూపతి రావు, భయ్యా శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్స్ బృందంచే ఉచిత కంటి పరీక్షలు,ఈశ్వర్రావు మైక్రోలాబ్ చే బి.పి, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జె జోషి, బి.రమ్య, బి.రమేష్ బాబు, సభ్యులు ఎస్. ఫణి స్వామి, ఎం.కృష్ణం రాజు, బి.ఫణిభూషణ్, జయభీమ్ కన్వీనర్ కోన ప్రకాష్, కోన శంకర్, గాంధీ హాస్పిటల్ ప్రతినిధి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ పట్టం వెంకట శేష రత్నం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## పెహల్గాంలో ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ ర్యాలీ

ఆరిలోవ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



పెహల్గాంలో హిందువులపై ఉగ్రమూకాల దాడిని ఖండిస్తూ ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వాకర్ అసోసియేషన్ సభ్యులతో పాటు ఆరిలోవ ముస్లింల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపి అమరులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు షేక్ కాలేషా మాట్లాడుతూ పర్యాటక ప్రదేశంలో హిందువులనే టార్గెట్ చేస్తూ 28 మంది భారతీయుల ప్రాణాలను పాకిస్తాన్ ఉగ్రమూకలు తీసేసారని ఇది క్షమించరాని నేరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రెస్ క్లబ్ జంక్షన్ నుండి చినగదిలి సాయిబాబా టెంపుల్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారతదేశంతో పాటు ఇతర దేశాల సైతం ఉగ్రదాడులను ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి కోట రాంబాబు, కంచుమూర్తి శ్రీనివాసరావు తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేయర్ ఎన్నికకు సర్వం సిద్ధం చేయండి

### విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూరి అశోక్

విశాఖపట్నం ఏప్రిల్ 26 ప్రభాతవార్త




మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక కొరకు చేస్తున్న ఏర్పాట్లలోఎటువంటి లోపాలు లేకుండా సర్వం సిద్ధం చేయాలని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూరి అశోక్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ ను సందర్శించి ఏప్రిల్ 28వ తేదిన జరుపబోవు మేయర్ ఎన్నిక కు చేపడుతున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నిక ఏప్రిల్ 28వ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నికకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు వివరిస్తూ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశమునకు కౌన్సిల్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 10:30 నిమిషాలకు తమ గుర్తింపు కార్డులతో హాజరు కావాలని, ఇతరులను ఎవరినీ కూడా సమావేశంలోనికి అనుమతించబడదని తెలిపారు. సభ్యులు తమ మొబైల్ ఫోన్లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవాలని సూచించారు. మేయర్ ఎన్నికకు సంబంధించిన జీవీఎంసీ అధికారిక లైవ్ టెలికాస్ట్ లింకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఎన్నిక సమావేశం జరుగుతోఉన్నందున ఆరోజున జీవీఎంసీలో శ్రీ వెహికల్ జోన్ అయినప్పటికీ సభ్యులు, అధికారుల వాహనాలను భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా జీవీఎంసీ లోనికి అనుమతించడం జరుగునని ప్రెసైడింగ్ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, కార్యదర్శి బి.వి.రమణ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి.పద్మజ, ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ నూతన కార్డులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని మంత్రి సత్యకుమార్‌కు వినతి

గాజువాక ఏప్రిల్ 26,ప్రభాతవార్త

ఆయుష్మాన్ భారత్ నూతన కార్డులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని కోరుతూ విశాఖ పర్యటనలో వున్న రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కు వినతిపత్రాన్ని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో శనివారం అందజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సంవత్సరానికి ఐదు లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సహాయం ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఆయుష్మాన్ భారత్ కార్డులు ఉన్నా పేదలకు ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సత్యకుమార్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పరశురాంరాజు, నాయకులు పాల్గొన్నారు.





## ప్రమాదవసాత్తు ఓ వ్యక్తి మృతి

గాజువాక,ఏప్రిల్ 26,ప్రభాతవార్త

మద్యం మత్తులో పై అంతస్తు నుంచి కిందకు దూకిన ఓవ్యక్తి మృతి చెందాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిధి ఇండస్ట్రియల్ కాలనీ లో ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. మల్కాపురం సి ఐ విద్యాసాగర్ తెలిపిన వివరాలు ప్రకారం....మల్కాపురం ఇండస్ట్రియల్ కాలనీలో నివాసం ఉంటున్న తుంపాల గోవింద (50) తన ఇంటిపైన నుంచి మద్యం మత్తులో కిందకు దుకడంతో తీవ్రగాయలు పాలయ్యాడు. వైద్యం కోసం సెయింట్ ఆన్స్ హాస్పిటల్‌కు తరలించారు. చనిపోయినట్లు మల్కాపురం పోలీసులకు హాస్పిటల్ వర్గాలు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని,మృతుడు వచ్చే నెల ఉపాధి కోసం విదేశాలకు వెళ్ళవలసి ఉందని, భార్యతో గొడవ పడ్డాడని తాగిన మత్తులో ఇంటి రెండొవ అంతస్తు నుంచి దూకాడని పోలీసులు తెలిపారు.

## బీజేపీ పార్టీలో చేరిన బొడ్డేటి కాశీ విశ్వనాథం

విశాఖపట్నం, ఏప్రిల్ 26,ప్రభాతవార్త



విశ్వనాథ్ కన్వెన్షన్ అధినేత, సీనియర్ రాజకీయవేత్త బొడ్డేటి కాశీ విశ్వనాథం బిజెపి పార్టీలో చేరారు. బొచ్చా కన్వెన్షన్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ బొడ్డేటి కాశీ విశ్వనాథంకు బిజెపి పార్టీ కండువా వేసి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొడ్డేటి కాశీ విశ్వనాథం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితుడనై బీజేపీ పార్టీలో చేరుతున్నానని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి, బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉగ్రదాడులకు నిరసనగా శాంతియుత ర్యాలీ



గాజువాక, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

కాశ్మీర్‌లోని పెహ్లగం ప్రాంతంలో భారతీయులపై జరిపిన ఉగ్రదాడులకు నిరసనగా పారిశ్రామిక ప్రాంతంలో 59వ వార్డ్ బీజేపీ అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం శాంతియుత ర్యాలీ నిర్వహించారు. జింక్ గేట్ నుంచి శ్రీహరిపురం వరకు ఈ ర్యాలీ చేసి అనంతరం ఆంజనేయ స్వామి గుడి కూడలి వద్ద యువకులందరూ కలిసి మానవహారంగా ఏర్పడి ఈ ఘటనలో మరణించినటువంటి అమరులకు వారి ఆత్మ శాంతి చేకూరాలని మౌనం పాటించి నిరసన తెలియజేసారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. భారతీయ అమా యకులను అన్యాయంగా పొట్టనపెట్టుకున్న వారిని ఎట్టి పరిస్థితిలో భారతదేశం విడిచిపెట్టకూడదని తగిన గుణపాఠం చెయ్యాలని అందుకు ప్రధానిమోదీకి అండగా ఉంటామని నినాదాలు చేసారు. బిజెపి సీనియర్ నాయకులు కౌలూరి గురుమూర్తి, బిజెపి నాయకులు సతీష్, టిడిపి నాయకులు హేమారావు, జనసేన నాయ కులు శివ, సంతోష్, రాజేష్, పెద్ద ఎత్తున సీనియర్ నాయకులు, దేశాభిమానులు యువకులు పాల్గొన్నారు.

## వైద్య రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలి

### జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి







విశాఖపట్టణం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైద్య రంగ అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాల్సి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. కేజీహెచ్ కెపాసిటీని పెంచాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఆసుపత్రుల నిర్వహణ కొరకు ప్రత్యేక ఫండ్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. శనివారం ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవ వేడుకలో ఆయన మాట్లాడారు. సీఎస్సార్ సాయం తో ఆసుపత్రులను, ప్రధానంగా కేజీహెచ్ లో పలు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. పీజీ సీట్లు పెంచాలని, రోగులతో పాటు, విద్యార్థులకు, వైద్యులకు సదుపాయాలను విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ ఆదర్శంగా, ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉంటారని మంత్రి పేర్కొన్నారు.

### కొత్త ఆవిష్కరణలకు చిరునామా చంద్రబాబు : సత్యకుమార్

సరికొత్త సంస్కరణలకు, ఆవిష్కరణలకు చిరునామా ముఖ్యమంత్రి చంద్రబాబు అని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కితాబిచ్చారు. శనివారం విశాఖలోని ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవంలో భాగస్వామ్యమైన ఆయన మాట్లాడారు. వైద్య రంగంలో కేజీహెచ్ జీవనాడి అని ఇక్కడ వసతులను విస్తరించాలని అన్నారు. ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. గతంలో మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వక పోయినా ఏఎంసీ పూర్వ విద్యార్థులు విరాళాల రూపంలో అద్భుతమైన భవనాన్ని నిర్మించుకోవటం అభినందనీయమన్నారు. తల్లికి సేవ చేయటంలో భాగంగానే పూర్వ విద్యార్థులు సాయం చేశారని అభివర్ణించారు. స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా హెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించాలని ఆకాంక్షించారు. విశాఖ మంచి నగరమని ఇక్కడ అందరూ ఉండటానికి, పని చేయడానికి ఇష్టపడతారని మంత్రి పేర్కొన్నారు.

### వైద్య రంగానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం : ఎంపీ

వైద్య రంగానికి, అందులో చేపట్టే పనులకు, సేవలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ఏఎంసీ సెంటినరీ లాంటి భవనాలను కట్టడం గొప్ప నిర్ణయం, దీనిని బాగా నిర్వహించటం కూడా ప్రధానం అని ఎంపీ అన్నారు. ఏఎంసీ, విమ్స్ మంచి సంస్థలను, ఎందరికో ఉత్తమ భవిష్యత్తును ఇచ్చాయని పేర్కొన్నారు.

## చంటి బిడ్డను దగ్గరికి తీసుకున్న హొం మంత్రి 'అనిత'

నక్కపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



తనకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర హొం మంత్రి వంగలపూడి అనితమ్మ వద్ద చెప్పడానికి వచ్చిన ఒక చంటి పిల్ల తల్లిని చూసినా అనితమ్మ ఆమె వద్దనున్న ఆ చంటి బిడ్డను దగ్గరకు తీసుకుని ఆమె సమస్యను అడిగి తెలుసు కున్నారు. ఆ సన్నివేశం చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆమె కష్టం విన్న హొంమంత్రి అనిత ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, మండుటెండలో ఎలా వచ్చేవమ్మా అంటూ ఆ బాధితురాలను అడిగి తెలుసుకున్నారు. చంటి బిడ్డని బాగా చూసుకోమని ఆశీర్వదించారు. వారిపట్ల అనితమ్మ చూపించిన ఆదరణ చూసిన బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన స్పీకర్ సతీమణి పద్మావతి

నర్సీపట్నం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో, ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న డ్రైనేజ్ కాలువకు 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ప్రత్యేక చొరవతో రూ. 26 లక్షల నిధులను స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మంజూరు చేయించారు. ఇటీవల కాలంలో ఈ కాలువ అభివృద్ధి పనులకు అట్టహాసంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. శనివారం కౌన్సిలర్ పద్మావతి ఈ పనులను స్వయంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అవసరమైన పలు సూచనలు చేశారు. కాలువ పనులు ప్రజలకు ఉపయుక్తంగా, శాశ్వత పరిష్కారంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు, వార్డు నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సాధనలో విశాఖపట్టణమే

విశాఖపట్టణం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిక తలసరి ఆదాయం కలిగిన విశాఖపట్టణమే స్వర్ణాంధ్ర సాధనలో గేమ్ ఛేంజర్ గా నిలుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు, నాలెడ్జ్ హబ్‌గా తయారు చేసేందుకు చిరునామాగా నిలిచిని విశాఖలో అభివృద్ధి కారకాలు అనేకం ఉన్నాయన్నారు. రెండు మూడేళ్లలో విశాఖపట్టణంలో పెను మార్పులు చూడనున్నారని, భోగాపురం ఎయిర్ పోర్టు దాదాపు పూర్తయ్యిందని, అతి త్వరలోనే మెట్రో వస్తుందని, నిర్ణీత కాలంలోనే పూర్తవుతుందని పేర్కొన్నారు. విశాఖపట్టణంలోని ఆంధ్రా మెడికల్ కళాశాల సెంటినరీ భవన ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రాష్ట్ర భవిష్యత్తు కోసం, సాంకేతిక విప్లవం కోసం సుదీర్ఘ ప్రసంగం చేశారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా రూ.50 కోట్లతో నిర్మించిన సెంటినరీ భవనాన్ని, పైలాన్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంబేద్కర్ ఆడిటోరియంను, డిజిటల్ లైబ్రరీ, విజ్ఞాన పరిశోధనా కేంద్రాలను రిమోట్ సాయంతో ఆవిష్కరించారు. నూతనంగా నిర్మించిన భవన సముదాయంలోని అన్ని విభాగాలను పరిశీలిం చారు. అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన సదస్సులో పలు అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ " అందరూ జన్మభూమి రుణం తీర్చుకోవాలనే సదుద్దేశంతో ఉండటం వల్ల ఆంధ్రా మెడికల్ కళాశాలలో అద్భుతమైన సెంటినరీ కట్టడం అందుబాటులోకి వచ్చింది. జన్మభూమి ఆదర్శంగా భవన నిర్మా ణం జరగటం సంతోషం దాయకం. దీనికి కృషి చేసిన ఆంధ్రా మెడికల్ కాలేజ్ వారికి అభినందనలు. ముందుకు వచ్చిన వెయ్యి మంది దాతలకు కృతజ్ఞతలు. భారతదేశంలోనే అత్యంత పురాతన కళాశాల్లో ఆంధ్రా మెడికల్ కాలేజీ ఒకటి కావటం విశేషం. ఉమ్మడి ఆంధ్రప్రదేశలో మొట్టమొదటిది. రేపటి తరానికి స్ఫూర్తిగా 1.4 ఎకరాల భూమిలో రూ.50 కోట్ల విరాళాలతో అద్భుతమైన కట్టడం నిర్మించారు. ఇది రాష్ట్రంలోని ఎన్నో సంఘటిత పనులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. దీని ఆధారంగా గుంటూరు, కాకినాడ, కర్నూలు, విజయవాడ సిద్ధార్థ మెడికల్ కాలేజీల్లో కొత్త అలుమ్నీ కట్టడాలు ప్రారంభమవుతున్నాయి " అని ముఖ్యమంత్రి అన్నారు.

### ఎయిమ్స్‌కు ధీటుగా కేజీహెచ్‌ను తీర్చిదిద్దుతాం

"భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎయిమ్స్‌కు దీటుగా కేజీహెచ్ ను అభివృద్ధి చేస్తాం. ఇప్పటికే వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేశాను. త్వరలోనే ఆ పని మొదలవుతుంది. గతంలో ఏఎంసీకి మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తామని ఇవ్వలేదు. 1923లో ఆవిర్భవించిన ఆంధ్రా మెడికల్ కాలేజీ ఎందరో మహామహులను అందించింది. ఎప్పుడైనా ఎక్కడైనా పేసెంట్ సౌకర్యాల గురించి ఆలోచించి పనులు మొదలు పెడతాం. ఇక్కడ మాత్రం మెడికల్ విద్యార్థుల కోసం ఆలోచించి సెంటినరీ బిల్డింగ్ ను అందుబాటు లోకి తీసుకొచ్చారు. దీని సాయంతో వారు అన్ని సౌకర్యాలు పొందవచ్చు. డిజిటల్ లైబ్రరీని, రీసెర్చ్ సెంటర్ను ఉపయోగించి భవిష్యత్తులో ఉత్తమ స్థానాలకు ఎదగొచ్చు. వైద్య విద్యార్థులు బాగుంటే సమాజం బాగుంటుంది. ఏఎంసీ మిగతా వాటికి స్ఫూర్తిగా నిలుస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

### విశాఖపట్టణానికి అన్ని విధాలుగా ఉజ్వల భవిష్యత్తు ఉంది

"రాష్ట్రంలోనే కీలకమైన విశాఖపట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. భవిష్యత్తులో కొత్తకొత్త ప్రాజెక్టులు వస్తున్నాయి. రానున్న రెండు మూడేళ్లలో ఇక్కడ పెనుమార్పులు చోటు చేసుకుంటాయి. ఆర్థిక రాజధానిగా ఎదుగుతుంది. నాలెడ్జ్ హబ్‌గా మారుతుంది. గూగుల్, టాటా సహకారంతో, ఏఐ తోడుతో సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సా మారుతుంది. ప్రశాంతతకు మారుపేరైన ఈ నగరంలో ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు" అని అన్నారు.

### పీ-4 విధానం ద్వారా ఆర్థిక అసమానతలకు శాశ్వత విముక్తి

"పీ-4 విధానం ద్వారా ఆర్థిక అసమానతలు శాశ్వతంగా తొలగిపోతాయని ముఖ్యమంత్రి అన్నారు. ధనవంతులు పేదవారిని ధనవంతులుగా మార్చే ప్రాజెక్టు ఇది. దీని ద్వారా బంగారు భవిష్యత్తు ప్రతి ఒక్కరికీ వస్తుంది. ప్రపంచంలోనే తెలుగు వారు నెం.1గా ఉంటారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా అందరూ శ్రమిస్తే ఇది సాధ్యమవుతుంది. ప్రపంచంలోనే భారత దేశం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, అది భవిష్యత్తులో 3వ స్థానానికి చేరుతుందని విశ్వవిస్తున్నాను. 2028 నుంచి అత్యధిక గ్రోత్ రేట్ ఉన్న దేశంగా భారత్ నిలుస్తుంది. నేను 1998లో ఐటీ కోసం మాట్లాడాను. దానికి ఊతం పలుకుతూ చదువు, ఉద్యోగ రంగాల్లో మహిళలకు 33 శాతం అవకాశం కల్పించాను. దాంతో ఈ రోజు మహిళలు పురుషులు కంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఒకప్పుడు ఇండియా నుంచి బ్రెయిన్ డ్రెయిన్ అవుతుందని అందరూ అనే వారు. నేడు ఆ పరిస్థితి బ్రెయిన్ గెయిన్ స్థితికి మారింది. ఏ చదువు చదివే వారికైనా ఐటీ డిగ్రీ ఉంటే వారి భవిష్యత్తులో ఎదుగుదలకు బాగా ఉపయోగపడుతుంది. వైద్య రంగంలో విజ్ఞానానికి, సాంకేతిక తోడైతే విప్లవాలు జరుగుతాయి. దీనికి అనుగుణంగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో డేటా లేక్ తీసుకొచ్చాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ ద్వారా అనుసంధానం చేశాం. భవిష్యత్తులో ఏ పథకం అమలుకైనా, ఏ కార్యక్రమం చేపట్టడానికైనా అది దోహదపడుతుంది. కుప్పంలో ఏఐ సాయంతో సరికొత్త ప్రాజెక్టు చేపడుతున్నాం. అది విజయవంతం అయితే ప్రపంచానికి మన సాంకేతిక విజ్ఞానం మార్గదర్శిగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరి అలవాట్లు మారాలి. ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా తయారవ్వాలి. వైద్య ఖర్చులు తగ్గే పరిస్థితి రావాలి. రియల్ టైం డేటా సాయంతో సరికొత్త ఆవిష్కరణలు చేపట్టాలి. టాప్ 10 రోగాలకు వాటితో పరిష్కారం చూపాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నాం..

"రాష్ట్రంలో వైద్య రంగాన్ని పటిష్టం చేస్తున్నాం. దీనిలో భాగంగానే అనకాపల్లిలో నైపర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖలో రూ.60 కోట్లతో లెవెల్ -2 క్యాన్సర్ సెంటరను అందుబాటులోకి తీసుకొస్తాం. కేజీహెచ్ ను సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సా ఎయిమ్స్‌కు దీటుగా తీర్చిదిద్దుతాం. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. అలాగే ఇప్పుడు కూడా సాంకేతిక సాయంతో విప్లవాలు జరుగుతాయి. పీ-4 విధానం, స్వర్ణాంధ్ర ఏ 2047 వేదికలగా సంపద సృష్టిస్తాం. ప్రజలకు బంగారు భవిష్యత్తును అందిస్తాం. అంబేద్కర్, అబ్దుల్ కలాం, ఎన్టీఆర్ లాంటి మహనీయులు పాటించిన విధానాలు ఎందరికో స్ఫూర్తి నింపాయి. వారిని ఆదర్శంగా తీసుకొని స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు కృషి చేస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, హొం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ శ్రీభరత్, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, ఇతర ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, ఎన్.టి.ఆర్. యూనివర్శిటీ వీసీ పి. చంద్రశేఖర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ డీఎస్వీఎల్ నరసింహం, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏఎంసీ ఛైర్మన్ టి. రవిరాజు, ఏఎంసీ ప్రిన్సిపాల్ కేవీఎస్ఎం సంధ్యాదేవి, డా.రవి వెంకటాచలం, డా.బి. దేవీమాధవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.కె.శివానంద, డా.పెదవీర్రాజు, డా.ఎస్.కె.ఈ. అప్పారావు, డా. శశిప్రభ, డా. టి. రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కాలంలో రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు


7వ తరువాయి ..

ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏరియా ఆసుపత్రి తీవ్రంగా నష్టపోయిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి ఆసుపత్రిని పునరుద్ధరించేందుకు తాను కృషి చేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ఆసుపత్రి పడకల సంఖ్యను 150 నుంచి 200కి పెంచే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వేములపూడి పీహెచ్సీలో కూడా పడకల సంఖ్య పెంచేందుకు తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజల దీవెనలతోనే స్పీకర్‌గా సేవ చేసే అవకాశం లభించిందని, చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. రూ. 21 కోట్లతో బైపురెడ్డిపాలెం వంతెన నుంచి కోటవురట్ల మండలం కొత్తూరు వరకు పక్కా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వేములపూడిలో రోడ్డు విస్తరణకు స్థానికులు సహకరించాలని కోరారు. వేములపూడికి రూ. 68.50 లక్షలు, పెద ఉప్పరగూడెం రోడ్డుకు రూ. 10 లక్షలు, అప్పన్నపాలెంకు రూ.20 లక్షలు, చిన ఉప్పరగూడెంకు రూ. 1.20 లక్షలతో రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కపల్లి నూకాలమ్మ, జనసేన కన్వీనర్ సూర్యచంద్ర, స్థానిక నాయకులు బోళెం రాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, జడ్పీటీసీ సుకల రమణమ్మ, ఆర్డీవో వీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## వేదం పరమాత్మ స్వరూపం

జగదాంబ ఏప్రిల్ 26 ప్రభాతవార్త

అస్సాం గార్డెన్స్ గల శ్రీ శివరామకృష్ణ దేవస్థానం ప్రాంగణంలో తిరుమల తిరు పతి దేవస్థానములు, దేవాదాయ ధర్మా దాయశాఖ శ్రీ శివరామకృష్ణ దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఆలయ ఈవో జివి రమాభాయి సహకారంతో టీటీడీ ప్రతినిధి గుళ్ళపల్లి దత్తాత్రేయ ఘనాపాఠీ ఆదేశానుసారం సనాతన ధర్మ పరిరక్షణార్థం టీటీడీ అధర్వణ వేద పండితులు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సేవా సదన్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అక్కా జోష్యుల రమేష్ శర్మ సారధ్యంలో సనాతన ధర్మ పరిరక్షణార్థం లోక కళ్యాణార్థం సంపూర్ణ చతుర్వేద పారాయణం జరిగింది. మూడవరోజు సామూహిక సంపూర్ణ వేద పారాయణంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అక్క జోష్యుల రమేష్ శర్మ ప్రసంగిస్తూ వేదం పరమాత్మ స్వరూపమని వేద వైభవాన్ని కొనియాడారు. ఎక్కడ వేద పారాయణం జరుగుతుందో అక్కడ లోక కళ్యాణం సిద్ధిస్తుందని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానముల సహకారంతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు 15 మంది వేద పండితులు పాల్గొని ముక్తకంఠంతో చతుర్వేద పారాయణం చేశారు. ఆధ్యాత్మికంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జి భార్గవ శర్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ఆలయ సిబ్బంది కే మన్మథ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి

కొమరాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

సచివాలయాల పరిధిలో అర్హులైన వృద్ధులు సీనియర్ సిటిజన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని కొమరాడ ఎంపీడీవో మల్లికార్జునరావు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ వృద్ధులు సమీపంలోని సచివాలయాల్లో దరఖాస్తు చేసుకుంటే పరిశీలన అనంతరం సిటిజన్ కార్డు అందిస్తారని తెలిపారు. దరఖాస్తుతో పాటు పాస్ ఫోటో, ఆధార్ కార్డు జిరాక్స్ అందించాలన్నారు. ఆధార్‌తో లింక్ అయిన ఫోన్ నెంబర్ సచివాలయంకి తీసుకు వెళ్ళవలసి ఉంటుందన్నారు. ఈ కార్డు పొందేందుకు రూ.40 చెల్లించాలని ఆయన చెప్పారు.

## ఘనంగా బంగారమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

శృంగవరపుకోట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలోని భవానీనగర్‌లో శ్రీబంగారమ్మ తల్లి అమ్మవారి ఆలయ 13వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గ్రామ ప్రజలు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక ఆలయం వద్ద మధ్యాహ్నం గ్రామ పెద్దలు ఆదారి సూరప్పారావు దంపతుల ఆర్థిక సహాయంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వార్షికోత్సవ వేడుకల్లో గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు విచ్చేశారు.

## మత్తులో జీవితాలను చిత్తు చేసుకోవద్దు : ఎక్సైజ్ సిఐ సిహెచ్ చక్రవర్తి




చీపురుపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మత్తు పానీయాలకు అలవాటు పడి ఏ ఒక్కరూ తమ జీవితాలను చిత్తు చేసుకోవద్దని చీపురుపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చక్రవర్తి అన్నారు. శనివారం చీపురు పల్లి రైల్వే స్టేషన్ ప్రాంగణంలో గల ఆటో స్టాండ్ వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, స్థానికులకు మత్తు పానీయాల అలవాటు వలన జరిగే నష్టాలను వివరిస్తూ చైతన్య సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆటోలు నడుపుతున్న డ్రైవర్లు ప్రత్యేకించి మద్యం సేవించడం వలన వారి ఆరోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులు కూడా అధికమవుతాయని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు సైతం ప్రమాదం బారిన పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. సిఐ చక్రవర్తితో పాటు ఎస్సై గిరీష్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మల్లిక్ నాయుడు

చీపురుపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శనివారం చీపురుపల్లి శాసనసభ్యు లు కిమిడి కళా వెంకట రావు తనయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిమిడి మల్లిక్ నాయుడు కలిసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలోని మత్స్యకారు కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొల్పేందుకు శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎచ్చెర్ల మండలం, బుడగుట్లపాలెంలో హెలిప్యాడ్ వద్ద టిడిపి యువనాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మత్స్యకార చేయూత పథకం పేరుతో మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున ఆర్థికసాయం అందించనున్నారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల మేర లబ్ధి చేకూరుతుందని ఆయన వివరించారు.

## కౌన్సిలర్లంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి వెనక్కి రండి



బొబ్బిలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఇటీవల బొబ్బిలి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మా నానికి జిల్లా కలెక్టర్ కొంతమంది తెలుగుదేశం నాయకులు లిఖిత పూర్వమైన సమాచారం అందజేయడంతో ఈనెల 29న మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు అధికారులు సంసిద్ధత వ్యక్తం చేశారు. దీని దరిమెలబొబ్బిలి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టడానికి కొంతమంది వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లను దాచి ఉంచి వారిచే బలవంతంగా అవిశ్వాస తీర్మానాన్ని పెట్టేందుకు బొబ్బిలి రాజులు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్.వెంకట చిన్న అప్పలనాయుడు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసిపి నుంచి బి ఫామ్ తీసుకొని టీడీలో టిడిపిలోకి దొడ్డి దారిన వెళుతున్న నాయకులంతా పార్టీ నిబంధనలకు కట్టుబడి తిరిగి వెనక్కి రావాలని కోరారు. దీనిపై కోర్టుకు కూడా వెళ్లడం జరిగిందని సోమవారం కోర్టు ఏదో నిర్ణయం చెబుతుందని అన్నారు. సంపంగి వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధిలో పశువైద్యం కీలకం

గరివిడి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



గ్రామీణాభివృద్ధిలో పశువైద్యం కీలకంగా నిలుస్తుందని రిటైర్డ్ ప్రొఫెసర్ డా.జగదీశ్వర రావు అన్నారు. ప్రపంచ పశువైద్య దిన వేడుకలు గరివిడి పశు వైద్య కళాశాలలో శనివారం ఘనంగా జరిగాయి. కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జి డా.మురళీ ధర్ పర్యవేక్షణలో, కళాశాల అసోసియేట్ డీన్ డా.మక్కేన శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి పాల్గొని పశువైద్యంపై పలు అంశాలు వివరించారు. విద్యార్థులు మధ్య నిర్వహించిన క్విజ్, వ్యాస రచన,ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ తదితర పోటీల్లో విజేతలకు బహుమతులు అతిథులు అందించారు. కార్యక్రమంలో పశువైద్య బోధకులు, పశు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల తలసరి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్




నెల్లిమర్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ప్రజల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ నెలాఖరు లోగా ప్రణాళికలు సిద్ధం చేసి లక్ష్యాల సాధనకు ముందడుగు వేయాలని జిల్లా, కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ సూచించారు. ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విజన్ 2047కు సంబంధించి నిర్వహించిన నెల్లిమర్ల నియోజక వర్గ స్థాయి అదికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ 2047కు అనుగుణంగా ప్రతి అధికారి గ్రామ స్థాయి నుంచి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ ప్రణాళికలను మే ఒకటో తేదీ నుంచి అమలు చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇక నుంచి సమీక్ష సమావేశాలు ఉండబోవని, నేరుగా తాను గ్రామాల్లోనికి వచ్చి అమలు తీరును పరిశీలిస్తానన్నారు. భోగాపురం విమానాశ్రమానికి మూడు కిలో మీటర్ల దూరంలో 2 స్టార్ హొటళు ఏర్పాటవుతున్నాయని, మరో 3 హొటళ్ల ఏర్పాటుకు యాజమాన్యాలు ముందుకు వచ్చాయని అన్నారు. సిపిఓ బాలాజీ జిల్లా వ్యవసాయ అధికారి రామారావు పశుసంవర్ధక శాఖ జెడి రమణ ఉద్యానశాఖ డిడి జమదగ్ని ఏపీఎంఐపి డిడి లక్ష్మీనారాయణ నెల్లిమర్ల నియోజక వర్గంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు తహాశీల్దార్లు వ్యవసాయశాఖ అధికారులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెంబర్ వన్ గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

### ఆదర్శంగా నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు


మెరకముడిదాం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షల ఫలితాల్లో 82% ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యా శాఖ అధికారి ఎం.చంద్రశేఖర్ వెల్లడించారు. అదేవిధంగా అత్యధిక శాతంగా బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఉన్న 11 పాఠశాలల్లో 11 మంది విద్యార్థులకు అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్స్‌గా నిలిచారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి : తహశీల్దార్ అజురఫీ జాన్

మెరకముడిదాం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



మండలంలో గల అన్ని రేషన్ డిపో డీలర్లు సకాలంలో సరుకులు విడిపించి ఎండీయు ఆపరేటర్లు ద్వారా లబ్దిదారులుకు సరుకులు అందే విధంగా కృషి చేయాలని మండల తహశీల్దార్ అజురఫీ జాన్ కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీలర్లు, ఎండీయు ఆపరేటర్లతో తహసీల్దార్ సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ అజురఫీ జాన్ మాట్లాడుతూ డీలర్లుకు ఇచ్చిన జాబితా ప్రాప్తి మేరకు లబ్దిదారులు అందరికీ ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలని ఆయన అన్నారు. మండలంలో గర్భాం, సాతాంవలస, మెరకముడిదాం సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని, వీటిలో మెరకముడిదాం ఆధార్ కేంద్రంలో ఆపరేటర్ దీర్ఘకాలికంగా సెలవులో ఉన్నందున అక్కడ ఆధార్ కేంద్రం పని చేయటం లేదని, మిగతా రెండు ఆధార్ కేంద్రాల్లో లబ్దిదారులకు ఈకేవైసీ చేయించాలని ఆయన అన్నారు. సిఎస్డీటీ నాగలక్ష్మి, డీలర్లు సంఘం జిల్లా డివిజనల్ ఉపాధ్యక్షులు కెంగువ శ్రీను, మండల డీలర్లు సంఘం అధ్యక్షులు సుంకరి జయసింహ నాయుడు, ఉపాధ్యక్షులు గొర్లె ఆనంద్, డీలర్లు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను ఉపయోగించుకోవాలి : లైబ్రరియన్ వాణి



రామభద్రపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో పౌర గ్రంథాలయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తేదీ 28-4-2025 నుండి 26-6-2025 వరకు నిర్వహించబోయే వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం గురించి లైబ్రేరియన్ స్థానిక మండల విద్యా శాఖాధికారిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చింతల వీధి, పూడి వీధి, అగురువీధి, వై.హెచ్.సి.కాలనీ మొదలైన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి తెలియజేయడం జరిగింది. విద్యార్థులకు కథలు చదవించడం, కథలు చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్, క్విజ్, డ్రాయింగ్, కారమ్స్, చెస్, డాన్స్, పాటలు పాడటం, కబడ్డీ, మ్యూజికల్ చైర్ వంటి వినోదాత్మకమైన పోటీలను నిర్వహించడం జరుగుతుందని, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జూన్ 6న ప్రముఖులచే బహుమతి ప్రధానం చేస్తారని కావున ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## నవధాన్యాల సాగుతో రసాయనికి ఎరువులకు స్వస్తి

పాచిపెంట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



నవధాన్యాల రైతులు సాగు చేయడం వలన మూడు నుండి ఐదు సంవత్సరాల పాటు ఎలాంటి ఎరువులు వాడకుండానే లేదా రసాయన ఎరువులుకు స్వస్తి పలకవచ్చని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. గత మూడు సంవత్సరాలుగా వేసవిలో పీఎండీఎస్ నవధాన్య విత్తనాలను వేసి పత్తి, మొక్కజొన్న మూడు ఎకరాలలో సాగు చేస్తున్నానని భూమి ఆరోగ్యం మెరుగుపడటం వలన రసాయన ఎరువులపై పెట్టుబడి తగ్గడమే కాకుండా ప్రస్తుతం దిగుబడి కూడా పెరిగిందని అమ్మ వలస గ్రామ రైతు రెయ్యి వెంకట్రావు అన్నారు. ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ శిక్షకులు హేమ సుందర్ మాట్లాడుతూ మండలంలో రైతులు కొన్ని సంవత్సరాలుగా మొక్కజొన్న తర్వాత మరల పీఎండీఎస్ నవధాన్యాలు విత్తనాలు సాగుచేయాలని తెలిపారు. ప్రకృతి సేద్య సిఆర్పిలు విజయ్ తిరుపతి నాయుడు శ్రీను సురేష్ కుమార్, సుమలత పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



పార్వతీపురం, ఏప్రిల్26, ప్రభాతవార్త

పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. పట్టణం 17వ వార్డు బంగారమ్మకాలనీకి చెందిన కొమ్మాన శ్రీనివాసరావు రూ.1,06,146 మండలం అడ్డాపు శీల గ్రామానికి చెందిన చీపురుపల్లి ప్రదీప్ (డెత్) వారి తరుపున తల్లిదండ్రులకి రూ.2,26,041 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. టిడిపి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

నెల్లిమర్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త



ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్రపరిచే నెల్లిమర్లలోని ఇ.వి.ఎం.గోదాంను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ శనివారం తనిఖీ చేశారు. ఇ.వి.ఎం.ల గోదాం షట్టర్లకుకు వేసిన సీలును, ఇ.వి.ఎం.ల భద్రత కోసం ఏర్పాటు చేసిన సిసిటివి కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. ఇ.వి.ఎం.ల భద్రత విషయంలో అప్రమత్తంగా వుండాలని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి నెల్లిమర్ల తహశీల్దార్ బి.సుదర్శనరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ భాస్కర రావు,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ వివి ఆర్ జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన రిషితకు సత్కరించిన కలెక్టర్



కురుపాం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలలో కురుపాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మ(త)ాపు రిషిత 591 మార్కులతో పార్వతీపురం మన్యం జిల్లాలో గల జెడ్పి మేనేజ్మెంట్ స్కూల్స్‌లో ప్రథమ స్థానం, జిల్లాలో ద్వితీయ స్థానం సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సత్కరించారు. శనివారం పార్వతీపురంలో జరిగిన కార్యక్రమంలో మ(త)ాపు రిషితతో పాటు ప్రధానోపాధ్యాయులు తోట శంకరరావుని కూడా సత్కరించారు. కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ విద్యార్థినిని ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా విద్యా శాఖాధికారిణి, డిప్యూటీ డియివో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మార్క్ఫెడ్ చైర్మన్ బంగారు రాజు

నెల్లిమర్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త



మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బోడగట్లపాలెం గ్రామానికి శనివారం వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును హెలిపాడ్ వద్ద ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు కలిసి స్వాగతం పలికారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకార భరోసాను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఒక్కో మత్స్యకారుడికి ఎంతవరకు పదివేల రూపాయలు భరోసాగా ఉన్న మొత్తాన్ని చంద్రబాబు 20 వేలకు పెంపుదల చేశారు. ఈ మొత్తాన్ని తన చేతుల మీదుగా మత్స్యకారులకు పంపిణీ చేశారు. పలువురు మంత్రులు, ఉత్తరాంధ్ర జిల్లాల టిడిపి ప్రముఖులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల దృష్ట్యా సోదాలు : ఎస్ఐఎల్ దామోదర్‌రావు



చీపురుపల్లి, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

దేశంలో నెలకొన్న అకృత్యుల కారణంగా శాంతి భద్రతల దృశ్య చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎల్ దామోదర్ రావు సిబ్బంది విరివిగా సోదరులు నిర్వహిస్తు న్నారు. శనివారం పట్టణ పరిధిలోని లావెరు రోడ్డులో వాహన తనిఖీలను ముమ్మరం చేస్తూ రికార్డును పరిశీలిం చారు. వ్యక్తుల వారీగా వారి వివరాలను సేకరించి చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపుల బారికెట్లను ఏర్పాటు చేసి వాహ నాలను తనిఖీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే పట్టణ పరిధిలోని పలు లాడ్జిలలో రికార్డును పరిశీలించి నివాసం ఉంటున్న వారిని వ్యక్తులు వారీగా ప్రశ్నిస్తూ వారి వివరాలు సేకరించి సంబంధిత యజమానులకు తగు సూచనలు చేస్తున్నారు.

## టౌన్‌లో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు : పట్టణ సీఐ




సాలూరు, ఏప్రిల్ 26,ప్రభాతవార్త

సాలూరు పట్టణ పలు ప్రాంతాలలో పోలీస్ సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించామని టౌన్ సీఐ అప్పల నాయుడు స్థానిక విలేకరులకు వాట్సాప్ ఫొటోస్ వీడియో ద్వారా సమాచారం అందించారు. శనివారం ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం ఈ మధ్య జరిగిన జమ్మూ కాశ్మీర్ పర్యాటకులపై టెర్రరిస్ట్ ఎటాక్ జరిగిన ఘటన నేపథ్యంలో తనిఖీలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగా పోలీస్ అండ్ బాంబ్ స్క్వాడ్ తో పట్టణ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల లగేజ్ అలాగే గవర్నమెంట్ ఆఫీసులను ఇంకా లాడ్జీలను చెక్ చేసామన్నారు. అంతే కాకుండా జాతీయ రహదారిపై కార్లను క్షుణ్ణంగా పరిశీలించామని తెలియజేశారు. టౌన్ ఏఎస్ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం

పార్వతీపురం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త



పట్టణ పోలీస్ పక్కా సమాచారంతో పట్టణ శివారులో దాదాపు 44 కేజీల గంజాయిని శుక్రవారం రాత్రి పట్టుకున్నారు. సిఐ మురళీధర్ మాట్లాడుతూ పక్క సమాచారంతో పాలకొండ డిఎస్పి రాంబాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాలతో టౌన్ ఎస్ఐ గోవింద్ పట్టణ శివారులో శుక్రవారం రాత్రి గస్తీ నిర్వహించగా తమిళనాడుకు సంబంధించిన టిఎన్ 29 బిహెచ్ 3337 నెంబర్ గల కారులో ఆరుగురు వ్యక్తులు గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నారని అన్నారు. పట్టుకున్న వారిని ప్రశ్నించగా గంజాయిని ఒరిస్సా నుండి తమిళనాడుకు తీసుకెళుతున్నామని చెప్పారని అన్నారు. వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## కనీసం డేటా కూడా లేదు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

పెన్షన్ల విషయంలో కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ విషయంలో అర్హులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో భర్త చనిపోయిన ఏడాది వరకు భార్యకి పెన్షన్ వచ్చేది కాదన్నారు. వైసీపీ అధికారంలో నుంచి దిగేవరకు వితంతు పెన్షన్లు ఇవ్వలేదని ఆయనన్నారు. కనీసం ఇందుకు సంబంధించిన డేటా కూడా సేకరించలేక పోయారని ఆరోపించారు. కానీ ఇపుడు పరిస్థితి వేరని, భర్త చనిపోయిన నెల రోజుల్లోనే భార్యకు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. భర్త చనిపోయిన మొదటి నెలలోనే భార్యకి పెన్షన్ ఇవ్వబోతున్నామని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు కొత్తగా 30 వేలమందికి వితంతు పెన్షన్ ఇచ్చామన్నారు. పెండింగ్‌లో ఉన్న మరో 90 వేల మందికి కూడా వచ్చే నెల ఒకటో తేదీన పెన్షన్ ఇస్తామన్నారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.35 కోట్లు అదనపు భారం పడనుందన్నారు. అయితే, సంబంధించిన ధ్రువ పత్రాలు ఇచ్చిన తర్వాతే ఫించన్ మంజూరు చేస్తామని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. అర్హులందరూ ఈ నెల 30వ తేదీకి ధ్రువ పత్రాలు అందజేయాలని తెలిపారు. వచ్చే రెండేళ్లలో 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని, గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రాంతాన్ని బట్టి పరిశ్రమలు రానున్నాయన్నారు. ఒక్కో ప్రదేశంలో ఆయా పరిస్థితులకు అనుగుణంగా వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. పరిశ్రమలు పెడతామని చెప్పి వెనక్కి తగ్గిన వారి దగ్గర భూముల్ని స్వాధీనం చేసుకుంటున్నామని మంత్రి కొండపల్లి స్పష్టం చేశారు. జిల్లాలోని బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో 12 ఎకరాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నామన్నారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి, పార్టీ నాయకులు బొద్దల నరసింగరావు, ప్రసాదుల ప్రసాద్, కొండపల్లి భాస్కరరావు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## కొత్తగా ఒరిగిందీ లేదు.... ఒరగబెట్టేదీ లేదు : చిన్న శ్రీను



విజయనగరం, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు కొత్తగా ఒరిగింది, ఇంకా కొత్తగా ఒరగబోయేదీ ఏమీ లేదని వైసీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు ఆక్షేపించారు. శనివారం జిల్లా పరిషత్ లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గురించి మంత్రి కొండపల్లి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఇవ్వబోయే పెన్షన్లు భర్త చనిపోతే భార్యకు బదిలీ చేస్తున్నారే తప్ప కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదని... ఇలా చేయడం వలన వితంతువుల సొమ్మును ప్రభుత్వం ఆదా చేసుకుంటోందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి అన్ని సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి పథకాలు అందించే వాళ్ళమని, అలాంటిది ఈ ప్రభుత్వంలో సంవత్సరం గడుస్తున్నా ఏ ఒక్క పథకం కూడా అమలు కాలేదని ఎద్దేవా చేశారు. కనీసం ఒక కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని అపహాస్యం చేశారు. ఎన్నికల హామీలో భాగంగా మత్స్యకారులకు వేట నిషేధం సమయంలో గత ప్రభుత్వం పదివేల రూపాయలు ఇచ్చేదని చెబుతూ దానిని రూ.20,000 చేస్తానని మాట ఇచ్చారని గుర్తు చేశారు. గత సంవత్సరంతో పాటు మరో రూ.20,000 కూడా కలిపి మొత్తం రూ.40 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు.. పోలవరం స్టోరేజ్ కెపాసిటీ ఎత్తును తగ్గించడం వలన ఉత్తరాంధ్రా జిల్లాలకు అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. మేధావులు, నిపుణులు చెప్పినా ఈ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందని విమర్శించారు. వైసీపీ నాయకులపై కేసులు పెడుతున్న మద్యం పాలసీలపై మాట్లాడుతూ ఇవన్నీ న్యాయస్థానంలో నిలబడవని వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్యాయం గానీ పొరపాటు గానీ జరగలేదని స్పష్టం చేశారు.

## ఐసిటీసీ విభాగానికి అత్యుత్తమ అవార్డు

గజపతినగరం,ఏప్రిల్ 26, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అంతర్భాగంగా ఉన్న ఐ.సి.టి.సి విభాగం కేంద్ర స్థాయిలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాల అవార్డు గెలుచుకుంది. హెచ్ఐవి అను మానితులకు నిర్వహించే పరీక్షలు, వారికి అందించే ఇతర సేవలలో అధిక నాణ్యత ప్రమాణాలు పాటించినందుకు ఈ అవార్డు లభించినట్లు ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీష్ తెలిపారు. ఈ అవార్డు విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీ మైక్రోబయాలజీ విభాగంలో హెడ్ ఆఫ్ డిపార్టుమెంటు డాక్టర్ రత్నకుమారి, డాక్టర్ శివ కళ్యాణి, డా.శిరీష, ఐసీటీసీ విభాగంలో గల ల్యాబ్ టెక్నీషియన్ నల్ల. ధనరాజు శుక్రవారం అందుకున్నారు. జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారిని డా.రాణి, అలాగే ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.జగదీష్, వైద్యులు, సిబ్బంది ఐసీటీసీ విభాగ బృందానికి అభినందనలు తెలిపారు.

## చంద్రబాబును కలిసిన నాగార్జున

చీపురుపల్లి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నయుడు శ్రీకాకుళం పర్యటనలో భాగంగా శనివారం నాడు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.రాష్ట్రంలోని మత్స్యకారు కుటుంబాల్లో పండగ వాతావరణం నెలకొల్పేందుకు శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎచ్చెర్ల మండలం, బుడగుట్లపాలెంలో హెలిప్యాడ్ వద్ద టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున స్వాగతం పలికారు.



## ఆఫీస్ సబార్డినేటర్‌గా శీరిషకు నియామకపు ఉత్తర్వులు



కవిటి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఉద్యోగం చేస్తూ మరణించిన ఉపాధ్యాయ/ ఉపాధ్యాయేతర సిబ్బంది కుటుంబీకులలో ఒకరికి ఉద్యోగం కల్పించుటలో భాగంగా బంగారి గణేష్ కుమార్తె బంగారి శిరీషకు ఆఫీస్ సబార్డినేట్‌గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజపురంలో నియమిస్తూ నియామక ఉత్తర్వులను జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్ అందజేశారు.

## ఒంటరైన వృద్ధురాలను ఆశ్రయం కల్పించిన సీతయ్య ఫౌండేషన్

కంచిలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



భర్తను కోల్పోయి సంతానం లేక ఒంటరితనంతో శేష జీవితం గడుపుతున్న వృద్ధురాలు, పేటూరు సవరదేవి పేట గ్రామానికి చెందిన ఇసురు కర్రమ్మ (70)ను గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు శనివారం మానవతా దృక్పదంతో సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు ఆశ్రయం కల్పించారు. ఒంటరై పక్షవాతంతో బాధ పడుతున్న వృద్ధురాలను ఆశ్రమం దరి చేర్చి సేవలో తరించిన స్వచ్ఛంద సంస్థ మిత్రులు పేటూరు గ్రామానికి చెందిన దుర్గాశి మాధవరావు, బాగధర్మారావులకు సీతయ్య ఫౌండేషన్ తరపున నిర్వాహకులు గుల్ల మోహనరావు, గుల్ల రమేష్‌లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ లోక్‌అదాలత్ వాయిదా



కోటబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

స్థానిక జూనియర్ సివిల్‌కోర్టు ఆవరణలో మే నెల 10వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ జూలై 5వ తేదీకి వాయిదా పడిందని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసులు, న్యాయవాదులు, కక్షిదారులు జూన్ 5వ తేదీన జరగనున్న లోక్‌అదాలత్‌కు సిద్ధంగా ఉండాలని, సమయం ఎక్కువ ఉన్నందున ఎక్కువ సంఖ్యలో రాజీపడదగ్గ కేసులను గుర్తించి లోక్‌అదాలత్‌కు తీసుకు రావాలని ఆమె సూచించారు.

## ఉగ్రదాడి అమానుషం

### -కొవ్వొత్తులతో పాకివలస గ్రామస్తులు శాంతిర్యాలీ

కోటబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలోని ఫహల్గామ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన భయానక ఉగ్రదాడి దారుణమని మండలం పాకివలస గ్రామస్తులు అన్నారు. శనివారం గ్రామస్తులంతా గ్రామ వీధుల్లో శాంతియుత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ మా గ్రామంలో హిందువులు, ముస్లింలు అన్నదమ్ములుగా ఉన్నామని, ఉగ్రవాదుల అమాయకుల ప్రాణాలు తీయడం అనేది పిరికి చర్య అని, ఇటువంటి దుష్ట చర్యలను ప్రజలు ఐక్యతతో గట్టిగా సమాధానం చెబుతారని, ఇటువంటి ఘటనలు చాలా బాధాకరమని అన్నారు.

## ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలే ముఖ్యం

నందిగాం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలకు ప్రత్యేక స్థానం ఉంది. గ్రామ పంచాయతీ సక్రమ నిర్వహణ దేశానికే ప్రగతి, అభివృద్ధికి సూచిక అని జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ జాతీయ పంచా యతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యాఖ్యలు చేశారు.

## పహల్గాం ఉగ్రదాడి దుర్మార్గపు చర్య

### జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ



ఆముదాలవలస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

పహల్గాం ఉగ్రదాడి దుర్మార్గమైన చర్య అని జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు ఆ పార్టీ నాయకులు, వీర మహిళలు అధికసంఖ్యలో జనసైనికులు జనసేన పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి గుండా కొవ్వొత్తులు ర్యాలీతో పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదం దాడి హేయమైన చర్య అని అన్నారు. ఈ దాడిని ప్రతి భారతీయుడు ఖండించవల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంగా చెప్పబడుతూ సర్వమతాలను సమానంగా చూస్తోన్న ఈ దేవంలో కేవలం మత విధ్వాంసాలతో హిందువులనే కారణంతో అమాయకులైన వారిపై మతం పేరు అడిగి మరి ఈ రకంగా దాడులు చేసి చంపడం ప్రతి ఒక్కరికి ఆందోళన గురి చేస్తోందని అన్నారు. హిందువులంతా ఏకమై ప్రతిస్పందించకపోతే భవిష్యత్తులో మరెన్నో దారుణాలు చూడవల్సి వస్తోందని మండిపడ్డారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల పార్టీ నాయకుడు పైడి మురళీమోహన్, వీరగొట్టపు బాలమురళి, సతీష్, సురేష్, జనసైనికులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు భవిష్యత్తు



ఆముదాలవలస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని పురపాలక శాఖ మంత్రి పర్సనల్ కార్యదర్శి సూరి బాబు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టి20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో యువతను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు ప్రారంభించడంపై నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు ఆముదాలవలస నియోజకవర్గం పుట్టినిల్లు అని, ఎంతో మంది క్రీడాకారులు ఈ మైదానం నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు క్రీడారంగం ద్వారా అవకాశాలు ఉంటాయని అన్నారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతంగా జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకుపోవాలన్నారు. అంతకు ముందు పహల్గామ్‌లో ఇటీవల ఉగ్రదాడులలో మరణించిన భారతీయులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఘటనపై ఉపాధి వేతనదారులు మౌనం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

మండలంలోని దండుగోపాలపురంలో ఉపాధి వేతన దారులు శనివారం పని చేసే చోట ఐదు నిమిషాలు మౌనం పాటించారు. జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఈ దాడిలో అసువులు బాసిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మౌనం పాటించారు. అనంతరం జైహింద్ జైహింద్ అంటూ నినాదాలు చేశారు.


## సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం శ్రీకాకుళం పర్యటనకు రావడంతో ఆయనకు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులకు మత్స్యకార భృతి విడుదల చేస్తోన్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం విచ్చేసారు. హెలి ప్యాడ్ వద్ద ఆయనకు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, రాష్ట్ర కాలింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ ఉన్నారు.

## బగలట్టి డ్యాం నుంచి తాగునీరు అందించండి



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మున్సిపాలిటీ ప్రజలు బాహుదానదిలో నీరు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఒడిశా బగలట్టి డ్యాం నుంచి తాగునీరు అందించాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఒడిశా ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ చిన్మయ్ రంజన్ రౌత్‌కు లేఖ రాశారు. ప్రస్తుత మున్సిపాలిటీలో దాహం పరిస్థితులు వివరిస్తూ ఆధారాలతో సహా మెయిల్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా విషయాన్ని తీసుకు వెళ్లి తాగునీటి సరఫరా పునరుద్ధరించాలని కోరినట్లు చెప్పారు.

## సర్పంచ్ ప్రోటోకాల్ ఉల్లంఘనపై అభ్యంతరం



రేగిడి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మండలం ఉంగరాడ సచివాలయం ప్రారంభోత్సవంలో శిలాఫలకంలో సర్పంచ్, ఎంపీటీసీ పేర్లు లేకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘించడం పట్ల అధికారులకు, పాలకులపై గుల్లపాడు సర్పంచ్ వియ్యపు లావణ్య అభ్యంతరం వ్యక్తం చేస్తూ విమర్శించారు. ఈ మేరకు శనివారం వండానపేటలో ప్రభాతవార్తతో తమ గోడును వినిపించుకున్నారు. గుళ్లపాడు, ఉంగరాడ రెండు పంచాయతీలకు సంబంధించి సచివాలయం ఈ నెల 9న ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌తో ప్రారంభించినప్పటికీ ఆ శిలాఫలకంలో సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ పి.రోజా పేర్లు లేకపోవడం విడ్డూరమన్నారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ కార్యకలాపాలు, సమావేశాలు, ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతి నిధుల ప్రోటోకాల్ తప్పనిసరి అన్నారు. మహిళ ప్రజాప్రతినిధులను ఈ విధంగా టీడీపీ నాయకులు అవమాన పర్చడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతి నిధులకు పదవులు శాశ్వతం కాదని అన్నారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## సాంకేతికంగా ఇంకా వైస్ చైర్‌పర్సన్‌నే!



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

తనపై కౌన్సిల్‌లో సభ్యత్వం రద్దు చేస్తూ తీర్మానం చేసినప్పటికీ సాంకేతికంగా తాను ఇంకా వైస్‌చైర్‌పర్సన్‌గానే ఉన్నానని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి అన్నారు. గత నెలలో తనపై అనర్హత వేటు వేస్తూ తీసుకున్న విషయమై జిల్లా జడ్జి దృష్టికి పంపి నిర్ణయం వచ్చేవరకు కౌన్సిలర్‌గా అన్ని హక్కులు ఉంటాయని అన్నారు. ఏప్రిల్‌లో జరగనున్న కౌన్సిల్ సాధారణ సమావేశానికి తనకు అజెండా పంపించలేదని, కౌన్సిలర్‌గా గుర్తిస్తూ అజెండా ఇవ్వాలని ఇన్‌చార్జ్ మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారి వినయ్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

## లైసెన్స్ సర్వేయర్ కోసం దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో లైసెన్స్ టెక్నికల్ సర్వేయర్ లైసెన్స్ స్ట్రక్చరల్ ఇంజనీర్‌గా లైసెన్స్ పొందేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఇన్‌చార్జ్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్.వినయ్‌ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. స్వీయ ధృవీకరణ అంగీకారపత్రం సమర్పించి భవన నిర్మాణ అనుమతులు మంజూరు కొరకు ఐటిఐ డిప్లొమా సివిల్ మరియు బిటెక్ సివిల్ అర్హత గల అభ్యర్థులు ఏపీఓబిపిఎస్ వెబ్‌సైట్ పోర్టల్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ వెనుక రెల్లి గడ్డి దగ్ధం



సీతంపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ఐటీడీఏ కార్యాలయం సమీపంలో ఉన్న కలెక్టర్ క్యాంపు కార్యాల యం వెనుకలో ఉన్న రెల్లిగడ్డి దగ్ధమైంది. ఈ సమాచారాన్ని స్థానిక ఏపీఓ అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో పాలకొండ అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ తీసుకు వచ్చి దగ్ధం అవుతున్న రెల్లిగడ్డి మంటలను ఆపి వేశారు. దీంతో పక్కనే ఉన్న ఐటీడీఏ కార్యాలయం ప్రభుత్వ ఐటీఐ పట్టు పరిశ్రమ, సివిల్ సప్లయ్ గోదాం, పోస్ట్ మెట్రిక్ వసతి గృహం ప్రాంతాలలో మంటలు వ్యాప్తి చెందకుండా పాలకొండ అగ్నిమాపక శాఖ అధికారి ఆధ్వర్యంలో తన సిబ్బంది నివారించారు.

## ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలి



కవిటి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలంటూ కవిటి మండలానికి చెందిన సొండి కులస్తులతో పాటు పలువురు యువకులు శనివారం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రదాడి ప్రపంచ వ్యాప్తం గా కలకలం రేపిందని అన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ఆగడాలకు అడ్డుకట్ట వేయవల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉగ్రవా దుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండవ చంద్రశేఖర్, సొండి కుల అధ్యక్షులు పాండవ రామారావు, నియోజకవర్గ సొండికుల అధ్య క్షులు సింహాచలపతి, మొగలిపురి నాగేశ్వరరావు, మొగలిపురం సీతారాం, ప్రశాంత్, ఎం.ఢిల్లేశ్వరరావు, మొగలిపురి తారకేశ్వరరావు, పి.సుధ, సొండి కుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రిజం డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో 101 మంది ఎంపిక



జలుమూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

ప్రిజం డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో నరసన్నపేటలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ సహకారంతో జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వివిధ కళాశాలలకు సంబంధించి 250 మంది విద్యార్థిని విద్యార్థులు జాబ్‌మేళాకు హాజరు కాగా అందులో 101 మంది సెలెక్ట్ అయ్యారని ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గంగాధరరావు, సాఫ్ట్ స్కిల్ ఆఫీసర్ వెంకటేష్ తెలిపారు. వివిధ కంపెనీలకు చెందిన 101 మందికి నియామక పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ అప్పలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

మెళియాపుట్టి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త

జిల్లాలో అత్యధిక గిరిజన జనాభా గల మండలమైన మెళియాపుట్టి మండల కేంద్రంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విలేకర్లతో సమావేశంలో మాట్లాడారు. ఐటీడీఏ ఏర్పాటైతే గిరిజనుల మౌళిక సౌకర్యాలు మరింత మెరుగుపడ తాయని అన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి మార్గం కలుగుతుందని అన్నారు. అలాగే గిరిజనుల విద్యాభివృద్ధికి డిగ్రీ కళాశాల ఏర్పాటు అవసరం ఉందని అన్నారు. డిగ్రీ చదువుకోవాలంటే 50 కిలోమీటర్ల దూరం వెళ్లవల్సి వస్తుందని అన్నారు. ఇది ఏర్పాటైతే గిరిజన యువత ఉన్నత విద్యను పొందేందుకు వీలు కలుగుతుందని అన్నారు. అలాగే గిరిజన అటవీ ఉత్పత్తులు అమ్మకాలు కొనుగోలు వీలు కలుగుతుందని అన్నారు. మారుమూల పల్లెల్లో సైతం శాశ్వత రహదారులు మెరుగుపడతాయని అన్నారు. అలాగే రవాణా సౌకర్యం అభివృద్ధికి మార్గం చేకూరుతుందన్నారు. మారుమూల పల్లెలకు సైతం ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కలుగుతుందన్నారు. ప్రస్తుతం ఐటీడీఏ సేవలకు వెళ్లాలంటే సుమారు 100 కిలోమీటర్ల దూరంలోని మన్యం జిల్లాలోని సీతంపేటకు వెళ్లేందుకు వ్యయ ప్రయాసలు తగ్గు తాయని అన్నారు. అలాగే ఐటీడీఏకు కేటాయించిన నిధులతో గిరిజనుల జీవనాభివృద్ధికి ఎంతో మార్గం చేకూకుతుందని అన్నారు. అసెంబ్లీలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తామని ప్రకటించినప్పటికీ కార్యరూపం దాల్చడం లేదని అన్నారు. జిల్లాలో దాదాపు 14 మండలాల్లో లక్షకు పైబడి గిరిజనులు ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధి పాడి అప్పారావు, సర్పంచ్‌లు పెద్దింటి చంద్రరావు, గణేష్ ప్రధాన్, జనపరెడ్డి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త



## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : డిఎస్‌పి రాంబాబు



వీరఘట్టం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

రహదారి ప్రమాదాల నివారణకు అన్ని విధాలా పటిష్ట చర్యలను చేపట్టాలని పాలకొండ డిఎస్‌పి ఎం.రాంబాబు ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్సైలను ఆదేశించారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల కాలంలో ప్రమాదాలు ఎక్కువవుతున్న తరుణంలో వాటిని నివృత్తిని చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనంలో ప్రయాణించేటప్పుడు ఇద్దరికి కూడా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ఉండాలని ఒకవేళ పాటించకపోతే వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని ఆయన చెబుతూ ప్రమాదాలు జరుగుతున్నప్పుడు ఎక్కువగా హెల్మెట్లు లేకపోవడం వల్లే జరుగుతున్నట్లు తాము గుర్తించామన్నారు. ఇక నుంచి వీటిని కఠినతరం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని అటువంటి సమయంలో ఏమైనా ప్రమాదాలు జరిగితే వాహన యజమానిపైనే కేసు నమోదు చేస్తామని ఆయన అన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించకూడదని మితిమీరిన స్పీడుతో వాహనాలు నడపకూడదని వీటిని ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించి తీరాలని ఈ విషయంలో తమ సిబ్బంది కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, అలాగే నాటుసారా తయారు చేసినా, విక్రయించిన వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని ఆయన చెబుతూ ఇప్పటికే భారీ ఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. వేడుకల్లో డీజేలకు ఎటువంటి అనుమతులు లేవని ఒకవేళ ఎవరైనా వాటిని ప్రదర్శిస్తే వాటిని సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నేరాల అదుపునకు డే, నైట్ బీట్లను ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ఆయన ఆదేశించారు. సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే గంటలోపుగా 1930కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రాంతంలో పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తులు ఎవరైనా ఉన్నట్లయితే తమకు వెంటనే సమాచారం అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ రికార్డులను పరిశీలించారు. డిఎస్పీతో పాటు ఎస్సై జి.కళాధర్ కూడా ఉన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసల జల్లు

వీరఘట్టం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త



మండలంలోని కేజీబీవీ విద్యాలయానికి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ప్రశంసల జల్లును కురిపించారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వీరఘట్టం కేజీబీవీ విద్యార్థి జి.నందిని 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవడంతో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. అలాగే మరో విద్యార్థి ఎం.శ్రీవిద్య 575 మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థినిగా నిలిచింది. మండలంలో కేజీబీవీ మొదటి స్థానంలో నిలిపినందుకు ప్రిన్సిపాల్ ఉషా రత్న కుమారిని ఉపాధ్యాయులను కలెక్టర్ కొనియాడారు. పక్కా ప్రణాళికతో మంచి విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించారని, భవిష్యత్తులో ఇంతకంటే మంచి ఫలితాలను అందించాలని సూచించారు.

## రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న మారిక గిరిజనులు

వేపాడ, ఏప్రిల్26, ప్రభాతవార్త



దట్టమైన అడవులపై భాగాన ఉన్న మారిక గిరిజన గ్రామాన్ని, భూములను, అదాని పవర్ ప్లాంట్‌కు అప్పగిస్తే ఊరుకునేది లేదంటూ శనివారం గ్రామానికి వస్తున్న రెవెన్యూ సిబ్బందిని మారిక గిరిజనులు అడ్డుకున్నారు. తమ గ్రామాన్ని అధాని పవర్ ప్లాంట్ ఇవ్వడానికి వ్యతిరేకిస్తూ గ్రామంలో ఉన్న యువకులు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆధ్వర్యంలో గ్రామంలోకి వస్తున్న రెవెన్యూ సిబ్బందిని గ్రామంలోకి రాకుండా కొత్తగా నిర్మిస్తున్న రోడ్డుపైనే గిరిజనులు అడ్డుకున్నారు. చల్లా జగన్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది గిరిజనుల పక్షాన కాకుండా అధాని సేవలో మునిగి తేలడం అన్యాయం అన్నారు. చల్లా జగన్ పాటు గమ్మెల అప్పలనాయుడు, గమ్మెల శ్రీను, కిలో అర్జున్ గమ్మెల శోభన్ బాబు జమ్మల బుజ్జి తదితరులు పాల్గొని రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి

గజపతినగరం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ప్రైవేటు, అన్‌ఎయిడ్డ్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పేద, బలహీన వర్గాల పిల్లల కోసం ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు ఉచిత ప్రవేశాలు కేటాయించాలని మండల విద్యాశాఖ అధికారులు 1,2 ఎస్ విమలమ్మ, బి.సాయి చక్రధర్ శనివారం తెలిపారు. విద్యాహక్కు చట్టం 12 (1) సి ప్రకారం పేద, బలహీన వర్గాల పిల్లలకు అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లకు ప్రవేశాలు ఉచితంగా కల్పించాలని పేర్కొన్నారు. ఏపీ విద్యా హక్కు చట్టం ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ఈనెల 28 నుండి మే 15 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలు కొరకు ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## గ్రామ కమిటీల ద్వారా పార్టీ బలోపేతం: మంత్రి

మక్కువ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

మక్కువ మండలంలోని టీడీపీ బలోపేతం కోసం రాష్ట్ర ఈ గిరిజన శాఖ, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండ లంలోని 21 పంచాయతీల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ గ్రామ కమిటీల ద్వారా పార్టీ బలోపేతం సాధించాలి ప్రతి గ్రామంలో పార్టీ పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి అని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతతో పనిచేసి ప్రజల సమస్యలు నా దృష్టికి తీసుకురావాలి. తక్షణమే వాటిపై చర్యలు తీసుకుంటాం అని ఆమె అన్నారు.

## వాడి వేడిగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం




కురుపాం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త

ప్రజలు సమస్యలు పరిష్కారం చేయటంలో అధికారులు నిర్లక్ష్యం అవలంభిస్తున్నారని పలువురు సభ్యులు అనటంతో మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. శని వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం జరిగింది. సర్వసభ సమావేశానికి ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చినటువంటి సమస్యలను అధికారులు పరిష్క రించేలా చర్యలు చేపట్టాలని ఎంపీపీ శెట్టి పద్మావతి అన్నారు. తహశీల్దార్ ఎం.రవణమ్మ మాట్లాడుతున్నప్పుడు గుమ్మడి గూడ సర్పంచ్ శెట్టి సురేష్ తన గ్రామంలో పంట నష్టంపై హార్టికల్చర్ అధికారులు వీఆర్వో, ఆర్ఐ సంతకం పెట్టిన తహశీల్దార్ సంతకం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. దానికి ఆమె మాట్లాడుతూ నేనే సుప్రీం నేనే బాస్ తప్ప నేను ఎవరికీ సబార్డినేటర్ కాదని ఎవరికి సమాధానం చెప్పవలసిన అవసరం లేదని నా దగ్గరికి ఎవరైనా వచ్చి ఆర్జీ పెట్టుకుంటే అప్పుడు నేను గాని నా సిబ్బందిని గాని పంపించి పర్యవేక్షించడం జరుగుతుందని ఆమె అన్నారు. జడ్పిటిసి జి.సుజాత జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాని, వైస్ఎంపీపీలు బి.అన్నాజీరావు, ఎ.రంగారావు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పిల్లలకు డబ్బు విలువ తెలపాలి



చాలామంది తల్లిదండ్రులు పిల్లలు కోరిన వెంటనే అడిగినవి సమకూరుస్తున్నారు. పిల్లల్ని అలా పెంచడమే గొప్ప అని ఫీలవుతున్నారు. తాము పడిన ఇబ్బందులు తమ పిల్లలు పడకూడదని భావిస్తున్నారు. అయితే పిల్లలకు ఇలా అవసరాలకు మించిన సౌకర్యాలను కల్పించడం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కష్టం విలువ తెలియకుండా పెంచడం వల్ల వారిలో సర్దుకుపోయే స్వభావం తగ్గిపోతుందని చెబుతున్నారు. ఇలాగే పెరిగితే వారి భవిష్యత్తుపైనా ప్రభావం పడుతుందని అంటున్నారు. పిల్లలు అడగకముందే అన్నీ కొనివ్వడం కాదు. వాళ్లు అడిగింది కొనివ్వడానికి కూడా ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. అది చిన్న ఆటబొమ్మ అయినా పెద్ద వస్తువైనా అవసరమైతేనే తీసుకోవాలి. అది కూడా కొన్ని షరతులు విధించి మరీ అందివ్వాలి. పిల్లలు కోరిన వస్తువు దక్కాలంటే వారికి కొన్ని లక్ష్యాలను నిర్దేశించాలి. ఇంటి పనులు చేసి పెట్టడమో పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకోవడమో ఇలాంటి టార్గెట్లు విధించాలి. వాటిని పూర్తి చేస్తేనే ఆయా వస్తువులు కొనిస్తామని చెప్పాలి. అప్పుడే ఏదైనా కావాలంటే కష్టపడాల్సిందే అన్న విషయం పిల్లలకు అర్థమవుతుంది. ఇక కొందరు పిల్లలు మరీ మంకుపట్టు పడుతుంటారు. తమకు అవసరం లేదని తెలిసినా కొనివ్వాల్సిందేనని భీష్మించుకుంటారు. వారి అల్లరి భరించలేకో, ఏడుపు ఆపాలనో కొనివ్వడం మొదలుపెట్టారో వాళ్లు దాన్నే అలుసుగా తీసుకుంటారు. మీ బలహీనతను తమకు అనుకూలంగా మలుచుకుంటారు. అందుకే, ఇలాంటి సందర్భాల్లో ఖచ్చితంగా నో చెప్పేయండి! ఏడ్చినా, మంకుపట్టుపట్టినా కొద్దిసేపే ఉంటుంది. మరీ శ్రుతిమించితే వారికి అవసరమైన వేరే వస్తువును కొనివ్వండి. ఖరీదైన వస్తువుల విషయంలోనూ ఇదే విధంగా ఉండండి. తక్కువధరలోనూ ఎక్కువ సంతృప్తిని ఇచ్చే విధానాలను వారికి పరిచయం చేయాలి. అప్పుడే పిల్లలకు డబ్బు విలువ, జీవితం విలువ తెలిసొస్తుంది.

## అతిశయం మంచిది కాదు!



'అతిశయించువాడు దేనినిబట్టి అతిశయింపవలెననగా, భూమి మీద కృపచూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న యెహోవాను నేనేయని గ్రహించి నన్ను పరిశీలనగా తెలిసికొనుటనుబట్టియే అతిశయింపవలెను, అట్టి వాటిలో నేనానందించువాడనని యెహోవా సెలవిచ్చుచున్నాడు' (యిర్మీయా 9:24). కొందరు తమ తెలివితేటల్ని బట్టి, మరికొందరు తమ ఆస్తిఅంతస్తులనుబట్టి, ఇంకొందరు హోదాను బట్టి అతిశయిస్తుంటారు. నిజమే తమకు అన్ని కలిగినప్పుడు వాటి విషయంలో గర్విస్తుంటారు. సమాజంలో తామే గొప్పవారంగా భావిస్తుంటారు. కానీ భూమిపై కృపను చూపిస్తూ, నీతిన్యాయాలను జరిగించే దేవుడిని బట్టి మనం అతిశయించాలని దేవుడి కోరిక. అసలు దేవుడు మనల్ని జ్ఞాపకం చేసుకోవడమే గొప్ప ధన్యత. ఇలాంటి దేవుడిని మనం ఆరాధిస్తూ, ఆయన నీతిలో జీవించడం బట్టి దేవుడు సంతోషించేవాడుగా ఉన్నాడు. కానీ మనం చాలాసార్లు మనకున్న తలాంతులను బట్టి అతిశయించేవారంగా, ఇతరులను తృణీకరించేవారంగా ఉంటాం. మన నీతిక్రియలు మురికిపేలికలు వంటివి. అయినా ఆ మురికిలోనే మునిగితేలిపోతుంటాం. దేవుడిని పరిశీలించం. ఆయన గుణగణాలను ధ్యానించం. అవును మనల్ని మనం చూసుకుంటే ఎలాంటి మార్పు ఉండదు. కానీ దేవుడి నీతిలో, న్యాయంలో నిత్యం మనల్ని మనం పరిశీలించుకుంటే, దేవుడి భక్తిలో వృద్ధి చెందగలం. ఎంతైనా మనల్ని మనం తగ్గించుకుంటాం. అతిశయించే మనసుభావనకు ఏమాత్రం చోటు ఇవ్వం. నిత్యం దేవుడిని క్షమాపణలు వేడుకుంటూ, మంచి విశ్వాసంలో జీవించగలం.

అందుకే మన కన్నులు ఎప్పుడూ దేవుడిపై ఉంచాలి. మనసులో ఆయనను ఆరాధిస్తూ ఉండాలి.

ఇలాంటివారి విషయంలో దేవుడు సంతోషిస్తాడు. ఈవిధంగా జీవిస్తూ, మనమూ అన్ని విషయాల్లో వృద్ధి చెందుదాం.

- పి.వాణిపుష్ప

అంత ర్వాణి

## చాక్లెట్లలో పోషకాలు



చాక్లెట్ పేరు చెబితే చిన్నా, పెద్దా ఎవరికైనా నోరూరుతుంది. కానీ తిన్న తర్వాతే, మనసులో ఎక్కడో చిన్న ఇబ్బంది మొదలవుతుంది. అందులో చక్కెరలూ, కెలోరీలు గుర్తొచ్చి, ఆరోగ్యానికి మంచిది కాదేమో అనిపిస్తుంది. ఇక నుంచి అలా ఆలోచించాల్సిన పనిలేదు. ఎందుకంటే చాక్లెట్‌లో మన జీర్ణ వ్యవస్థకి మేలు చేసేలా ప్రోబయాటిక్స్ రూపంలో అదనపు పోషకాలని కలుపుతున్నారు. మనదేశంలోని జెపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (జిట్) శాస్త్రవేత్తలు. అదేమంత కష్టమైన పని కాదు' అని అనుకోవచ్చు. కాని పెరుగూ, మరి కొన్ని రకాల పులిసిన పదార్థాలు మాత్రమే లభించే ప్రోబయాటిక్స్ ఏ ఇతర పదార్థాలతో కలిపినా మారిపోతుంది... ఇష్టంగా తినలేరు. అలా కాకుండా ఉండేందుకు ప్రోబయాటిక్స్ మన పొట్టలోకి చేరి చక్కగా పని చేసేందుకు కొన్ని ప్రియాటిక్స్ కూడా కలిపి ఈ చాక్లెట్‌ని తయారుచేస్తున్నారు. ప్రోయబాటిక్స్‌ని ఆరోగ్యంగా ఉంచే ఆహారమే ఈ ప్రియాటిక్స్. పవర్ హౌస్‌గా మారిన ఈ చాక్లెట్లు అనేక అనారోగ్యాలకి చెక్ పెట్టడంతోపాటు, మునుపటి కంటే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లని కలిగి రోగ నిరోధకశక్తిని పెంచుతాయిఅంటున్నారు.

# ఇన్‌ఫ్లమేషన్‌కు పచ్చని పదార్థాలు

శరీర భాగాల్లో తలెత్తే ఇన్‌ఫ్లమేషన్ లేదా మంటని తగ్గించేందుకు ఈ పసుపు పచ్చని పదార్థాలు ఎంతో సహాయ పడతాయి. ఇంకా మన శరీరం మీద ఏర్పడిన గాయాల్నీ ఇవి త్వరగా మాన్పుతాయి. సూపర్ ఫుడ్స్‌గా పిలిచే వీటిని తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా అందుతుంది. చెడు కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. అందుకే గుండె జబ్బులొచ్చే అవకాశం తక్కువేనట. ఆరు నెల పాపాయికీ ఇచ్చే పోషకాలపండు అరటి. అందరికీ బాగా తెలిసిన ఈ పసుపు రంగు పండుతో విటమిన్లతో పాటు పొటాషియం కూడా అధికంగా వస్తుంది. దీంతో శరీరంలోని నాడీ వ్యవస్థ, కండరాలూ ఆరోగ్యంగా ఉంటాయి. ఇంకా రక్తపోటు నియంత్రణలో ఉంటుందట. ఆరోగ్యానికి అవసరమైన విటమిన్‌సికి ఎల్లో సూపర్ ఫుడ్స్ పెట్టింది. పేరు అని చెప్పొచ్చు. కమలాలూ, నిమ్మకాయలూ,



ఫైనాపిల్, పొడిబారకుండా ఉంటుంది. వీటిలో కొలాజిన్ ఉత్పత్తి హృద్రోగాలకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకుంటుంది. కమలా పండులోని పాలీఫినాల్స్.. వైరల్ ఇన్‌ఫెక్షన్లనీ రానీయవు. అందుకే తరచూ జలుబూ జ్వరంతో బాధ పడేవాళ్లకి ఇవి ఎంతో మేలు చేస్తాయి.

చిలగడ దుంపతోపాటు క్యారెట్లలోని బీటీ కెరొటిన్ -వృద్ధాప్య ఛాయల్ని త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. నిత్యం రెండు ఎల్లో కివీ పండ్లను తింటే శరీరంలోని అధిక కొవ్వు తగ్గిపోతుంది. బంగారు వర్ణంలో నోరూరించే పనసని పండులా తినడమే కాకుండా కూరల్లోనూ భాగం చేస్తున్నారు. మసాలాల్ని పీల్చుకుని శాకాహారుల ఐస్‌క్రీము ల్లోనూ చేరి పోయింది. అన్ని చోట్ల డిమాండు రావడానికి కారణం అధిక పీచు, ప్రోటీన్లూ ఇంకా కాపర్, పొటాషియం లాంటి ఖనిజాలూ అందుతాయి. అంతే కాదు, ఇది రక్తంలోని చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచుతుంది. టొమాటా, వంకాయ, క్యాప్సికమ్, బీన్స్, కాలీఫ్లవర్, యాపిల్ కివీ, పుచ్చకాయ, డ్రాగన్‌ఫ్రూట్ లాంటివీ పసుపు ఛాయతో దొరుకుతూ ఎన్నో పోషకాల్ని అందిస్తున్నాయి. పసుపు రంగు పండ్లూ కూరగాయల్ని యాంటీ ఆక్సిడెంట్ కారకం. ఇది రోగాల్ని దరిచేరనివ్వదు. వీటిల్లోని అధికపీచు బరువు తగ్గాలనుకునేవారికీ ఉపయోగపడు తుంది. పీచుతో జీర్ణరసాలు పెరిగి మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణాశయమూ ఆరోగ్యంగా ఉంటుంది ఈ ఆహారపదార్థాల్లోని కెరొటినాయిడ్స్ రొమ్ము క్యాన్సర్ రాకుండా కాపాడతాయని ఎన్నో పరిశోధనల్లో బయట పడింది. ఇతర వాటితో పోలిస్తే ఈ రంగు పండ్లూ,కూరగాయల్లో సహజ చక్కెరలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందుకే ఇవి ఎనర్జీ బూస్టర్లుగా పని చేస్తూ రోజంతా చురుగ్గా ఉంటాయి. అందుకే ఇవి ఎనర్జీ బూస్టర్లుగా పని చేస్తూ రోజంతా చురుగ్గా ఉంచుతాయి. .విటమిన్ కె. మాంగనీస్‌లు అధికంగా ఉండే వీటిని రోజూ తీసుకోవడం వల్ల దంతాలు, ఎముకలు దృఢంగా ఉంటాయి. ప్రకాశవంతమైన ఈ పసుపు రంగు సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది. అందుకే ఈ పదార్థాల్ని తీసుకోవడం వల్ల మానసిక ఉల్లాసం కల్గుతుంది. ఒత్తిడీ తగ్గుతుందట. ఈ పసుపు రంగు పదార్థాలు వంటకాలకు చక్కని రంగుతోపాటు రుచినీ ఇస్తాయి. సలాడ్లు, సూపులతో పాటు పిజ్జా, పాస్తా ల్లాంటి వాటిల్లో గార్నిష్ చేయడానికి ఉపయోగిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే .. అరటి, బొప్పాయి లాంటి ఏడాది పొడవునా దొరికే పండ్ల దగ్గర్నుంచీ వేరు వేరు సీజన్లలో మాత్రమే అందుబాటులో ఉండే మామిడి, కమలా ల వరకూ రకరకాల పసుపు రంగు పండ్లనూ- దోసకాల, కాప్సికకం లాంటి ఎల్లో కలర్ కాయగూరల్నీ రోజూ తినే ఆహారంలో చేర్చుకున్నామంటే.. ప్లేటే కాదు మన ఆరోగ్యమూ కలర్‌ఫుల్‌గానే ఉంటుంది.

## మొక్కల ఎదుగుదలకు..

ఇళ్లల్లో మొక్కలు పెంచడం చాలా చోట్ల చూస్తున్నాం. ఇళ్లు చిన్నమైనప్పటికీ ఏవో ఒక మొక్కలను పెంచుతున్నారు. వీటిలో కొన్ని ఆలంకరణ కోసం అయితే, మరికొన్ని ఆరోగ్యం కోసం. మనల్ని సంరక్షించే ఈ మొక్కలను కాపాడేందుకు సహజ ఎరువులను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు.



ఇంట్లో అరటి పండ్లు తిన్న తొక్కలను ముక్కలుగా కోసి ఒక బకెట్ లేదా బాటిల్‌లో వేసి నిండుగా నీటిని నింపాలి. వీటిని ఒక రాత్రంతా నిల్వ చేసి మరుసటి రోజు మొక్కలపై పిచికారీ చేసినా.. మొక్క ఉండే కుండీలో వేసినా అవి ఆరోగ్యంగా పెరుగుతాయి. క్రిమికీటకాలు దరిచేరవు. ఇంట్లో వాడేసిన నిమ్మ చెక్కలను బకెట్‌లో వేసి రెండురోజుల తరవాత తొక్కలను వడకట్టాలి. ఈ నీటిని మొక్కలకు పోయాలి. ఇలా చేయడం వల్ల నేలలో పిహెచ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. వేర్లకు పురుగు పట్టకుండా మొక్కలను కాపాడుతుంది. నిమ్మకి బదులు నారింజ తొక్కలను కూడా వాడవచ్చు. ఇలా ఇంట్లో కూరగాయల తొక్కలను, గుడ్ల పెంకులను, ఉల్లిపొట్టును మొక్కలకు వేస్తూ ఉంటే మొక్కల ఎదుగుదలకు బాగా ఉపయోగపడతాయి. ఏవి వేసినా మొక్కల పై భాగంలో చెత్త పేరుకుపోకుండా చూడాలి.

---

## బ్యాంక్ ఉద్యోగులతో సమానంగా
# గోల్డ్ అప్రైజర్స్‌లకు గౌరవం ఇవ్వాలి
### ఎఐఇబిఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** బ్యాంకు ఉద్యోగులతో సమానంగా గోల్డ్ అప్రైజర్స్ గౌరవం ఇవ్వాల్సిందేనని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం (ఎఐఈబిఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అన్నారు. శనివారం నగరంలోని కర్మన్‌ఘాట్, ఏపిఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ ప్రథమ మహాసభ ఘనంగా జరిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు టి.రవీందర్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకు బి.ఎస్.రాంబాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బ్యాంకుల ఆర్థిక వృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజర్స్ అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు గోల్డ్ అప్రైజర్స్ వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య కార్డులను అందజేయాలన్నారు. అదేవిధంగా వారికి కమిషన్ వేతనం రూపంలో అందజేసి గౌరవ ప్రదమైన జీవితాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల రిజర్వుబ్యాంక్ విడుదల చేసిన మార్గ దర్శకాలు గోల్డ్ అప్రైజర్స్ పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బ్యాంక్‌ల్లో రుణాలు ఎగవేసిన బడా కార్పొరేట్లకు లక్షల కోట్లను మాఫీ చేసిన ఆర్‌బిఐ, అదే బ్యాంక్ ఆర్థిక వృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న గోల్డ్ అప్రైజ ర్సుకు మాత్రం అన్యాయం చేస్తోందని విమర్శించారు. సుదీర్ఘ పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఇందుకు గోల్డ్ అప్రైజర్స్ సంసిద్ధంగా ఉండాలని నాయకులకు దిశా నిర్దేశనం చేశారు. పహల్గాంలో మరణించిన వారికి మహాసభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళ్లు అర్పించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శులు పి.వి.కృష్ణరావు, నల్లపరెడ్డి, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, అజయ్‌కుమార్, మధుసూదన్, తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్రోజు రాఘవచారి, ఆంధ్రప్రదేశ్ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ ఫెడరేషన్ మహాసభలో మాట్లాడుతున్న అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు

# విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో పారిశుధ్య పనుల టెండర్లు రద్దు

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వాసుపత్రుల్లో పారిశుధ్య పనులకు పిలిచిన టెండర్లు వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో వాటిని రద్దు చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. భోధనాసుపత్రులు, జిల్లా,ప్రాంతీయ,సామాజిక ఆస్పత్రులను 3 జోన్లుగా విభజించి, వాటిలో పారిశుధ్య పనులకు రాష్ట్ర వైద్య సేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ టెండర్లు పిలిచింది. వాటిని దక్కించుకునేందుకు ప్రైవేటు సంస్థల నుండి తీవ్ర పోటీ నెలకొంది. టెండరులో పేర్కొన్న కొన్ని నిబంధనలను సవాల్ చేస్తూ పలు సంస్థలు హైకోర్టును ఆశ్రయించాయి. మరో వైపు ముగ్గురు ఎంఎల్ఏలు పోటీలో ఉన్న పలు కంపెనీల పేర్లను ఉదహరిస్తూ, వారు గత ప్రభుత్వ హయాంలో అవకతవకలకు పాల్పడినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఓ కంపెనీ ప్రైవేటు ఆస్పత్రిలో పనిచేసినట్లు టెండర్ ధరఖాస్తుతో సమర్పించిన ధృవపత్రం బోగస్‌దని తేలింది. ఈ టెండర్ల విషయంలో రాజకీయ జోక్యం కూడ చోటు చేసుకుంది.

ఈ నేపథ్యంలో సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన బీఎఫ్‌సీ(బిడ్ ఫైనలైజేషన్)లో పారిశుధ్య టెండర్లను రద్దు చేయాలని దాదాపు నిర్ణయం తీసుకున్నారు.

రాయలసీమలో పెస్ట్ అండ్ రొడెంట్ కంట్రోల్ పనుల టెండరును కూడ రద్దు చేయాలని నిర్ణయించారు. దీని విలువ రూ.220 కోట్లు ఉంటుంది. మిగిలిన టెండర్లు ఖరారయ్యాయి.

## డిప్యూటీ సిఎంపవన్‌తో తమిళనాడు నేత కె.ఎస్. రాధాకృష్ణన్



పవన్ కళ్యాణ్‌కు కరుంగాలి కంబు(దండం)ను బహూకరిస్తున్న కె.ఎస్. రాధాకృష్ణన్

**విజయవాడ,ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, రచయిత, పర్యావరణ పోరాట నాయకుడు కె.ఎస్.రాధాకృష్ణన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వర్తమాన తమిళనాడు రాజకీయాలు, భాష సంస్కృతి, పర్యావరణ పరిరక్షణ సంబంధిత అంశాలు చర్చకు వచ్చాయి. పర్యావరణపరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయమై కేరళ ప్రభుత్వంతో సాగిన న్యాయ పోరాటంలో తన పాత్రను రాధాకృష్ణన్ తెలియచేశారు. పశ్చిమ కనుమలలో పర్యావరణ పరిరక్షణకి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో చేసిన పోరాటాన్ని వివరించారు. ఈ సందర్భంగా రాజకీయంగా తమిళనాడు ముఖ్యమంత్రి దివంగత కరుణానిధి, నెడుమారన్, ఈవీకే సంపత్ లాంటి నాయకులతో ఉన్న అనుబంధాన్ని ఆయన ప్రస్తావించారు. పవన్ కళ్యాణ్‌ని సత్కరించి 'కరుంగాలి కంబు(దండం)ను బహుకరించారు. కరుంగాలి కంబుకి ఇరువైపులా పవిత్రమైన పంచలోహాలతో కూడిన క్యాప్స్ ఉంటాయని రాధాకృష్ణన్ వివరించారు. పర్యావరణ పరిరక్షణకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతును ఇస్తుందని పవన్ కల్యాణ్‌కు కె.ఎస్.రాధాకృష్ణన్‌తో తెలిపారు. పర్యావరణ పరమైన విషయాల్లో, రైతాంగ పోరాటం, కన్నగి ఆలయం విషయంలో తమ సహకారం ఉంటుందని తెలిపారు.

# సిబిఐ వలలో రైల్వే చీఫ్ ఇంజనీర్

## మరో ముగ్గురు అరెస్టు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 26,ప్రభాతవార్త** కేంద్ర అవినీతి నిరోధక శాఖ నిఘా సంస్థ(సిబిఐ) ఈసారి ఆగ్నేయ మధ్య రైల్వేపై పంజా విసిరింది. ఈ దాడుల్లో రైల్వేకి చెందిన ఓ చీఫ్ ఇంజనీర్, మరో ముగ్గురు సహా మొత్తం నలుగురు నిందితులు సిబిఐ వలలో పడ్డారు. దీంతో రైల్వే కార్యాలయాల్లో విషాద చాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే ఆగ్నేయ మధ్య రైల్వే బిలాస్‌పూర్‌లో ఐఆర్ఎస్ఇ-2000బ్యాచ్‌కు చెందిన ఇంజనీరింగ్ అధికారి చిన్న,పెద్ద వంతెనలు,ఆర్ఓబి,ఆర్‌యుబి, రైలు మార్గం సామర్థ్యం పెంపుదల,ట్రాక్ లైనింగ్ పనులను ఓ ప్రైవేట్ కంపెనీకి పనులు అప్పగించేందుకు సానుకూలంగా వ్యవహరించిన సదరు రైల్వే చీఫ్ ఇంజనీర్ వర్క్ ఆర్డర్ మంజూరు చేసి అప్పగించేందుకు గాను,సదరు ప్రైవేటు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఉద్యోగిలను సిఇ స్వస్థలమైన ఝార్ఖండ్‌లోని రాంచీ పట్టణంలో తన కుటుంబ సభ్యుడికి రూ.32లక్షల మొత్తాన్ని ఇవ్వమని ఆదేశించినట్లు ఆరోపణలు రావడంపై దృష్టి సారించారించిన సిబిఐ వలసన్ని చాకచక్యంతో రెడ్‌హ్యాండెడ్‌గా రైల్వే సిఇతో పాటు అతని కుటుంబ సభ్యుడు, లంచం ఇచ్చిన సదరు ప్రైవేటు కంపెనీ ఎండి, ఉద్యోగులను సిబిఐ అరెస్టు చేసి సిఇ కుటుంబ సభ్యుల నుంచి రూ.32లక్షల లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. ఇదే సమయంలో చత్తీస్‌ఘడ్, బిలాస్ పూర్, రాంచీ సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి పలు నేరారోపణలకు సంబంధించిన పలు కీలక పత్రాలను, నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని సిబిఐ వర్గాలు తెలిపాయి.

# ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

**విజయవాడ, ఏప్రిల్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాటు చేస్తున్న సభా వేదిక ప్రాంగణంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ సంబంధిత అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ వివిధ టాస్కులు కేటాయించిన అధికారులు ఆయా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. టెంటటివ్ కార్యక్రమం ప్రకారం ప్రధాని మోడి మే 2న మధ్యాహ్నం 3గం.లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయానికి చేరుకుని 1.4కి.మీల మేర రోడ్డు షో ద్వారా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు. తదుపరి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శంఖుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు. సభ అనంతరం సా.5.గం.లకు సభా ప్రాంగణం నుండి హెలీకాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ బయలు దేరుతారని చెప్పారు. ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేయడం జరుగుతోందని, వాహనాలు పార్కింగ్ కోసం 9 పార్కింగ్ స్థలాలను గుర్తించి అక్కడ తాగునీరు,ఆహారం, మరుగుదొడ్లు వంటివి వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ వేగవంతుగా పూర్తి చేయాలని వివిధ టాస్క్ లు కేటాయించిన అధికారులను వీరపాండ్యన్ ఆదేశించారు. ఈనెల 30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాని సభకు వచ్చే ప్రజలందరికీ పూర్తి స్థాయిలో ఆహారం అందించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఆయా పార్కింగ్ ప్రాంతాల్లో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంకా పలు ఏర్పాట్లకు సంబంధించి ఆయా నోడలు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో అదనపు డిజిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని సభకు 100 మందికి పైగా వివిఐపిలు, 15 మంది వరకు ఎంఐపిలు, 5వేల మంది వరకు విఐపిలు రానున్నారని అందుకు అనుగుణంగా పార్కింగ్ ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్ ప్రాంతంలో నిరంతరం మైక్ అనౌన్స్మెంట్ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి డ్యూటీ సంబంధించి ఆయా శాఖలు జాబితా ఇవ్వాలని కోరారు.



## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు

**విజయవాడ,ఏప్రిల్26,ప్రభాతవార్తప్రతినిధి:** కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరి వన్యప్రాణుల అభయారణ్యంపై మరోసారి తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. అయితే,కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై సుప్రీం కోర్టును ప్రైవేటు మత్స్యకారుల సంఘం ఆశ్రయించిన విషయం విదితమే. ఇక,కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను ఏపీ నెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సరిగ్గా అమలు చేస్తుందో,లేదో నివేదిక ఇవ్వాలని జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం సూచించింది.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా కాన్పూర్ సెంట్రల్-బెంగళూరు మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 26,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ కాన్పూర్ సెంట్రల్-బెంగళూరు-కాన్పూర్ సెంట్రల్ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాన్పూర్ సెంట్రల్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 04131ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27నుంచిజూన్ 1వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 7.50గంటలకు కాన్పూర్ సెంట్రల్ నుంచి బయలుదేరి మంగళవారం సాయంత్రం 6.30గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి కాన్పూర్ సెంట్రల్ వెళ్లే నెంబర్ 04132ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 30నుంచి జూన్ 4వరకు ప్రతి బుధవారం ఉదయం 7.10గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి శుక్రవారం తెల్లవారుజామున 2గంటలకు కాన్పూర్ సెంట్రల్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో తెలుగు రాష్ట్రాల్లో సిర్పూర్,కాగజ్ నగర్, బెల్లంపల్లి, చిర్యాల,వరంగల్లు,ఖమ్మం,విజయవాడ,చీరాల,ఒంగోలు,నెల్లూరు,గూడూరు స్టేషన్లతో పాటు ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్,మహారాష్ట్ర,తమిళనాడు రాష్ట్రాల్లోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# తలసీమియా బాధితుల కోసం మే 8న 3కె, 5కె, 10కె రన్



తలసీమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి. ఈ మేరకు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రెస్ మీట్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ, మా ఆహ్వానాన్ని మన్నించి ఈ ప్రెస్ మీట్‌కి విచ్చేసిన మీడియా వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. ఎస్ఎస్ తమన్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఫిబ్రవరి 15న విజయవాడలో జరిగిన మ్యూజికల్ నైట్‌లో తలసేమియా సెంటర్‌ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాము. 25 బెర్తుల కెపాసిటీతో ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసీమియా సెంటర్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. ఈవ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి. అది జరగకపోతే ప్రాణాలకే ముప్పు. అలాగే వారు వాడే మందులు కూడా చాలా ఖర్చు అవుతుంది. మనం చేసే గొప్ప సేవ రక్తదానమే. అందరూ 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరుతున్నాను. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. తలసీమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో పాల్గొని తలసీమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దాం. ఒక్క పరుగు వంద జీవితాల్లో వెలుగునిస్తుంది. నేను వాళ్ళ కోసం ఎన్నో కిలో మీటర్లు పరిగెత్త డానికి రెడీ. మీరందరూ కూడా రెడీ అయి ఈ రన్‌లో పాల్గొనమని కోరుతున్నాను. అందరికీ కృతజ్ఞతలు అన్నారు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మేడమ్ భువనేశ్వరి డెడికేషన్‌తో మ్యూజికల్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, లోకేష్ ముందు పెర్ఫామ్ చేయడం మెమరబుల్ ఎక్స్పీరియన్స్. తలసీమియా సెంటర్‌ని ప్రారంభించడం నాకు చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. చాలా హై ఇచ్చింది. 25 బెర్తుల కెపాసిటీతో తలసీమియా బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించడం చాలా ఆనందంగా వుంది. తలసీమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహిస్తున్నాం. ఇందులో పాల్గొని


# 'సారంగపాణి జాతకం' సక్సెస్ సెలబ్రేషన్స్

సెన్సిబుల్ డైరెక్టర్ ఇంద్రగంటి మోహన కృష్ణ దర్శకత్వంలో సక్సెస్ ఫుల్ హీరో ప్రియదర్శి చేసిన చిత్రం సారంగపాణి జాతకం. శ్రీదేవీ మూవీస్ బ్యానర్ మీద శివలెంక కృష్ణప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీలో రూపా కొడవయూర్ హీరోయిన్‌గా నటించారు. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఇంద్రగంటి మోహనకృష్ణ మాట్లాడుతూ, ప్రియదర్శి వెర్సటైల్ హీరో అని నేను ముందు నుంచీ చెబుతూనే ఉన్నాను. ఇప్పుడు ఆడియెన్స్ కూడా చెబుతున్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్‌తో ఇది నా మూడో సినిమా. హ్యాట్రిక్ హిట్ అయినందుకు ఆనందంగా ఉంది. సినిమా బాగుందని ఎంతో మంది ఫోన్‌లు, మెసెజ్‌లు చేస్తున్నారు. ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కి థాంక్స్. 20 ఏళ్లుగా నన్ను ఈ ప్రేక్షకులు ప్రేమిస్తూ, ఆదరిస్తూనే ఉన్నారు. మా సినిమాకు బ్రహ్మరథం పడుతున్న ప్రేక్షకులకు ఎప్పుడూ రుణపడి ఉంటాను. ఈ ప్రయాణంలో నాకు తోడు నిలిచిన నా టీంకు థాంక్స్. రూపా, వెన్నెల కిషోర్, వైవా హర్ష, శ్రీనివాస్ అవసరాల చివర్లో వచ్చి క్రెడిట్ తీసుకెళ్లిన తనికెళ్ల భరణి ఇలా అందరూ అద్భుతంగా నటించారు. ఇది సకుటుంబ సపరివారసమేతంగా చూడదగ్గ చిత్రం. ఇది థియేటర్లోనే చూడాల్సిన చిత్రం. మా సినిమా అద్భుతంగా ప్రారంభం అయింది. ఈ మూవీని మరింత పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాన్న అని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ, మా సారంగపాణి జాతకం టీం గెలిచింది. అంటే నేను కూడా గెలిచాను. వైజాగ్‌లో ప్రీమియర్లు వేసినప్పుడు ఫుల్ పాజిటివ్ వైబ్స్ వచ్చాయి. బుక్ మై షోలో మా చిత్రం ట్రెండ్ అవుతోంది. రివ్యూలు కూడా అద్భుతంగా వచ్చాయి. మా సినిమాను ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్. సినిమా గెలిచింది.. మేం గెలిచాం అని అన్నారు. శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, సారంగపాణి జాతకం ఎప్పుడూ వాయిదా పడుతోందని అంతా అన్నారు. కానీ సరైన టైంకి వచ్చిందని ఇప్పుడు అంటున్నారు. మా చిత్రానికి అద్భుతమైన స్పందన వస్తోంది. దీనిప్రభంజనం ఇప్పుడే ప్రారంభం అయింది. మౌత్ టాక్‌తో ఈ చిత్రం మరింత ముందుకు వెళ్తుందని అంతా అంటున్నారు. మా సినిమాకు మీడియా ఎనలేని ప్రోత్సాహాన్ని అందించింది. ఈ చిత్రాన్ని ఇంత ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్.



# బెస్ట్ ఫిలిం కేటగిరీలో నామినేషన్ పొందిన కిరణ్ అబ్బవరం 'క' మూవీ

కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన సూపర్ హిట్ మూవీ "క" ప్రతిష్టాత్మక 15వ దాదాఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌లో బెస్ట్ ఫిలిం కేటగిరీలో నామినేషన్ పొందింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మూవీ టీమ్ తమ హ్యాపీనెస్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. "క" సినిమాకు డెబ్యూ డైరెక్టర్స్ సుజీత్, సందీప్ రాసిన స్ట్రాంగ్ స్టోరీ, మ్యాజికల్ స్క్రీన్ ప్లే, సరికొత్త బ్యాక్ డ్రాప్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసింది. గతేడాది దీపావళికి రిలీజైన "క" సినిమా పెద్ద చిత్రాల పోటీని తట్టుకుని బాక్సాఫీస్ విన్నర్‌గా నిలిచింది. ఈ సినిమాలో తన్వీరామ్, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటించారు. "క" సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేశారు.






చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ శర్వా 38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్‌ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మీ రాధా మోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది. ఈ చిత్రంలో వెరీ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్ శర్వా సరసన హీరోయిన్‌గా నటించడానికి ప్రాజెక్ట్ లోకి

# 'శర్వా 38'లో అనుపమ పరమేశ్వరన్



వచ్చారు. పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌కు పేరుగాంచిన అనుపమ చేరిక సినిమా కథనానికి డెప్త్ జోడిస్తుంది. కథలో అనుపమ పాత్ర చాలా కీలకంగా వుండబోతోంది. అనౌన్స్ మెంట్ పోస్టర్ అనుపమన రగ్గడ్ ఇంటెన్స్ అవతార్‌లో 1960ల నాటి సినిమా వరల్డ్ కి సరిపోయేలా దుస్తులు ధరించి కనిపించారు. పోస్టర్ ఆమె పాత్ర కథాంశానికి తీసుకువచ్చే బలం, సంక్లిష్టత గురించి తెలియజేస్తోంది. 1960ల చివరలో ఉత్తర తెలంగాణమహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన శర్వా 38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హైస్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. ఈ సినిమా కోసం శర్వా స్పెషల్‌గా మేకోవర్ అయ్యారు. శర్వా 38కి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు, సౌందర్ రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నటీనటులు: చార్మింగ్ స్టార్ శర్వా, అనుపమ పరమేశ్వరన్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సంపత్ నంది
నిర్మాత: కేకే రాధామోహన్, బ్యానర్: శ్రీ సత్యసాయి ఆర్ట్స్
సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, డిఓపి: సౌందర్ రాజన్ ఎస్,
సంగీతం: భీమ్స్ సిసిరోలియో
ఆర్ట్ డైరెక్టర్: కిరణ్ కుమార్ మన్నె
పిఆర్ఓ: వంశీ శేఖర్.

# జార్జియా లొకేషన్స్ రెక్కీలో బోయపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎమ్ తేజస్విని నందమూరి ప్రజెంట్స్ అఖండ 2: తాండవం జార్జియా లొకేషన్స్ రెక్కీలో బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను పుట్టినరోజు వేడుకలు గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరిబాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఈ చిత్రం నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ జార్జియాలో జరగనుంది. ప్రస్తుతం దర్శకుడు బోయపాటి శ్రీను అక్కడ అద్భుతమైన ప్రదేశాల కోసం రెక్కీ చేస్తున్నారు, బాలకృష్ణ, ఇతర ప్రముఖ తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. జార్జియా సీనరిక్ బ్యూటీ నేపథ్యంలో ఈ సన్నివేశాలు ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటాయి. జార్జియాలో జరుగుతున్న రెక్కీల మధ్య బోయపాటి శ్రీను తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఇది సినిమా పట్ల ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. హై బడ్జెట్‌తో భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సీక్వెల్‌లో సంయుక్త ఫీమేల్ లీడ్‌గా కనిపించనుంది. సంగీత సంచలనం ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ వంటి అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. అఖండ 2 పాన్ ఇండియా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ చిత్రం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 25, 2025న థియేటర్లలోకి రానుంది. నటీనటులు: గాడ్ ఆఫ్ మాస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపి ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్
సమర్పణ: ఎం తేజస్విని నందమూరి
సంగీతం: థమన్ ఎస్, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్
ఎడిటర్: తమ్మిరాజు
ఫైట్స్: రామ్‌లక్ష్మణ్
ఎఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'కాంత' ఫస్ట్ లుక్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ కాంత. అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్లను రిలీజ్ చేసిన తర్వాత మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి మరొక ముఖ్యమైన పాత్రను పరిచయం చేశారు. వెరీ ట్యాలెంటెడ్ సముద్రఖని పుట్టిన రోజును పురస్కరించుకుని, టీం అతని ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. అద్భుతమైన మోనోక్రోమ్ ప్యాలెట్‌లో ప్రజెంట్ చేసి ఈ పోస్టర్‌లో సముద్రఖని ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. ఈ పోస్టర్ ఇది సినిమా కాల నేపథ్యాన్ని అద్భుతంగా చూపింది. అతని ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్‌తో స్టైలింగ్, అతని పాత్ర కథనంలోపవర్ ఫుల్‌గా ఉంటుందని సూచిస్తుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశలో వున్నాయి. కాంతా గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌ని అందించబోతోంది. సినిమా విడుదల తేదీ త్వరలో అనౌన్స్ చేయనున్నారు. తారాగణం: దుల్కర్ సల్మాన్, సముద్రఖని, భాగ్యశ్రీ బోర్సే
సాంకేతిక సిబ్బంది:
దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్
బ్యానర్లు: స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికృష్ణ గద్వాల్, సుజయ్ జేమ్స్
లైన్ ప్రొడ్యూసర్: శ్రవణ్ పాలపర్తి, డిఓపి: డాని శాంచెజ్ లోపెజ్, ఆర్ట్ డైరెక్టర్:రామలింగం
రచయిత: తమిళ్ ప్రభ
సంగీతం: ఝను చంతర్
ఎడిటర్: లెవెల్లిన్ ఆంథోనీ గోన్సాల్వేస్, కాస్ట్యూమ్ డిజైనింగ్: పూజిత తాడికొండ, అర్చనరావు, హర్మాన్ కౌర్
పీఆర్వో: వంశీ శేఖర్.



# మే 9న 'సింగిల్' రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. మేకర్స్ మూవీ రిలీజ్ డేట్‌ని అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. సింగిల్ మే9న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన హిస్టారిక్ డేట్ అనౌన్స్‌మెంట్ వీడియో ఆకట్టుకుంది. హీరో శ్రీవిష్ణు మే9న రిలీజైన కల్ట్ సూపర్ హిట్ మూవీస్ గురించి చెబుతుండగా చివర్లో నిర్మాత అల్లు అరవింద్ జైలర్ హుకుం స్టైల్‌లో మే 9న రిలీజ్ డేట్‌ని లాక్ చేయడం ఇంట్రస్టింగ్‌గా వుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన రెండు పాటలు చార్ట్ బస్టర్ హిట్స్ అయ్యాయి. ఈ చిత్రంలో కేతికా శర్మ, ఇవానా ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ విశాల్ చంద్ర శేఖర్. సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్. ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. నటీనటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు.



సాంకేతిక సిబ్బంది: సమర్పణ: అల్లు అరవింద్, రచన, దర్శకత్వం: కార్తీక్ రాజు, నిర్మాతలు: విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి బ్యానర్లు: గీతా ఆర్ట్స్, కళ్యా ఫిల్మ్స్, సంగీతం: విశాల్ చంద్ర శేఖర్, డిఓపి: ఆర్ వెల్‌రాజ్
ఎడిటర్: ప్రవీణ్ కెఎల్, డైలాగ్స్: భాను భోగవరపు నందు సవిరిగాన, ఆర్ట్: చంద్రికా గొర్రెపాటి, కాస్ట్యూమ్ డిజైనర్: అయేషా మరియం, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అజయ్ గద్దె
డైరెక్షన్ టీం: రామ నరేష్ నున్న, ప్రసన్న నెట్టెం, శంకర్ కొత్త, సాయి కిరణ్ కట, సువర్ణ సుంకరి, సందీప్ హర్ష, సుబ్బారెడ్డి
పీఆర్వో: వంశీశేఖర్
మార్కెటింగ్: విష్ణు తేజ్ పుట్ట.

# 'హిట్: ది థర్డ్ కేస్' నుంచి సాంగ్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ 'హిట్: ది థర్డ్ కేస్'. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుదలకు ముందే దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మేకర్స్ తను అనే స్పెషల్ సాంగ్‌ని విడుదల చేశారు. ఇది రొమాంటిక్, ఇంటెన్స్, పూర్తిగా ఒకే టేక్‌లో షూట్ చేశారు. మిక్కీ జె మేయర్ కంపోజిషన్, అనిరుధ్ రవిచందర్ వాయిస్ మెస్మరైజ్ చేశాయి. రాఘవ్ రాసిన సాహిత్యం నాని పాత్ర భావోద్వేగాలను డీప్‌గా చూపిస్తుంది. సినిమాలోని క్రైమ్ వరల్డ్ నేపథ్యానికి భిన్నంగా ఉండే సున్నితమైన విజువల్స్ కట్టిపడేశాయి. శ్రీనిధి శెట్టి పాత్రను కలవడానికి వెళ్తున్న నానిని హ్యాపీ మూమెంట్ లో చూడటం, కేఫ్ రీయూనియన్ సన్నివేశం మనసును ఆకట్టుకుంది. సాను జాన్ వర్గీస్ కెమెరా వర్క్ ప్రతి విజువల్‌ని మ్యాజికల్‌గా ప్రజెంట్ చేసింది. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైనర్. 'హిట్: ది థర్డ్ కేస్' మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను
నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, బ్యానర్లు: వాల్ పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్, డీవోపీ: సాను జాన్ వర్గీస్
సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్



ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), సౌండ్ మిక్స్: సురేన్ జి, లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు, చీఫ్ కోడైరెక్టర్: వెంకట్ మద్దిరాల
కాస్ట్యూమ్ డిజైనర్: నాని కమరుసు, ఎస్ఎఫ్ఎక్స్: సింక్ సినిమా
విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్: విఎఫ్ఎక్స్ డిటిఎం: డిఐ: బి2హెచ్ స్టూడియోస్, కలరిస్ట్: ఎస్ రఘునాథ్ వర్మ, పీఆర్వో: వంశీ శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో.






# ప్లే ఆఫ్స్‌పై ఉత్కంఠ

## టీమ్‌ల మధ్య పోటా పోటీ పోరు.. వెనకబడిన జట్లు అదుకునేనా!


**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజను అత్యంత ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఈ ఐపీఎల్‌లో 74 మ్యాచ్‌లకు గాను ఇప్పటి వరకూ 49 మ్యాచ్‌లు జరిగాయి. ఇక ఐపీఎల్‌లో సాధారణంగా ఏవైనా జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే కనీసం 8 మ్యాచ్‌లు గెలవాల్సి ఉంటుంది. ఇక దీని ప్రకారం చూసినట్టయితే శనివారం రాత్రి జరగాల్సిన మ్యాచ్‌ను మినహాయిస్తే ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లు గెలిచి 1.104 నెట్ రన్ రేటుతో పాయింట్ల పట్టికలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. అలాగే ఢిల్లీ క్యాపిటల్స్ కూడా 8 మ్యాచ్‌లకు 6 మ్యాచ్‌లలో విజయం సాధించింది. రెండు మ్యాచ్‌ల్లో మాత్రం ఓడిపోయింది. రన్ రేట్ కాస్త తక్కువగా ఉండటంతో 0.657 తో రెండో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు 9 మ్యాచ్‌లకు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి మూడింటిలో ఓటమి పాలైంది. ముంబై ఇండియన్స్ 9 మ్యాచ్‌ల్లో ఐదింటిలో విజయం సాధించి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ఈ నాలుగు జట్లు టాప్ 4లో కొనసాగుతున్నాయి. ఇక పంజాబ్ కింగ్స్ 8 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో విజయంతో ప్రస్తుతం 5వ స్థానంలో కొనసాగుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ 9 మ్యాచ్‌లు ఆడి 5 మ్యాచ్‌ల్లో గెలుపొందింది. కోల్‌కతా నైట్ రైడర్స్ 8 మ్యాచ్‌ల్లో 3 మాత్రమే విజయం సాధించి మరో 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఫలితంగా 7వ స్థానంలో కొనసాగుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ చివరి నుంచి మూడో స్థానానికి చేరింది. అంటే పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్‌రైజర్స్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, 3 మ్యాచ్‌లు గెలిసి 6 మ్యాచ్‌ల్లో ఓడి -1.103 నెట్ రన్ రేట్‌తో కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ 9 మ్యాచ్‌లకు కేవలం 2 మ్యాచ్‌ల్లోనే విజయం సాధించి పాయింట్ల పట్టికలో 8 వ స్థానంలో కొనసాగుతోంది. చెన్నై సూపర్ కింగ్స్ 9 మ్యాచ్‌లు ఆడి కేవలం 2 మ్యాచ్‌ల్లో ఆధిక్యం కనబరిచి, -1.302 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో మాత్రం చిట్టచివరగా కొనసాగుతోంది. కాగా వాస్తవానికి చివరి నుంచి నాలుగు జట్లకు ప్లేఆఫ్స్ అవకాశాలకు దాదాపు దారులు మూసుకుపోయనట్లే. కానీ గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి 7 మ్యాచ్‌ల్లో కేవలం ఒకే మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. ఆ తరవాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించింది. ఈ సీజన్ లో కూడా ఆర్సీబీ మాదిరిగానే ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధిస్తామని హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ ధీమా కనపరుస్తుండటం గమనార్హం. ఈ సీజన్‌లో ఇప్పటికే గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, ముంబై ఇండియన్స్ జట్లు ముందంజలో ఉన్నాయి. వీటిని దాటి పంజాబ్ మినహా ఏ జట్టు కూడా అర్హత సాధించే అవకాశాలు లేనట్లేనని లెక్కలు కడుతున్నారు. వీటిలో ఏయే జట్లు ఎన్ని మ్యాచ్ లు గెలిచి ప్లే ఆఫ్స్ కి వెళ్తాయనేది ఆసక్తికరంగా తయారయింది.

## ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌కు రంగం సిద్ధం

**న్యూఢిల్లీ:** ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్ కోసం రంగం సిద్ధమైంది. తాయ్‌లాండ్ వేదికగా ఈనెల జరుగనున్న 27వ రేసింగ్ కోసం హోండా ప్రకటించిన జట్టులో భారత్ నుంచి జోహాన్ రీవ్స్, కెవిన్ కింటాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియాలోనే అత్యంత పోటీ ఉండే రేసింగ్ సర్క్యూట్లలో ఒకటైన థాయ్‌లాండ్ రేసింగ్‌లో జోహాన్, కెవిన్..అంతర్జాతీయ రేసర్లతో పోటీపడనున్నారు. 2025 ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొత్తం ఆరు రౌండ్లు జరుగనున్నాయి. థాయ్‌లాండ్‌లోని చాంగ్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో తొలి రౌండ్ మొదలుకానుంది. కెవిన్ ఇప్పటికే ఏఆర్ఆర్‌సీ సీజన్లలో అనుభవం పొందిన రైడర్ కాగా, జోహాన్ మాత్రం తొలిసారి అంతర్జాతీయ టోర్నీలో పోటీపడుతున్నాడు. సీజన్ ఏడు రౌండ్లు కలిగి ఉంటుంది, ప్రతి రౌండ్‌కు రెండు రేసులు నిర్వహించబడతాయి. కాగా ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను మొదటిసారిగా 1996లో నిర్వహించారు, ఇది మోటార్ సైకిల్ రేసింగ్ క్రీడ అభివృద్ధిని ప్రోత్సహించడానికి ఆసియావ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ ఛాంపియన్‌షిప్ 1997లో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోస్లైక్లిస్మ్ (ఇంటర్నేషనల్ మోటార్ సైక్లింగ్ ఫెడరేషన్) ఆమోదం పొందింది. అప్పటి నుండి ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి మోటోస్లైక్లిస్మ్ ఆసియా ఖండాంతర ఛాంపియన్‌షిప్‌గా గుర్తించబడింది.

## భారత యువ బాక్సర్ల జోరు.. 43 పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు పంచ్‌లతో చెలరేగుతున్నారు. ప్రత్యర్థులను అలవోకగా చిత్తు చేస్తూ పతకాల పంట పండిస్తున్నారు. ఇప్పటికే 39 పతకాలు ఖరారు కాగా శనివారం మరో నలుగురు సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లారు. దాంతో, ఈసారి దాదాపు 43 పతకాలు భారత బాక్సర్ల ఖాతాలో చేరనున్నాయి. జోర్డాన్ వేదికగా ఆసియా బాక్సింగ్ సమాఖ్య నిర్వహిస్తున్న అండర్ 15, అండర్ 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత కుర్రాళ్లు, అమ్మాయిలు తమ పంచ్ పవర్ చూపిస్తున్నారు. అండర్ 17 పురుషుల విభాగంలో అమన్ సివచ్ (63 కిలోలు), దేవాన్ష్ (80 కిలోలు) తమ తడాఖా చూపించారు. ఐదో రోజు జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఫిలిప్పీన్స్, జోర్డాన్‌కు చెందిన ఆటగాళ్లను మట్టికరిపించారు. మహిళల 60 కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్ పంచ్‌కు జోర్డాన్ బాక్సర్ అయా అల్హసనత్ చేతులెత్తేసింది. కనీస పోరాటం చేయకుండానే 50తో చిత్తుగా ఓడిపోయింది. ఇక 70 కిలోల ఫైట్‌లో హిమాన్షు పాలస్తీనా బాక్సర్ చేతిలో పోరాడి ఓడిపోయింది.


## వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో..

# భారత్ క్రీడాకారిణుల ఓటమి

### ముగిసిన శ్రీజ, మనిక, యశస్వి పోరు

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ ట్యూనిస్ కంటెండర్ టోర్నమెంట్‌లో భారత్ రెండో ర్యాంకర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ పోరాలం ముగిసింది. మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైన శ్రీజ, మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కే చెందిన సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి క్వార్టర్ ఫైనల్లో ఓటమిపాలైంది. ఇక సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 35వ ర్యాంకర్ శ్రీజ 6-11, 9-11, 8-11తో ప్రపంచ 76వ ర్యాంకర్, స్వీడన్‌కు చెందిన క్రిస్టినా కాల్‌బెర్గ్ చేతిలో పరాజయం చెందింది. 23 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ తన సర్వీస్‌లో 12 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 11 పాయింట్లు సాధించింది. భారత్ నంబర్ వన్, ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక బత్రా కూడా అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్‌కే చెందిన దియా చిటాలె 12-10, 5-11, 9-11, 11-4, 11-4తో మనికను బోల్తా కొట్టించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. క్వాలిఫయింగ్ ద్వారా మెయిన్ డ్రాలో అడుగు పెట్టిన దియా 38 నిముషాల్లో మనికను ఓడించింది. తన సర్వీస్ 29 పాయింట్లను సాధించిన దియా ప్రత్యర్థి సర్వీస్‌లో 19 పాయింట్లు సొంతం చేసుకుంది. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ యశస్విని ఘోర్పడే తొలి రౌండ్‌లో 7-11, 6-11, 9-11తో జపాన్‌కు చెందిన అనె యుసెవా చేతిలో ఓటమి చవిచూసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సుతీర్థ ముఖర్జీ భారత్ ద్వయం 11-7, 8-11, 8-11, 10-12తో చైనా జంట జు కిహు-యంగ్ హుజి చేతిలో పరాజయం చెందింది. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ-సత్యన్ జ్ఞానశేఖరన్ ద్వయం 11-6, 11-9, 11-9తో సెర్బియి జోడీ దిమిత్రి లెవాజెక్-ఇజబెలాపై గెలిచింది. అయితే అనంతరం క్వార్టర్ ఫైనల్లో శ్రీజ-సత్యన్ 6-11, 11-2, 18-16, 2-11, 4-11తో భారత్‌కే చెందిన మనుష్ షా -దియా చిటాలె చేతిలో ఓడిపోయారు.

## అజ్లాన్ షా కప్‌లో పాక్‌కు నో

### కోలుకోలేని దెబ్బతీసిన మలేసియా హాకీ సమాఖ్య

**న్యూఢిల్లీ:** సుప్రసిద్ధ హాకీ టోర్నమెంట్ అజ్లాన్ షా కప్‌లో పాకిస్థాన్‌కు ఘోరమైన ఎదురు దెబ్బ తగలింది. ఈ టోర్నీలో పాకిస్థాన్ జట్టు ఈసారి పోటీ పడే అవకాశాన్ని కోల్పోయింది. టోర్నీ నిర్వహకులకు పాకిస్థాన్ హాకీ సమాఖ్య (పీహెచ్ఎఫ్) బకాయిలు పడటంతో మలేషియా హాకీ సమాఖ్య (ఎమ్‌హెచ్ఎఫ్) అహ్వానాన్ని నిలిపివేసింది. దీంతో పాకిస్థాన్ హాకీ జట్టుకు కోలుకోలేని పరాభవం చవిచూసినట్లయింది. రెండేళ్ల క్రితం 2023లో జరిగిన హాకీ టోర్నమెంట్‌కు సంబంధించిన 10,349 డాలర్లు (8,83,582 రూపాయలు) బకాయిలను జోహార్ హాకీ సంఘం (జేహెచ్ఏ)కు ఇంకా చెల్లించ లేదు. అందుకే ఈసారి పాకిస్థాన్‌కు అహ్వానాన్ని పంపడం లేదనే నిర్ణయాన్ని తీసుకున్నట్లు నిర్వహకులు ప్రకటించారు. జోహార్ హాకీ సంఘం నిబంధనల ప్రకారం ఆ లోర్నమెంట్‌లో పాల్గొనే జట్ల సభ్యులకు మాత్రం ఆతిధ్య ఏర్పాట్లు చేస్తారు. అంతేకాని వారి వెంట వచ్చే కుటుంబ సభ్యులు, హాకీ సమాఖ్య ఉన్నతాధికారులు వస్తే బస, స్థానిక రవాణా, ఇతరత్రా ఖర్చులన్నీ వారే భరించాల్సి ఉంటుంది. 2023 అక్టోబరులో జరిగిన టోర్నమెంట్కుఉ సంబంధించి ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, హాకీ అధికారులకు అయిన ఖర్చులను చెల్లించ లేదు. ఇందుకు సంబంధించి ఇది వరకే మలేషియా హాకీ, జేహెచ్ఏ వర్గాలు పాకిస్థాన్ సమాఖ్యకు లేఖ రాసినప్పటికీ చెల్లింపులు మాత్రం చేయలేదు. కుటుంబ సభ్యులు, సమాఖ్య అధికారులు ఆటగాళ్లకు బస కల్పించిన లగ్జరీ హోటల్స్‌లోనే గడిపారు. దీనిపై జోహార్ సంఘం మలేషియా సమాఖ్యకు తెలపడంతో బకాయిలు రాబట్టేందుకు పాకిస్థాన్ హాకీ సమాఖ్యకు అహ్వానం పంపకూడదని కీలక నిర్ణయం తీసుకుంది.

# వాణిజ్యం

## రూ.57.5 టన్నుల బంగారం కొనుగోలు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్న నేపథ్యంలో 2025 ఆర్థిక సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 57.5 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఈ విధంగా ప్రపంచ మార్కెట్లో కొనసాగుతున్న అస్థిరత మధ్య రిజర్వ్ బ్యాంక్ తన సురక్షి త ఆస్తుల మొత్తాన్ని పెంచుకుంది. 2017 తర్వాత ఆర్‌బిఐ ఒక సంవత్సరంలో ఇంత ఎక్కువ బంగారాన్ని కొనుగోలు చేయడం ఇది రెండోసారి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, యుఎస్ డాలర్‌లో హెచ్చుతగ్గులు, యుఎస్ ప్రభుత్వ బాండ్ల పతనం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక కేంద్ర బ్యాంకులు భవిష్యత్తులో ఎటువంటి ప్రమాద పరిస్థితిని నివారించడానికి తమ బంగారు నిల్వలను పెంచుకోవడం అవసరమని భావించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి.



కొత్త డేటా ప్రకారం, మార్చి 2025 నాటికి రిజర్వ్ బ్యాంక్ వద్ద ఉన్న బంగారం మొత్తం 879.6 టన్నులకు చేరుకుంది. గత సంవత్సరం ఇదేకాలంలో ఇది 822.1 టన్నులు. ఇటి నివేదిక ప్రకారం, 2021-22లో ఆర్‌బిఐ 66 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీని తరువాత 2023, 2024లలో వరుసగా 35 టన్నులు, 27 టన్నుల బంగారం కొనుగోలు జరిగింది. ముఖ్యంగా నవంబర్ 2024లో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత డాలర్‌లో చాలా అస్థిరతలు ఏర్పడ్డాయి. ఇది బంగారానికి డిమాండ్‌ను పెంచింది. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గుతున్న దృష్ట్యా, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోలుపై ఎక్కువ దృష్టి సారిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కేంద్ర బ్యాంకులు యుఎస్ ట్రెజరీపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, బంగారు నిల్వలను పెంచుతున్నాయని నువామా కరెన్సీ, వస్తువుల విభాగాధిపతి సజల్ గుప్తా అన్నారు. భారతదేశ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా గత సంవత్సరం 8.7 శాతంగా ఉండగా, 2025 ఏప్రిల్ 11 నాటికి 11.8 శాతానికి పెరిగింది. ఈ కాలంలో బంగారం ధరలు 30 శాతానికి పైగా పెరగడంతో రిజర్వ్ బ్యాంక్ తన పెరిగిన బంగారు నిల్వల నుండి ప్రయోజనం పొందింది.

## డిసిబి లాభాలు అప్, ఆర్‌బిఎల్ లాభాలు డౌన్..



**ముంబై, ఫిబ్రవరి 26:** ప్రైవేట్ రంగ డిసిబి బ్యాంకు మార్చితో ముగిసిన త్రైమాసికంలో మెరుగైన పనితీరు చూపించింది. లాభం క్రితం యేడాది ఇదే కాలంతో పోలిస్తే 14శాతం పెరిగి రూ.177 కోట్లకు చేరుకుంది. క్రితం యేడాది ఇదే కాలంలో లాభం రూ.156 కోట్లుగానే ఉండడం విశేషం. మొత్తం ఆదాయం రూ.1,581 కోట్ల నుంచి రూ.1,961కోట్లకు వృద్ధి చెందింది. బ్యాంకు స్థూల నిరర్థక రుణ ఆస్తులు (ఎన్‌పిఎలు) 2.99 శాతంగా నమోదయ్యాయి. క్రితం యేడాది ఇదే త్రైమాసికం చివరికి ఇవి 3.23 శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు పెద్దగా మార్పు లేకుండా 1.12 శాతానికి పరిమితమయ్యాయి. క్రితం యేడాది ఇదే కాలంలో ఇవి 1.11 శాతంగా ఉన్నాయి. వాటాదారుల వద్దనున్న ప్రతి షేరుకు రూ.1.35 చొప్పున డివిడెంట్ ఇవ్వాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. ఇందుకు కంపెనీ వార్షిక సమావేశంలో (ఎజిఎం) వాటాదారులు ఆమోదం తెలిపాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగ ఆర్‌బిఎల్ బ్యాంకు కన్సాలిడేటెడ్ లాభం గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో గణనీయంగా అంటే 76శాతం తగ్గిపోయింది. రూ.89 కోట్ల లాభం నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో లాభం రూ.364 కోట్లుగా ఉండగా, 2024 డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.47 కోట్లుగా ఉండడం విశేషం. నికర వడ్డీ ఆదాయం 2 శాతం తగ్గి రూ.1,563 కోట్లుగా నమోదైంది. రుణాల్లో 7 శాతం వృద్ధి కనిపించింది. ముఖ్యంగా ప్రొవిజన్లు, కంటింజెన్సీలకు కేటాయింపులు రూ.785 కోట్లకు పెరిగిపోవడం లాభాలకు కోత పెట్టింది. క్రితం యేడాది ఇదే త్రైమాసికంలో ఇవి రూ.414 కోట్లుగానే ఉన్నాయి. నికర వడ్డీ మార్జిన్ 5.54 శాతం నుంచి 4.89 శాతానికి తగ్గింది. బ్యాంకు రుణ ఆస్తుల నాణ్యతను గమనిస్తే, స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎలు)2.6 శాతంగా నమోదయ్యాయి. క్రితంయేడాది ఇదేకాలంలో ఇవి 2.65శాతంగా ఉన్నాయి. నికర ఎన్‌పిఎలు కూడా 0.74 శాతం నుంచి 0.29 శాతానికి తగ్గాయి. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.695 కోట్ల లాభం నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,168కోట్లుగా ఉంది. ప్రతీ షేరుకు రూ.1 చొప్పున డివిడెండ్ పంపిణీకి బోర్డు సిఫారసు చేసింది.

## మారుతి రాబడులు రూ.40,920 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** కార్ల తయారీ దిగ్గజం మారుతి సుజుకి ఇండియా గతేడాది చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి నాలుగవ త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం స్వల్ప వెనకడుగుతో రూ.3,911 కోట్లకు పరిమితమైంది. అధిక వ్యయాలు ప్రభావం చూపాయి. అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.3,952 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.38,471 కోట్ల నుంచి రూ.40,920 కోట్లకు పెరిగింది. మొత్తం వ్యయాలు 8శాతానికిపైగా పెరిగి రూ.37,585 కోట్లకు చేరాయి. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ.135 డివిడెండ్ ప్రకటించింది. ఈ కాలంలో 3శాతం అధికంగా 6,04,635 యూనిట్ల అమ్మకాలు సాధించింది. ఒక త్రైమాసికంకు ఇది కంపెనీ చరిత్రలోనే అత్యధికం. దేశీయ విక్రయాలు 3శాతం వృద్ధితో 5,19,546 యూనిట్లకు చేరాయి. ఎగుమతులు 8శాతం పెరిగి 85,089గా నమోదయ్యాయి. మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి మారుతీ కన్సాలిడేటెడ్ నికర లాభం 7.5శాతం పుంజుకుని రూ.14,500 కోట్లయింది. 2023-24లో రూ.13,488 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ.1,41,858 కోట్ల నుంచి రూ.1,52,913 కోట్లకు పెరిగింది. ఈ కాలంలో మొత్తం 22,34,266 వాహనాలను విక్రయించింది. వెరసి గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధిక విక్రయాలు, ఎగుమతులను నమోదు చేసింది. దేశీయంగా మందగమనం ఉన్నప్పటికీ పటిష్ట ఫలితాలు సాధించినట్లు కంపెనీ చైర్మన్ ఆర్‌సి భార్గవ్ పేర్కొన్నారు.



## పత్యక్ష పన్ను వసూళ్లు రూ.27.02 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ప్రత్యక్ష పన్ను వసూళ్లలో భారతదేశం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గణనీయమైన వృద్ధిని సాధించింది. స్థూల వసూళ్లు 15.59శాతం పెరిగి రూ.27.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అధిక కార్పొరేట్, నాన్-కార్పొరేట్ పన్ను ఆదాయాలు, సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ (ఎస్‌టిటి) రాబడుల్లో పెరుగుదల నమోదైంది. ఈ పెరుగుదల దేశం బలమైన ఆర్థిక కార్యకలాపాలు, మెరుగైన పన్ను విధానాన్ని ప్రతిబింబిస్తుంది. కార్పొరేట్ పన్ను వసూళ్లు 2024-25లో రూ.12.72 లక్షల కోట్లకు చేరాయి. అంతకు ముందు యేడాది ఇది రూ.11.31 లక్షల కోట్లుగా ఉంది. నాన్ కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.11.68 లక్షల కోట్ల నుంచి 2024-25లో రూ.13.73 లక్షల కోట్లకు పెరిగాయి. కేపిటల్ మార్కెట్లలో కార్యకలాపాలు పెరగడంతో ఎస్‌టిటి రాబడులు రూ.34,192 కోట్ల నుంచి రూ.53,296 కోట్లకు పెరిగాయి. రిఫండ్లను పరిగణనలోకి తీసుకుంటే నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూ.22.26 లక్షల కోట్లతో 26.04 శాతం పెరిగి రూ.4.76 లక్షల కోట్లకు చేరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.19.60 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 13.57శాతం పెరుగుదలను సూచిస్తుంది. ఇది ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ చట్టబద్ధమైన రీఫండ్ క్లెయిమ్‌లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియచేస్తుంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరగడం భారత ఆర్థిక వృద్ధికి సానుకూల సంకేతం. ప్రభుత్వ ఆదాయాన్ని బలోపేతం చేయడం, రుణాలపై ఆధారపడడాన్ని తగ్గించేదుకు ఇది తోడ్పడుతుంది. అధిక పన్ను ఆదాయాలు మౌలిక సదుపాయాలు, సాంఘిక సంక్షేమం, ఇతర కీలక రంగాలపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచడానికి వీలు కల్పిస్తాయి.




## 'ఇవి' విడిభాగాల తయారీలోకి హిండాల్కో..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) విడిభాగాల తయారీ విభాగంలోకి ప్రవేశించినట్లు హిండాల్కో వెల్లడించింది. ఇందుకు సంబంధించి పుణెలోని చకాన్‌లో రూ.500 కోట్లతో తేలికపాటి బ్యాటరీ సొల్యూషన్స్ ఉత్పత్తి కోసం తయారీ ప్లాంటును ప్రారంభించింది. ఎంఅండ్ఎం సంస్థకు 10వేల అల్యూమినియం బ్యాటరీ ఎన్‌క్లోజర్లను కూడా అందించినట్లు కంపెనీ సందర్భంగా తెలిపింది. మహీంద్రాతో కలిసి అభివృద్ధి చేసిన ఈ బ్యాటరీ ఎన్‌క్లోజర్, సాధారణ ఉక్కు డిజైన్లతో పోలిస్తే 40శాతం తక్కువ బరువు ఉంటుంది. వాహన రేంజి సుమారు 8-10 శాతం మెరుగుపడుతుంది. దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకుని దేశీయంగానే అత్యంత నాణ్యమైన అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేసుకునేందుకు చకాన్ ప్లాంటు తోడ్పడగలదని హిండాల్కో ఇండస్ట్రీస్ ఎండి సతీష్ పాయ్ తెలిపారు.




## విమాన సంస్థలకు డిజిసిఎ అడ్వైజరీ

**శ్రీనగర్, ఏప్రిల్ 26:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ద్వైపాక్షిక ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈక్రమంలో భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ఇటీవల పాకిస్థాన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విమానయాన సంస్థలకు పలు సూచనలు జారీ చేసింది. పాక్ గగనతలం మూసి వేత కారణంగా ఎయిర్‌లైన్ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయని డీజీసీఏ పేర్కొంది. అంతర్జాతీయ విమానాల రాకపోకలకు ప్రయాణ సమయం పెరగనున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే విమానయాన సంస్థలకు పలు అడ్వైజరీలు జారీ చేసింది. విమానాల ల్యాండింగ్, టేకాఫ్‌లకు సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రయాణికులకు అందించాలని సూచించింది. అంతేకాక విమానాల్లో ప్రయాణికులకు భోజనం, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సదుపాయం, కస్టమర్‌కేర్ సర్వీసులతో సహా ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో భారత్, పాక్‌ల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది దేశం అక్కసు వెళ్లగక్కుతూ.. సిమ్లా ఒప్పందంతోపాటు మిగిలిన ద్వైపాక్షిక ఒప్పందాలను పక్కన బెడుతున్నట్లు ప్రకటించింది. తమ గగనతలంలో భారత్‌కు చెందిన విమానాలకు అనుమతిని నిలిపేస్తున్నట్లు వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.